ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
: fb.com/vaartha Digital
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
3-5-2026 ఆదివారం సంపుటి: 32 సంచిక: 92 పేజీలు: 12 వెల: 8.00

చేనేతల లోగిళ్లలో 'ఉచిత' కాంతులు 2లో

ఇరాన్ అణ్వస్త్ర తయారీని ఆపాం: ట్రంప్ 9లో

నేడే నీట్ పరీక్ష

180 కేంద్రాలు సిద్ధం
అరగంట ముందే గేట్లు మూసివేత
మధ్యాహ్నం 2 గం.నుంచి 5 గం. దాకా నిర్వహణ

విజయవాడ,మే2,ప్రభాతవార్తప్రతినిధి: వైద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం దేశ వ్యాప్తంగా నిర్వహించే నీట్ ప్రవేశ పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాట్లు చేశారు. రాష్ట్రంలో 45 వేల మంది విద్యార్థులు నీట్‌కు హాజరవుతుండగా 180 కేంద్రాలు సిద్ధం చేశారు. ఎన్టీఆర్ జిల్లాలో నీట్ నిర్వహణపై కోర్డినేటర్లతో విజయవాడ ఆర్కిటెక్చర్ కళాశాలలో సంబంధిత అధికారులు సమావేశం నిర్వహించారు. జిల్లాలో 32 సెంటర్లలో 12 వేల మందిపైగా విద్యార్థులు హాజరవుతున్నారు. పరీక్ష ప్రారంభమై ముగిసేలోపు 3 గంటల సమయాన్ని విద్యార్థులు పూర్తిగా వినియోగించుకునేలా కోర్డినేటర్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మార్గదర్శకాలు అమలు చేయాలని అధికారులు సూచించారు.వైద్యవిద్యలో ప్రవేశానికి రాయాల్సిన నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్) నిర్వహణకు యంత్రాంగం సిద్ధమైంది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) ఆధ్వర్యంలో మే 3న ఆదివారం జరగనున్న ఈ కీలక పరీక్షలకు ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేసింది. విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లు చేశామని అధికారులు చెబుతున్నా, గత అనుభవాల దృష్ట్యా సౌకర్యాలపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన >>2



ఉద్యాన హబ్‌గా సీమ

• రూ. లక్ష కోట్ల వ్యయంతో వినూత్నంగా రూపకల్పన • రాష్ట్రంలో మంచి ఆదాయవనరుగా ఉద్యానం • లాజిస్టిక్స్ రంగంలో పెను మార్పులు • రూ. 4 వేల కోట్లతో గ్రామీణ రహదారుల అనుసంధానం: సిఎం చంద్రబాబు

విజయవాడ,మే2,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీలో మంచి ఆదాయ వనరుగా ఉద్యానరంగం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేసారు.అన్ని ప్రాంతాల్లోను ఉద్యాన పంటల సాగుకు మంచి అనుకూలత ఉందన్నారు.ఉద్యాన పంటల ఉత్పత్తికి అవసరమైన మార్కెట్ జాతీయ,అంతర్జాతీయలో ఉందన్నారు.'ఎక్స్' వేదికగా ఎపిలో సిఎం చంద్రబాబు ఒక పోస్టులో ఉద్యాన పంటల సాగుపై రైతులు దృష్టి పెట్టాలన్నారు.రూ. లక్ష కోట్లతో రాయలసీమను ఉద్యాన హబ్‌గా తయారు చేస్తామన్నారు.ఇప్పటికే ఆ దిశలో రూ.30 వేల కోట్ల మేర ప్రభుత్వ నిధులు కేటాయింపు జరిగిందన్నారు. రూ.70 వేల కోట్లు ప్రైవేటు పెట్టుబడులతో సీమలో హార్టీకల్చర్ అభివృద్ధి చేస్తాం.ప్రస్తుతం ఏడాదికి 400 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ఫలాల ఉత్పత్తి జరుగుతోంది.వాటి మంచి ధరతో కూడిన మార్కెట్ ఉందన్నారు. మార్కెటింగ్ అవసరాలకు వీలుగా రవాణా సదుపాయాలను అభివృద్ధి చేస్తామన్నారు. భవిష్యత్తులో 1000 లక్షల మెట్రిక్ టన్నుల ఉద్యాన ఉత్పత్తులకు కేంద్ర స్థానంగా రాయలసీమ ఎదుగుతుంది.'ఎక్స్'లోనే మరో పోస్టులో సిఎం చంద్రబాబు వ్యాఖ్యానిస్తూ గత ప్రభుత్వ పాలనలో అక్వా రంగం ఒడిదుడుకులు ఎదుర్కొందన్నారు. రూ.1.50 యూనిట్ చొప్పున విద్యుత్‌ను ఆక్వాకు ఇస్తున్నామన్నారు.. ప్రపంచంలోనే అత్యుత్తమ ఆక్వాకల్చర్ హబ్‌గా మన ప్రాంతం తయారవుతుంది. ధాన్యం కొనుగోలు చేసి 24 గంటల్లో డబ్బులు చెల్లించింది కూడా కూటమి ప్రభుత్వమే. కోకోనట్, కోకో, కాఫీ లాంటి పంటలపై కేంద్రం దృష్టి సారించింది.దీనిపై మరింత శ్రద్ధపెట్టి వ్యాల్యూ అడిషన్ చేసేలా చర్యలు తీసుకుంటాం. ఎపిలో రైతుల ఆత్మహత్యలను నివారించేలా చర్యలు చేపడుతున్నాం. ప్రతీ ఘటననూ ఆడిట్ చేయిస్తాం.విద్యార్థులు కూడా ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు ఎదుర్కోవాలి.ఆత్మహత్యలు దేనికీ పరిష్కారం కాదని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. లాజిస్టిక్స్ రంగంలో పెనుమార్పులు సాధించేలా నిర్ణయం తీసుకుంటున్నాం.రైల్వే రంగంలో రూ.3 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులు చేపట్టేలా ప్రయత్నాలు జరుగుతున్నాయని సిఎం సామాజిక మాధ్యమంలోనే మరో పోస్టులో స్పష్టం చేసారు.రెండేళ్లలో ఇచ్ఛాపురం నుంచి దిగువ వరకూ నాలుగు లేన్ల ట్రాక్ వచ్చే అవకాశం ఉంది.తద్వారా కార్గో, ప్రయాణికుల మార్గాలు విస్తృతం అవుతాయి.
జాతీయ రహదారులు కూడా పెద్దఎత్తున నిర్మించేలా కేంద్రం ప్రాజెక్టులు ప్రతిపాదించింది. డబుల్ ఇంజన్ సర్కారులో ట్రిబుల్ ఫలితాలు వచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు..గ్రామీణ ప్రాంతాల్లోని రహదారులను రూ.4 వేల కోట్లతో అనుసంధానిస్తున్నారు. 2047 స్వర్ణాంధ్ర విజన్ ద్వారా ఎపిని అగ్రస్థానంలో నిలిపేలా ప్రణాళికలు చేశాం. పది సూత్రాల ద్వారా ఈ విజన్‌ను సాధించేందుకు లక్ష్యాలు నిర్దేశించుకున్నాం. 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎపిని >>2

విద్యుత్ కోతలు రానివ్వం
-మంత్రి గొట్టిపాటి

విజయవాడ,మే2,ప్రభాతవార్తప్రతినిధి: వేసవిలో ఎంత డిమాండ్ ఉన్నా విద్యుత్ కోతలు ఉండటానికి వీల్లేదని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులకు స్పష్టంచేశారు. అకాల వర్షాలు, అధిక వేడి వల్ల తాత్కాలిక కరెంట్ సమస్యలు తలెత్తినా వెంటనే పునరుద్ధరించాలని ఆదేశించారు. శనివారం విద్యుత్ సిఎండీలతో మంత్రి గొట్టిపాటి టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. అధికారికంగా లేదా అనధికారికంగా ఎపిలో ఎక్కడా >>2

పుట్టపర్తిలో యుద్ధవిమానాల కేంద్రం

రూ. 15 వేల కోట్లతో డిఆర్‌డిఒ భారీ ప్రాజెక్టు
దాదాపు వెయ్యి ఎకరాల భూమి కేటాయింపు
15న శంకుస్థాపన చేయనున్న సిఎం చంద్రబాబు
2035 నాటికి పూర్తిస్థాయి విమానాల ఉత్పత్తి

అనంతపురం, మే 2, ప్రభాతవార్త బ్యూరో : దశాబ్దాల కాలం నుంచి కరువు కాటకాలతో వెనుకబడిన శ్రీ సత్య సాయి జిల్లా రక్షణ, ఏరోస్పేస్ హబ్‌గా వేగంగా మారేందుకు అవకాశాలు కనిపిస్తున్నాయి. శ్రీసత్యసాయి జిల్లా బెంగళూరుకు సమీపంగా ఉండటంతో జిల్లాకు ప్రాధాన్యత పెరిగి ఏరోస్పేస్, రక్షణ రంగం పరుగులు పెట్టనుంది అని పరిశీలకులు భావిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో ఏకంగా రూ.15,000 కోట్ల పెట్టుబడితో ఐదో తరం స్టెల్త్ యుద్ధ విమానాల తయారీ ప్రాజెక్టును ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ డిఆర్‌డిఒ (రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ) ముందుకు వచ్చింది. ఈ నెల 15న సిఎం చంద్రబాబు ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్టు రాకతో శ్రీసత్యసాయి జిల్లా దేశ రక్షణ రంగ పటంలో కీలక స్థానాన్ని సంపాదించనుంది.
ఈ ప్రాజెక్టులో భాగంగా అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఎఎంసీఎ) మోడల్ యుద్ధ విమానాలను తయారు చేయనున్నారు. దేశీయంగా, అత్యాధునిక సాంకేతికతతో రూపొందించే ఈ విమానాలను భారత వైమానిక దళం, నౌకాదళం కోసం వినియోగిస్తారు. ప్రస్తుతం వాడుకలో ఉన్న సుఖోయ్ ఎస్‌యూ30 యుద్ధ విమానాలకు ప్రత్యామ్నాయంగా వీటిని అభివృద్ధి చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 600 ఎకరాల భూమిని డిఆర్‌డిఒకు కేటాయించింది. భవిష్యత్ అవసరాల కోసం మరో 400 ఎకరాలను కూడా అందుబాటులో ఉంచింది. నిర్మాణ పనులను వేగంగా పూర్తిచేసి, 2029 నాటికి మొదటి నమూనాను సిద్ధం చేయాలని, 2035 నాటికి పూర్తిస్థాయిలో విమానాల ఉత్పత్తి ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఏరోస్పేస్ హబ్‌గా శ్రీసత్యసాయి జిల్లా ఈ ఒక్క ప్రాజెక్టుతోనే కాకుండా శ్రీసత్యసాయి జిల్లా క్రమంగా ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్‌గా రూపాంతరం చెందుతోంది.
ఇప్పటికే పాలసముద్రం వద్ద రూ.500 కోట్ల పెట్టుబడితో భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బిఇఎల్) వెయ్యి ఎకరాల్లో డిఫెన్స్ సిస్టమ్స్ ఇంటిగ్రేషన్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేస్తోంది. అలాగే మడకశిరలో కల్యాణి స్ట్రాటజిక్ సిస్టమ్స్ లిమిటెడ్ రూ.2,500 కోట్ల వ్యయంతో వెయ్యి ఎకరాల్లో డిఫెన్స్ ఎనర్జిటిక్స్ తయారీ కాంప్లెక్స్‌ను నిర్మించనుంది. ఇప్పుడు డిఆర్‌డిఒ ప్రాజెక్టు కూడా తోడవడంతో జిల్లా పారిశ్రామిక స్వరూపం పూర్తిగా మారిపోనుంది. బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయానికి కేవలం 130 కిలోమీటర్ల దూరంలో ఈ ప్రాంతం ఉండటం పరిశ్రమల ఏర్పాటుకు కలిసివస్తోంది. బెంగళూరు చుట్టుపక్కల రక్షణ రంగ విస్తరణకు అవకాశాలు తగ్గడంతో కంపెనీలన్నీ శ్రీసత్యసాయి జిల్లా వైపు చూస్తున్నాయి. జిల్లాలోని పుట్టపర్తిలో విమానాశ్రయం అందుబాటులో ఉండటం కూడా ఈ ప్రాజెక్టులకు అదనపు బలంగా మారింది. ఈ పరిణామాలతో రానున్న రోజుల్లో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ఈ ప్రాంతానికి రావడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు.

ఎండ దెబ్బకు దడదడ

ప్రకాశం జిల్లా కొప్పెరపాడులో 45.4°
239 మండలాల్లో సగటున 41° ఉష్ణోగ్రతలు
కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో వానలు

విజయవాడ, మే 2, ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో విభిన్న వాతావరణ కొనసాగుతుంది.అదిరిపోయే ఉష్ణోగ్రతలు దడపుట్టిస్తున్నాయి.అన్ని వయస్సుల వారిని ఉక్కపోత ఇబ్బంది పెడుతుంది. వడగాల్పులకు రాష్ట్రంలో ఇరువురు మృతి చెందినట్లు సమాచారం.శనివారం ప్రకాశం జిల్లా కొప్పెరపాడులో 45.4 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డయినట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. మొత్తం 28 జిల్లాలకు గాను 17 జిల్లాల పరిధిలోని 239 మండలాల్లో ఎండ తీవ్ర ప్రభావం చూపి 41 డిగ్రీలకు పైగా నమోదైనట్లు వెల్లడించారు. కడప జిల్లా 34 మండలాలు, నెల్లూరు 32, తిరుపతి 29, పల్నాడు 26, ప్రకాశం 25, మార్కాపురం 21, నంద్యాల20 , కర్నూలు17, చిత్తూరు జిల్లా 10 మండలాల్లో ఎక్కువగా ప్రభావం చూపిందన్నారు. జిల్లా వారిగా గమనిస్తే ప్రకాశంలో కొప్పెరపాడులో 45.4 మార్కాపురంలో బొట్ల గూడూరులో 45.1 తిరుపతిలో వెంకటగిరిలో 45, నెల్లూరులో కలిగిరిలో 44.4 పల్నాడులో నూజెండ్లలో 44.3 చిత్తూరులో తవణంపల్లె, నంద్యాలలో దోర్నిపాడులో 44.1 వైఎస్సార్ కడపలో కలసపాడులో 43.9, బాపట్లలో కారంచేడులో 43.7, కర్నూలులో మంత్రాలయంలో 43.2 అనంతపురంలో తెరన్నపల్లిలో 42.8 ఎన్టీఆర్‌లో విజయవాడ తూర్పులో 42.4 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు పేర్కొన్నారు. మరోవైపు రాజస్థాన్‌పై గల ఉపరితల ఆవర్తనం నుండి విదర్భ,తెలంగాణ, రాయలసీమ, తమిళనాడు మీదుగా కొమోరియన్ ప్రాంతం వరకు ద్రోణి విస్తరించి ఉందని ఎపిఎస్డీఎంఎ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు.
వాతావరణం ఇప్పటి అంచనాల ప్రకారం కనీసం రెండురోజుల పాటు ఇలాగే ఉంటుందన్నారు. ఆదివారం ఎండ తీవ్రతతో పాటుగా గుంటూరు జిల్లా మేడికొండూరు, పెదనందిపాడు, ఫిరంగిపురం, ప్రత్తిపాడు, తుళ్లూరు, వట్టిచెరుకూరు మండలాల్లో తీవ్ర వడగాల్పులు ప్రభావం. చూపే అవకాశం ఉందన్నారు.విజయనగరం 10, మన్యం 12, అల్లూరి1, పోలవరం 5, తూర్పుగోదావరి 3, ఏలూరు 2, కృష్ణా 7, ఎన్టీఆర్ 14, గుంటూరు 12, బాపట్ల 9, పల్నాడు 22, >>2

చత్తీస్‌గఢ్‌లో పేలిన పాతర

ఇన్‌స్పెక్టర్, ముగ్గురు జవాన్లు మృతి

చర్ల,మే 2, ప్రభాతవార్త: చత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ఆపరేషన్ కగార్ మార్చి 31తో ముగిసిన విషయం తెలిసిందే.కగార్ సమయంలో మావోయిస్టులు భారీ ఎత్తున లొంగిపోయారు. లొంగిపోయిన మావోయిస్టులు ఇచ్చిన సమాచారం మేరకు గత కొంతకాలంగా చత్తీస్‌గఢ్‌లోని మావోయిస్టు ప్రభావిత జిల్లాలైన కాంకేర్ దంతెవాడ సుకుమా నారాయణ పూర్ బీజాపూర్ అటవి ప్రాంతంలో ఐఇడిల వెలికితీత చేపట్టాయి భద్రతా బలగాలు ఈ క్రమంలో శనివారం కాంకేర్ నారాయణపూర్ జిల్లా సరిహద్దు చోటేబేధియా పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీప్రాంతంలో డిమైనింగ్ ఏరియా డామినేషన్‌లో భాగంగా డిఆర్జీ జవాన్లు ఆపరేషన్ చేపట్టారు. >>2

ఎపి పేపర్ మిల్లు లాకౌట్

కార్మికుల్లో తీవ్ర ఆందోళన

కడియం, మే 2, ప్రభాతవార్త: తూర్పుగోదావరి జిల్లాలో ప్రముఖ పరిశ్రమగా ఉన్న ఎపి పేపర్ మిల్‌లో యాజమాన్యం అకస్మాత్తుగా లాకౌట్ ప్రకటించడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ నిర్ణయంతో సుమారు 1200 మంది కార్మికులు, ఉద్యోగులు ఉపాధి కోల్పోతామన్న ఆందోళనలో ఉన్నారు.కడియం మండలం, మాధవరాయుడుపాలెం గ్రామంలో ఉన్న యూనిట్‌ను శుక్రవారం 1 అర్థరాత్రి 10 గంటల నుండి మూసివేసినట్లు యాజమాన్యం ప్రకటించింది. నెలకు సుమారు 5 వేల టన్నుల పేపర్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన ఈ యూనిట్‌లో గతవారం వేతనాల >>2

భారీగా పెరిగిన యుపిఐ లావాదేవీలు

• రూ. 314 లక్షల కోట్లకు చేరిక • ప్రపంచంలో అతిపెద్ద చెల్లింపుల వేదికగా భారత్ • కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడి

హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త : నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) అభివృద్ధి చేసిన యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) 10 ఘనమైన సంవత్సరాలను పూర్తి చేసుకుంది. ఈ కాలంలో ప్రపంచంలోనే అతిపెద్ద రియల్‌టైమ్ చెల్లింపుల వేదికగా రూపుదిద్దుకుంది. ఈ మేరకు దీనికి సంబంధించి కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ విడుదల చేసిన వివరాలు ప్రకారం రిజర్వ్ బ్యాంక్ నియంత్రణ పర్యవేక్షణలో నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా 11 ఏప్రిల్ 2016న ప్రారంభించబడిన యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ దేశ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థకు వెన్నెముకగా, ఆర్థిక సమ్మిళితానికి కీలక చోదకంగా ఆవిర్భవించింది. దశాబ్దానికి పైగా కార్యకలాపాలలో, యూపిఐ అసాధారణమైన స్థాయిని ప్రదర్శించింది. వార్షిక లావాదేవీలు చూస్తే 2016-17 ఆర్థిక సంవత్సరంలో కేవలం 2 కోట్ల నుండి 2025-26లో అది 24,162 కోట్లకు పైగా లావాదేవీలకు విస్తరించింది. ఇది లావాదేవీల పరిమాణంలో దాదాపు 12 వేల రెట్ల పెరుగుదలను సూచిస్తుంది. రోజువారీ సగటు లావాదేవీలను చూస్తే 66 కోట్ల మేర >>2

కల్తీ నెయ్యిలో అసలు సూత్రధారులు ఏరీ?

ఏకసభ్య కమిటీ తుది నివేదికలపై చర్యలెప్పుడు?
తిరుమలను కుదుపుతున్న కల్తీ పాపం
టిటిడి బోర్డుకు ప్రత్యేక ఆహ్వానితులను నామినేట్ చేయడం ఆపాలి

తిరుమల,మే 2ప్రభాతవార్తప్రతినిధి: చిన్నపిల్లవాడు అన్నం తినకుండా మారాం చేస్తే చందమామను చూపిన చందంగా ఏడుకొండల వేంకటేశ్వరస్వామి పవిత్రతను కాపాడాల్సిన కీలక పెద్దలు లోపాలను అవకాశంగా మార్చుకుని లక్షల్లో దండుకున్నారనేది బహిరంగమే. 2019-24 మధ్యకాలంలో గత వైసిపి ప్రభుత్వంలోని టిటిడి వైసిపి బోర్డు ఛైర్మన్, కొందరు టిటిడి అధికారులు చేతులు కలిపి ఏకంగా టెండర్ల నిబంధనలే మార్పుచేసి, అర్హత లేని డెయిరీలకు నెయ్యిసరఫరా చేయడం అప్పగించారనేది 2024లోనే గుప్పుమంది.
సుమారు 70లక్షలకిలోల నెయ్యి కల్తీ టిటిడికి తిరుమలకు చేరిందని, దాదాపు 300కోట్ల రూపాయలు పైమాటే ఆర్థిక లావాదేవీలు జరిగాయనేది ఇప్పటికే సిబిఐ సిట్, ఏకసభ్య కమిటీలు నివేదికలను రాష్ట్రప్రభుత్వానికి అందించాయి. ఇప్పుడు కల్తీనెయ్యి వినియోగం, సరఫరాలో గత మాజీ ఛైర్మన్‌లు వైవి సుబ్బారెడ్డి, అప్పటి >>2

ఇరాన్‌కు 500 కోట్ల డాలర్ల నష్టం!

నౌకల దిగ్బంధంతో తీవ్రంగా దెబ్బతిన్న ఇరాన్ ఆర్థిక వ్యవస్థ
40కి పైగా నౌకల దారి మళ్లింపు, రెండు నౌకలు ఇంకా అమెరికా అధీనంలోనే!

వాషింగ్టన్, మే 2: గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో అమెరికా నేతృత్వంలో కొనసాగుతున్న కఠినమైన దిగ్బంధనం కారణంగా ఇరాన్ ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింది. ఈ ఆంక్షల వల్ల ఇరాన్ చమురు అమ్మకాల ద్వారా పొందాల్సిన దాదాపు 5 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని కోల్పోయిందని అమెరికా రక్షణ శాఖ (పెంటగాన్) అంచనా వేసింది. ఇస్లామాబాద్‌లో జరిగిన శాంతి చర్చలు విఫలమైన నేపథ్యంలో ఇరాన్‌ను మళ్లీ చర్చల వేదికకు తీసుకురావడానికి ఈ ఆర్థిక దిగ్బంధనాన్ని తమ ప్రధాన అస్త్రంగా అమెరికా ఉపయోగిస్తోంది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాలతో ఏప్రిల్ 13న ఈ దిగ్బంధనం ప్రారంభమైంది. అప్పటి నుంచి చమురు లేదా ఇతర నిషేధిత >>2

3-5pg2ExHMNWJQE 2_3-5pg2ExHMNWJQE.qxd 02/May/26 11:59 PM Page 1

ఆపరేషన్ సిందూర్‌లో ధ్వంసం చేసిన ఉగ్ర శిబిరాల
జాబితా విడుదల చేసిన ఆర్మీ

న్యూఢిల్లీ, మే 2: భారత్ సాయుధ దళాలు ఆపరేషన్ సింధూర్‌లో తాము టార్గెట్‌చేసిన కీలక ఉగ్రవాద శిబిరాల వివరాలను శనివారం విడుదలచేసారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ప్రాంతంలో ఉన్న ఈ శిబిరాలే లక్ష్యంగాచేసుకుని దాడులుచేసినట్లు వెల్లడి అయింది. భారత్ ఆర్మీ, ఎయిర్‌ఫోర్‌న సంయుక్తంగా జైషే ముహ్మద్, లష్కరే తాయిబా, హిజ్బుల్ ముజాహిదీన్‌లకు చెందిన తొమ్మిది శిబిరాలను గత ఏడాది మే ఏడో తేదీ సమూలంగాధ్వంసంచేసాయి. భావల్పూర్‌లోని జైషేముహ్మద్ కేంద్ర కార్యాలయం మర్కజ్ సుభాన్ ఆల్లా, మురిడ్కేలోని లషనకరే తాయిబా శిక్షణా కేంద్రం మర్కజ్ తాయిబా, టెహ్రాకలాన్‌సియాల్‌కోట్‌లో ఉన్న సర్జల్ శిబిరం హిజ్బుల్ ముజాహిదీన్‌కు చెందిన శిబిరంతోపాటు అదే సంస్థకు చెందిన సియాల్‌కోట్‌లోని మెహూనాజోయా, బర్నాలలో లష్కరే తాయిబా శిక్షణాకేంద్రం మర్కజ్ ఆహ్లే హదిత్, కోట్లిలో జైషే ముహ్మద్ శిక్షణా కేంద్రం మర్కజ్ అబ్బాస్, అక్కడే హిజ్బుల్ ముజాహిదీన్‌శిబిరం మస్కర్ రహీల్ షాహిద్, లష్కరే తాయిబా లాంచ్‌పాట్ ముజఫరాబాద్‌లో షావాయి నల్లా క్యాంప్, అక్కడే జైషే శిక్షణాకేంద్రం సైద్‌నా బిలాల్‌క్యాప్‌లను ఆపరేషన్ సింధూర్‌లో ధ్వంసంచేసినట్లు ఆర్మీ ప్రకటించింది. ఎలాంటి ఉద్రిక్తతలకు తావులేకుండా నిర్దిష్టమైన లక్ష్యాలనను ఎంచుకుని కేవలం 22 నిమిషాల్లోనే దాడులను ముగించినట్లు వెల్లడించింది. పహల్గాంవ్‌లో గత ఏడాది ఏప్రిల్ 22వ తేదీ జరిపిన ఉగ్రకాల్పుల్లో 26 మంది బలిదానానికి ప్రతీకార చర్యగా ఆపరేషన్ సింధూర్ నిర్వహించారు. ఇండోపాక్ సరిహద్దునుంచి 60 కిలోమీటర్ల పాక్ లోపలికి వెళ్లి మరీ మన మిలిటరీ ఎయిర్‌ఫోర్స్ కాల్పులకు తెగబడింది.

లైంగిక వేధింపుల వ్యవహారంపై ప్రభుత్వం చర్యలు

విజయవాడ.మే2,ప్రభాతవార్తప్రతినిధి: విజయవాడ ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాలలో లైంగిక వేధింపుల వ్యవహారంలో ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ ఘటనపై విచారణ అనంతరం ప్రొఫెసర్ దేవదత్ మోలీనాయక్, ల్యాబ్ టెక్నీషియన్ సుబ్రహ్మణ్యంను సస్పెండ్ చేసింది. విద్యార్థినుల ఫిర్యాదుపై నిరక్ష్యంగా వ్యవహరించిన కళాశాల ప్రిన్సిపల్, మరో అధ్యాపకురాలిని ప్రభుత్వానికి సరెండర్ చేస్తూ ఆయుష్ విభాగం కమిషనర్ రోణంకి గోపాలకృష్ణ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే ఈ ఘటనలో ప్రొఫెసర్, ల్యాబ్ టెక్నీషియన్‌ను సస్పెండ్ చేయాలని రాష్ట్ర మహిళా కమిషన్ ప్రభుత్వానికి సిఫార్సు చేసింది.ఆ క్రమంలో ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంది

వాహన ప్రమాదంలో ఇద్దరు సజీవ దహనం

ఉరవకొండ , మే 02 ప్రభాతవార్త: ఉరవకొండ నియోజకవర్గం పరిధిలోని కూడేరు మండలం అరవకూరు గ్రామం వద్ద అనంతపురం-బళ్ళారి 42వ నంబర్ జాతీయ రహదారిలో శనివారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో వజ్రకరూరు మండలం పందికుంట గ్రామానిక చెందిన ఆకాశ్(20), అజిత్ (19) అనే యువకులు సజీవ దహనమయ్యారు. వివరాల్లోకి వెలితే.. వజ్రకరూరు మండలం పందికుంటకు చెందని యువకులు ఆకాష్ ,అజిత్ అనంతపురంలో జరిగిన ఒక వివాహకార్యక్రమానికి హాజరై తిరిగి తమ స్వగ్రామానికి ద్విచక్రవాహనంలో బయలుదేరారు. ఈ క్రమంలోనే అరవకూరు గ్రామం వద్ద ద్విచక్ర వాహనాన్ని వేగంగా వచ్చిన బొలేరో వాహనం వెనుక వైపు నుండి బలంగా ఢీకొని కొద్ది దూరం లాక్కెల్లడంతో పెట్రోల్ ట్యాంకుకు నిప్పంటుకొని ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అప్పటికే తీవ్ర గాయాల పాలైన ఇద్దరు యువకులు తప్పించుకొనే మార్గంలేక అమంటల్లోనే చిక్కుకొని సజీవ దహనమయ్యారు.

ఉద్యాన హబ్‌గా సీమ

>> తీర్చిదిద్దుతాం. 2047కు భారత్ నెంబర్ వన్ ఎకానమీగా ఉంటుంది. అందులో ఎపి అగ్రస్థానానికి చేరుతుంది. అత్యధిక తలసరి ఆదాయం, జీవన ప్రమాణాలు ఉండాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. హెల్తీ, వెల్తీ హ్యాపీ ఎపి అనే విధానం మనదని సిఎం పునరుద్ఘాటించారు.2019 -24 మధ్య ఏం జరిగిందో అంతా చూశాం. ప్రతీ ఐదేళ్లకూ తలసరి ఆదాయం రెట్టింపు అయ్యేలా ప్రణాళికలు చేపడుతున్నాం అన్నారు.పాలసీలు కూడా నిరంతరం ఈ రెండేళ్లలో సాధించిన విజయాలు మననం చేసుకుంటూ మరింత ఉన్నత లక్ష్యా నిర్దేశించుకుందామన్నారు.

నేడే నీట్ పరీక్ష

>> వ్యక్తం చేస్తున్నారు. పరీక్ష కేంద్రాల్లో సౌకర్యాల కొరత విద్యార్థుల ఏకాగ్రతపై ప్రతికూల ప్రభావం చూపుతుందని భయపడుతున్నారు. సంతకాల సేకరణ, ఫొటో ధ్రువీకరణ లాంటి ముందస్తు ప్రక్రియలను పరీక్ష 3 గంటల సమయంలోనే నిర్వహిస్తే విద్యార్థులకు సమయం వృథా అయి, ఏకాగ్రత దెబ్బతింటుందని వాపోతున్నారు. గదుల్లో గోడ గడియారాలు లేకపోతే సమయ పాలనలో ఇబ్బందులు ఎదురవుతాయని అంటున్నారు. కీలకమైన ఈ పరీక్షను విద్యార్థులు ఏకాగ్రతతో ప్రశాంతంగా రాసేలా అధికారులు సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు.అయితే ఈ విషయంలో ఎటువంటి ఆందోళనకు గురికావొద్దని అధికారులు చెబుతున్నారు.ప్రతి కేంద్రంలో జనరేటర్ సౌకర్యం ఏర్పాటు చేసామని వారు వెల్లడించారు.దీంతో పాటుగా వేసవి దృష్ట్యా ఫ్యాన్లు, లైట్లు, చల్లని మంచినీరు, వైద్య సిబ్బంది, ఇతర వసతులు ఉంటాయి.ప్రతి గదిలో గోడ గడియారం, అభ్యర్థులను అప్రమత్తం చేసేలా అలారమ్ వ్యవస్థ ఉంటుంది.ప్రతి 12 మంది విద్యార్థులకు ఒక ఇన్విజిలేటర్ పర్యవేక్షణ.

ప్రతి నిమిషమూ కీలకమే :

నీట్ ఆదివారం మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు నిర్వహిస్తారు. పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థులు అడ్మిట్ కార్డుతో ఉదయం 11 నుంచి 1.30 గంటలోపు చేరుకోవాలి. 1.30 గంటలకు పరీక్ష కేంద్రం గేట్లు మూసేస్తారు. ఈలోగా కేంద్రానికి చేరుకోకపోతే పరీక్ష రాసే వీలుండదు. ఉదయం 11 నుంచి 1.40 గంట వరకు అడ్మిట్ కార్డు, గుర్తింపు కార్డు పరిశీలన. మధ్యాహ్నం 1.40 గంటలకు పరీక్ష గదుల్లోకి ప్రవేశం.1.40 నుంచి 1.50 వరకు పరీక్ష గదిలో రెండోసారి ఇన్విజిలేటర్లు తనిఖీ. 1.50 గంటలకు పరీక్ష బుక్‌లెట్లు అభ్యర్థులకు అందజేత.1.50 నుంచి 1.55 గంటల వరకు బుక్‌లెట్ కవర్ పేజీ, ఓఎంఆర్ షీట్‌పై అభ్యర్థుల వివరాలు రాసుకునే అవకాశం కల్పించారు. పరీక్ష రాసే మూడు గంటల సమయంలో బయోమెట్రిక్ కోసం అభ్యర్థులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయవద్దని ఎన్టీఏ పరీక్షల డైరెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.అభ్యర్థి పరీక్ష గదిలోకి ప్రవేశించడానికి ముందే తప్పనిసరిగా బయోమెట్రిక్ ప్రక్రియ పూర్తి చేయాలి.ఒకవేళ పరికరాలు పని చేయకపోయినా, సర్వర్ మొరాయించినా, ఇతర సాంకేతిక ఇబ్బందులు ఎదురై బయోమెట్రిక్ ప్రక్రియ పూర్తికాకపోయినా అభ్యర్థిని పరీక్ష గదిలోకి అనుమతించాలి. అభ్యర్థుల నుంచి హామీపత్రం తీసుకోవాలి. ఈ హామీపత్రం నమూనా కూడా పరీక్ష కేంద్రాల వద్ద ఉంచాలి. దేశవ్యాప్తంగా గతేడాది 21 లక్షల మంది నీట్ రాస్తే, ఈసారి 22.80 లక్షల మంది రాయనున్నారు. ఎపిలో 180 కేంద్రాల్లో 45వేల మంది వరకు పరీక్షకు హాజరుకానున్నారు. పరీక్షల నిర్వహణకు రాష్ట్ర కోఆర్డినేటర్లు, సిటీ కోఆర్డినేటర్లు, పరిశీలకులు, పరీక్ష కేంద్రాల సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లు, బయోమెట్రిక్, సీసీ కెమెరాలు, తనిఖీ సిబ్బంది, సహాయకులు, పోలీసు బందోబస్తు తదితర ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి. వారికి శిక్షణలు, జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో అవగాహన సమావేశాలు నిర్వహించారు.

విద్యుత్ కోతలు రానివ్వం

>> కరెంట్ కోతలు ఉండటానికి వీల్లేదని స్పష్టం చేశారు. సాంకేతిక సమస్యలు తలెత్తి విద్యుత్ కోతలు విధించాల్సి వస్తే ప్రజలకు ఆ సమాచారం చెప్పటంతో పాటు వెంటనే సమస్య పరిష్కరించేలా చూడాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. వేసవి డిమాండ్‌కు తగ్గట్లుగా సరిపడా కరెంట్ అందుబాటులో ఉన్నా అక్కడక్కడా ఫిర్యాదులు ఎందుకు వస్తున్నాయని మంత్రి ఆరా తీశారు. అధిక ఉష్ణోగ్రతలతో పలుచోట్ల ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవటం, అకాల వర్షాల వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని అధికారులు వివరించారు. ప్రజలు ఇబ్బంది పడకుండా ఆయా సమస్యల పరిష్కారానికి సిబ్బంది అందుబాటులో ఉంటూ పూర్తి అప్రమత్తంగా ఉండాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు.

పేపర్ మిల్లు లాకౌట్

>> పెంపు కోరుతూ సుమారు 850 మంది కాంట్రాక్ట్ కార్మికులు సమ్మె చేపట్టారు. ఈ సమ్మె కొనసాగుతున్న సమయంలోనే లాకౌట్ ప్రకటించడం కార్మికుల్లో తీవ్ర అసంతృప్తిని రేకెత్తించింది. లాకౌట్ ప్రభావంతో 850 మంది కాంట్రాక్ట్ కార్మికులతో పాటు సుమారు 390 మంది శాశ్వత ఉద్యోగులు కూడా ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించకుండా యాజమాన్యం లాకౌట్‌కు దిగడం అన్యాయం అని కార్మిక సంఘాలు విమర్శిస్తున్నాయి. విషయం తీవ్రతను గుర్తించిన జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కార్మిక శాఖ అధికారులు యాజమాన్యం, యూనియన్ ప్రతినిధులతో చర్చలు ప్రారంభించారు. ఇరుపక్షాల మధ్య సయోధ్య కుదిరేలా ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.ఇక ఈ అంశంపై రాజకీయ నాయకులు కూడా స్పందించారు.కార్మిక సంఘాలు, కార్మికులకు మద్దతుగా నిలిచాయి. కార్మికులకు న్యాయమైన వేతనాలు ఇవ్వాలని, లాకౌట్‌ను ఎత్తివేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే నివాసంలో యూనియన్ నేతలు, యాజమాన్య ప్రతినిధులతో చర్చలు కొనసాగుతున్నాయి. లాకౌట్ ఎత్తివేతపై స్పష్టత రాకపోవడంతో కార్మికుల్లో ఆందోళన కొనసాగుతోంది. త్వరలోనే పరిష్కారం దొరుకుతుందా అన్నది ఆసక్తిగా మారింది.

శనివారం పశ్చిమ బెంగాల్ దక్షిణ 24 పరరగణాల జిల్లాలోని ఓ పోలింగ్ కేంద్ర వద్ద రీపోలింగ్ కోసం వేచి ఉన్న ఓటర్లు

ఎండ దెబ్బకు దడదడ

>> మార్కాపురం 3, ప్రకాశం 15, నెల్లూరు 4, తిరుపతి 5 మొత్తంగా 124 మండలాల్లో వడగాల్పులు.. వీచే అవకాశం ఉందన్నారు.ఎండ తీవ్రత, ఉక్కపోత పట్ల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దీని ప్రభావంతో ..ఆదివారం శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, పోలవరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉరుములతో కూడిన వర్షం పడేటప్పుడు పొలాల్లో పని చేసే రైతులు, కూలీలు, పశు కాపరులు చెట్ల కింద నిలబడరాదని హెచ్చరించారు.

చత్తీస్‌గఢ్‌లో పేలిన పాతర

>> మావోయిస్టులు అమర్చిన మందుపాతరను గుర్తించి వెలితీసే క్రమంలో ప్రమాదవశాత్తు పేలి ఒక ఇన్స్పెక్టర్ ముగ్గురు జవాన్లు మృతిచెందారు.మృతిచెందిన వారిలో సుఖరామ్ వట్టి (ఇన్‌స్పెక్టర్) కానిస్టేబుల్ కృష్ణ కోమ్రా సంజయ్ గఢ్ పాల్ ఘటనా ప్రాంతంలో మృతిచెందగా మరో జవాన్ పరమానంద్ కొర్రామ్ తీవ్రగాయాలు అవ్వడంతో హుటహుటిన మొరగైన వైద్యం కోసం రాయపూర్ తరలించి చికిత్సలు అందిస్తుండగా మృతిచెందాడు.ఈ ఘటనపై ఐజీ సుందర్ రాజ్ మాట్లాడుతూ ఈ చాలా దురదృష్టమైన సంఘటన అని మృతుల కుటుంబాలకు తన సానుభూతిని వ్యక్తం చేసారు.వారికి పోలీస్ శాఖ ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు.

యుపిఐ లావాదేవీలు

>> జరిగినట్లు రికార్డులు వెల్లడించాయి. అదే సమయంలో, లావాదేవీల విలువ 2016-17 లో రూ.0.07 లక్షల కోట్ల నుండి 2025-26లో సుమారుగా రూ.314 లక్షల కోట్లకు గణనీయంగా పెరిగింది. ఇది లావాదేవీల విలువలో 4 వేల రెట్లకు పైగా పెరుగుదలకు దారితీసింది. ఇక యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ వృద్ధి పథంలో 2025 సంవత్సరం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. 2025 ఆగస్టులో నెలవారీ లావాదేవీల పరిమాణం తొలిసారిగా 2,000 కోట్ల లావాదేవీలను దాటి, 2,001 కోట్ల లావాదేవీలకు చేరుకుంది. ఈ ఊపు సంవత్సరం మిగిలిన కాలమంతా కొనసాగింది. డిసెంబర్ 2025లో 2,163 కోట్ల లావాదేవీలు నమోదయ్యాయి, ఇది యుపీఐ దశాబ్ద కాల ప్రయాణంలో అత్యధిక నెలవారీ లావాదేవీల పరిమాణం. 2025 క్యాలెండర్ సంవత్సర కాలంలో, యూపీఐ మొత్తం మీద సుమారు 22 వేల కోట్ల లావాదేవీలను ప్రాసెస్ చేసింది, ఇది రోజుకు సగటున దాదాపు 60 కోట్ల లావాదేవీలకు సమానం. ఈ నేపథ్యంలో దేశ డిజిటల్ చెల్లింపుల్లో యూపీఐ వాటా 85 శాతంగా నమోదైంది. ఈ నిరంతర అధిక వినియోగం దేశవ్యాప్తంగా డిజిటల్ చెల్లింపుల విస్తృత వ్యాప్తిని, దేశ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థపై పౌరులు, వ్యాపారులు, వ్యాపార సంస్థలలో పెరుగుతున్న నమ్మకాన్ని ప్రతిబింబిస్తుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

ఇరాన్‌కు 500 కోట్ల డాలర్ల నష్టం!

>> వస్తువులను రవాణా చేస్తున్నాయనే అనుమానంతో 40కి పైగా నౌకలను దారి మళ్లించినట్లు పెంటగాన్ అధికారులు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా రెండు నౌకలను అమెరికా దళాలు స్వాధీనం చేసుకున్నాయి.

సముద్రంలో చిక్కుకున్న 53 మిలియన్ బ్యారెళ్ల చమురు

ప్రస్తుతం గల్ఫ్ జలాల్లో సుమారు 53 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురుతో ఉన్న 31 ఇరానియన్ ట్యాంకర్లు చిక్కుకుపోయాయని అధికారులు వెల్లడించారు. దీని విలువ దాదాపు 4.8 బిలియన్ డాలర్లు ఉంటుందని అంచనా. ఇప్పటికే భూమిపై ఉన్న నిల్వ కేంద్రాలు నిండిపోవడంతో ఇరాన్ పాతబడిన ట్యాంకర్లను తేలియాడే నిల్వ కేంద్రాలుగా (ఫ్లోటింగ్ స్టోరేజ్ యూనిట్లుగా) మార్చింది. అమెరికా నిఘాను తప్పించుకోవడానికి కొన్ని నౌకలు చైనాకు చేరడానికి సుదీర్ఘమైన, ఖర్చుతో కూడిన ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణిస్తున్నాయి. ట్యాంకర్‌ట్రాకర్స్.కామ్ సహ వ్యవస్థాపకుడు సమీర్ మదానీ ఈ పరిస్థితిని విశ్లేషించారు. హ్యూజ్ అనే పేరున్న ఒక ట్యాంకర్ పాకిస్థాన్, భారత తీరాలకు దగ్గరగా ప్రయాణించి, అనంతరం మలక్కా జలసంధి వైపు వెళ్లిందని, అక్కడి నుంచి చమురును చైనాకు వెళ్లే ఇతర నౌకలకు తరలిస్తున్నారని ఆయన తెలిపారు. ఒత్తిడి ఇలాగే కొనసాగితే, పాకిస్థాన్ సరిహద్దుకు సమీపంలో భారీగా నిల్వలను ఏర్పాటు చేసుకుని, ఏదో ఒకరోజు రాత్రికి రాత్రే ఒక్కసారిగా తప్పించుకోవడానికి (గ్రేట్ ఎస్కేప్) ఇరాన్ ప్రయత్నించవచ్చని నేను భావిస్తున్నాను" అని ఆయన యాక్సియోస్‌తో అన్నారు.

ఈ ప్రతిష్టంభన ఇరు దేశాల మధ్య భారీ ఆర్థిక ఘర్షణగా మారింది. హర్మూజ్ జలసంధిలో ఇరాన్ రాకపోకలను నియంత్రిస్తుంటే, అమెరికా దిగ్బంధనంతో ప్రతిఘటిస్తోంది. మరికొన్ని వారాల్లో ఇరాన్ వద్ద నిల్వ సామర్థ్యం పూర్తిగా అయిపోయి, చమురు ఉత్పత్తిని నిలిపివేయాల్సిన ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. "నిల్వ సామర్థ్యం పూర్తిగా అయిపోవడానికి వారికి కొన్ని వారాలు, లేదా బహుశా ఒక నెల సమయం పట్టవచ్చు" అని యూరేషియా గ్రూప్‌కు చెందిన విశ్లేషకుడు గ్రెగరీ బ్రూ పేర్కొన్నారు.

"ఉగ్రవాదానికి, ప్రాంతీయ అస్థిరతకు నిధులు సమకూర్చే ఇరాన్ ప్రభుత్వ సామర్థ్యంపై మేము విధ్వంసకరమైన దెబ్బ కొడుతున్నాం. ఈ ప్రాంతంలోని మా సాయుధ దళాలు ఈ నిరంతర ఒత్తిడిని కొనసాగిస్తాయని పెంటగాన్ ప్రెస్ సెక్రటరీ జోయెల్ వాల్డెజ్ స్పష్టం చేశారు.

సూత్రధారులు ఏరీ?

>> టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్(ఇప్పటికే చర్యలకు గురై పోస్టింగ్‌కూడాలేని), అదనపు ఇఒ ఏవి ధర్మారెడ్డి(కీలకమైన డిఆర్‌డిఒ శాఖ పదవి నుండి తప్పుకుని,విశ్రాంతత)పాత్ర ఉందనేది సిబిఐ సిట్‌తోబాటు ఏకసభ్యకమిటీ నిగ్గుతేల్చింది. వీరితోబాటు కర్త,కర్మ,క్రియగా మారిన టిటిడి ముఖ్య గణాంకఅధికారి (ఎఫ్‌ఎసిఇఒ) ఓ.బాలాజీ(దీర్ఘకాల సెలవుపై వెళ్ళిపోయిన) వ్యవహరించి అక్రమాలకు వంతపాడారనేది ప్రధాన ఆరోపణలు. 2024లోనూ తిరుమల లడ్డూలకు కల్తీనెయ్యి సరఫరా అయ్యిందని, లడ్డూల పవిత్రతను దెబ్బతీశారని కూటమి ప్రభుత్వం, సిఎం చంద్రబాబు ప్రధాన ఆరోపణలతో సంచలనం రేపింది. వరుసగా సిబిఐ సిట్ అధికారులు నిష్పక్షపాత దర్యాప్తుతో అక్రమాలు,అవినీతిని కీలకంగా వెల్లడించింది. దేవుని లడ్డూ ప్రసాదంకు వినియోగించే నెయ్యిసరఫరా టెండర్లు నిబంధనల సడలింపులోనే సింఘాల్‌తో బాటు ధర్మారెడ్డి, బాలాజీలు ముఖ్యులనేది అప్పట్లోనే 'వార్త' పేర్కొంది. ఇందుకు ఇఒగా అప్పట్లో పనిచేసిన ఎకె సింఘాల్ పదవి కోసం వైసిపి బోర్డుకు తలూపారనేది ఇప్పుడు సంచలనమైన విషయం. ఆ తరువాత టిటిడిలో సర్వం తానై వ్యవహరించిన ఇఒ,అదనపు ఇఒ హోదాలో ఏవి ధర్మారెడ్డి చెప్పిందే వేదంగా గత టిటిడి బోర్డు పెద్దలు, టిటిడి అధికారులు పనిచేశారనేది సిట్ నివేదికల్లో సంచలనం కలిగించిన విషయం. ఇప్పుడు కల్తీ నెయ్యి దందాలో సింఘాల్‌తో సహ ధర్మారెడ్డి, ఎఫ్‌ఎసిఎఒ బాలాజీతో సహ చర్యలు తీసుకుని సస్పెన్షన్‌లో ఉన్న అప్పటి గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాథరెడ్డి, మార్కెటింగ్ విభాగం,కొనుగోళ్లకమిటీ, పోటు విభాగంకు చెందిన పాత్రధారులను 36మందిని గుర్తించిన సిట్ 11మంది టిటిడి అధికారులే ఉన్నారనేది తేల్చింది. ఆ తరువాత అసలైన సూత్రధారుల కోసం నిగ్గుతేల్చేందుకు ప్రభుత్వం రెండునెలల ముందు విశ్రాంత ఐఎఎస్ అధికారి, విశ్రాంత సిఎస్ దినేశ్‌కుమార్‌కు అవసరమైన సమాచారం అందించడానికి, సహాయసహకారాలకు టిటిడికి చెందిన ఎఇఒ ప్రాపర్టీస్‌సెల్ ఎన్.రవి,విశ్రాంత అటవీఅధికారి మునీంద్ర, విశ్రాంత అధికారి శివకుమార్,ఆర్టీజీఎస్ డిప్యూటీ సిఇఒ మాదురిలు గతంలో కొనుగోలు చేసిన నెయ్యి టెండర్ల రికార్డులు, వివరాలు సేకరించారు.లోతుగా అధ్యయనం చేసి 56రోజుల్లో సమగ్ర సమాచారంతో నెయ్యిలో కల్తీ జరగడానికి ప్రధాన కారణాలు, టెండర్లు దక్కించుకునేందుకు నిబంధనలు ఉల్లంఘన సరఫరా విషయాలపై నివేదికలతో ఆధారాలు రికార్డు చేశారు, నెయ్యిట్యాంకర్లను తనిఖీ చేసి నాణ్యత పరీక్షించకుండానే వినియోగించిన విధానం వంటి అంశాలను పరిగణనలోనికి తీసుకున్నారు. ఇప్పుడు ఏకసభ్యకమిటీ నివేదిక, సిట్ నివేదికలు ప్రభుత్వం చేతిలో ఉన్నాయి. కీలకంగా కల్తీనెయ్యి వ్యవహారంలో గత వైసిపి బోర్డులో పనిచేసిన కీలక అధికారులు దోషులేననేది తేల్చారు.

అంతేగాక టిటిడి కొనుగోలు విభాగం,మార్కెటింగ్ విభాగాలను ప్రక్షాళన చేయాలని, అనుబంధంగా ఉన్న పోటులో కూడా భారీగా సంస్కరణలు అమలు చేయాలని దినేశ్‌కుమార్ నివేదికలో పేర్కొనడం విశేషం. టిటిడి మార్కెటింగ్ కొనుగోలు విధానం అనుసరిస్తున్న పద్దతులు బాగాలేదని, మొత్తంగానే ఆ వ్యవస్థను ప్రక్షాళన చేయాలని కమిటీ 54పేజీల నివేదికలో సూచించడం ఇప్పుడు హాట్‌టాఫిక్‌గామారింది. నెయ్యి సరఫరాల నిబంధనలను సడలించడం ద్వారా కల్తీకి టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లకు భారీగా సహకరించారనేది సమాచారం. నెయ్యి కొనుగోలు ప్రక్రియలో తలెత్తిన వ్యవస్థాగత వైఫల్యాలే లడ్డూ ప్రసాద పవిత్రతను దెబ్బతీశాయనేది కమిటీ నివేదిక. ఆహార భద్రతా నియమాలను కూడా పూర్తిగా ఉల్లంఘించారని వెల్లడించారు. డెయిరీల అర్హత, నాణ్యమైన నెయ్యి సరఫరా తీరుపై నిఘా లేదనేది తేల్చారు. నెయ్యి కొనుగోలు టెండర్ ప్రక్రియలో అవకతవకల కారణంగా టిటిడికి కల్తీ నెయ్యి సరఫరా జరిగిందని కమిషన్ తేల్చిన అంశం. తక్కువ ధరకు సరఫరా చేసే కంపెనీలకు ప్రాధాన్యత ఇవ్వడంతోనే కల్తీని ప్రోత్సహించారనేది గుట్టురట్టుచేశారు. అసలు సూత్రధారులు ఎవరిపైనా చర్యలు తీసుకోలేదని కమిషన్ తన నివేదికలో తెలిపింది. నాణ్యత పరీక్షలు చేయకుండానే 70లక్షల కిలోలకు పైగా నెయ్యిని సేకరించారు. సింఘాల్‌తో పాటు టీటీడీ బోర్డు, కొనుగోలు కమిటీ, అదనపు ఈవో, ప్రొక్యూర్‌మెంట్ జిఎం సహ పలువురు సీనియర్ అధికారుల తప్పిదాలు ఉన్నాయనేది కమిటీ తేల్చడంతో ఇకపై అసలు దోషులెవరనేది అరెస్టులు జరుగుతాయా అనేది సంచలనంగా మారింది.టిటిడి బోర్డుకు ప్రత్యేక ఆహ్వానితులను నామినేట్ చేసే నిబంధనను తొలగిస్తూ చట్ట సవరణ చేయాలని,

బోర్డులో వృత్తి నిపుణులు, వివిధ రంగాల్లో నిపుణులైన వారిని నియమించాలని పేర్కొన్నారు. టిటిడిలో ఎవరినుండైనా అందే ఫిర్యాదుల నిజ నిర్ధారణకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలనేది ఏకసభ్యకమిటీ సూచన. ఇప్పటికే 'వార్త' ప్రధానంగా కల్తీనెయ్యిపై పలు దఫాలుగా విచారణ విషయాలు వెల్లడించింది. ఏకసభ్యకమిటీ నివేదికలతో సంచలనాలు జరగనున్నాయని ముందే చెప్పింది. నెయ్యి "కల్తీ" లో గత అధికారుల మెడకు పాపం చుట్టుకుంటుందనేది వెల్లడించింది. ఏకసభ్య కమిటీ తుది నివేదికలతో ప్రభుత్వం పెద్దోళ్ళ పైన ఎలాంటి చర్యలు తీసుకుంటుందనేది ఇప్పుడు ఉత్కంఠగా మారుతోంది..ఈ కల్తీనెయ్యి వివాదం ఎవరి మెడకు చుట్టుకోనుందనే విషయం టిటిడి ఉద్యోగుల్లో ఆందోళన కలిగిస్తోంది.

వారం - వర్జ్యం

03-05-2026, ఆదివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, కృష్ణపక్షం, కృత్తిక కార్తె
విదియ రా.3.02
విశాఖ ఉ.7.10
వర్జ్యం : ఉ.11.38 -మ.1.25
దు.సా.4.40 - సా.5.31
శుభసమయం:ఉ.8.30-9.30
రాహుకాలం సా.4.30-6.00

వార్తాఫలం

మేషం: శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. కుటుంబ పురోభివృద్ధి సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు.

వృషభం: మిత్రులతో ఏర్పడిన విభేదాలు పరిష్కార మవుతాయి. దూర ప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకుంటారు.

మిథునం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఏ పనిని చేపట్టిన విజయవంతంగా పూర్తి చేస్తారు. వస్త్రలాభం.

కర్కాటకం : సహచరుల యొక్క అనుచర గణముల యొక్క కార్యకలాపములను గమనించుట జాగ్రత్త వహించుట మంచిది.

సింహం: గుడ్డిగా ఎదుటి వారి మాటలు నమ్మటం వలన మోసపోయే అవకాశాలు ఉన్నాయి.జాగ్రత్త. కోపాన్ని అదుపులో ఉంచుకోండి.

కన్య : దైవ కార్యక్రమాలలో, శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండండి. వాహన సౌలభ్యం.

తుల : వృత్తి, ఉద్యోగాలలో మీరు చేసే స్వయం కృతాపరాధముల వలన నష్టపోతారు. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

వృశ్చికం: దీర్ఘాలోచనలు చేయక పరిష్కారం లేని సమస్యలు కాలానికి వదిలి వేయండి. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

ధనుస్సు: మీకు మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. ఆరోగ్య విషయంలో శ్రద్ధను వహించవలసి వస్తుంది.కొత్త పరిచయాలు.

మకరం: ప్రభుత్వం నుండి అందవలసినటువంటి సహాయ సహకారాలలో జాప్యం చోటు చేసుకుంటుంది. బంధువుల కలయిక.

కుంభం: ప్రతి పని ఒక అడుగు ముందు నాలుగు అడుగులు వెనుకగా సాగుతుంది. విందు, వినోదాలలో పాల్గొంటారు.

మీనం : మీ ఆలోచనలు కార్యరూపం అయితే పురోభివృద్ధి మాత్రం నామ మాత్రంగా ఉంటుంది. వస్త్ర లాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

చేనేతల లోగిళ్లలో 'ఉచిత' కాంతులు

మర మగ్గం నేతన్నలకు 500 యూనిట్లు ఉచితంగా అందజేత

జీరో పేమెంట్‌తో మే నెల విద్యుత్ బిల్లుల రాక

నేతన్నల కుటుంబాల్లో హర్షాతిరేకాలు

విజయవాడ, మే2,ప్రభాతవార్తప్రతినిధి: ఇచ్చిన మాటకు కట్టుబడుతూ కూటమి ప్రభుత్వం నెరవేర్చిన హామీ నేతన్నల కుటుంబాల్లో వెలుగులు నింపుతోంది. ఉచిత విద్యుత్ పథకం అమలులో భాగంగా తొలి నెలలో జీరో పేమెంట్ విద్యుత్ బిల్లు రావడంతో చేనేతలు ఉబ్బితబ్బిబ్బవుతున్నారు. మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చేనేత రంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తోంది. ఒకవైపు చేనేత పరిశ్రమకు పూర్వవైభవం తీసుకొచ్చేలా చర్యలు చేపడుతూనే, నేతన్నలకు వ్యక్తిగత లబ్ధి కలిగేలా పథకాలు అమలు చేస్తోంది. దీనిలో భాగంగా, గత నెల ఒకటో తేదీ నుంచి చేనేతలకు మేలు కలిగేలా కూటమి ప్రభుత్వం ఉచిత విద్యుత్ పథకానికి శ్రీకారం చుట్టింది.

ఈ పథకం ద్వారా లక్షా నాలుగు వేల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందజేసేలా చర్యలు చేపట్టింది. మగ్గంపై నేసే నేతన్నలకు నెలకు 200 యూనిట్లు, మర మగ్గంపై నేసే నేతన్నలకు 500 యూనిట్లు ఉచితంగా ఇవ్వాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారు. ఉచిత విద్యుత్ పథకం అమలుతో చేనేత కుటుంబాలకు ఆర్థిక వెసులుబాటు కలిగింది. ఒకవైపు చేనేత రంగ అభివృద్ధికి ప్రణాళికలు అమలుచేస్తూనే, నేతన్నలకు వ్యక్తిగత లబ్ధి కలిగించేలా పథకాలు అమలు చేస్తోంది. 50 ఏళ్లు నిండిన నేతన్నలకు రూ.4 వేల చొప్పున పెన్షన్ అందజేస్తోంది. ఏటా రూ.5 కోట్ల మేర త్రిఫ్ట్ ఫండ్ నిధులు కేటాయిస్తోంది. నూలుపై 15 శాతం సబ్సిడీ అందజేస్తోంది. ఆప్కో ద్వారా చేనేత ఉత్పత్తుల అమ్మకాలు పెంచేలా ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేస్తోంది. ఆన్ లైన్ ద్వారా నేరుగా వినియోగదారుల ఇళ్లకే చేనేత ఉత్పత్తులను డోర్ డెలివరీ చేస్తోంది. 2,640 మంది చేనేత కార్మికులకు ముద్ర పథకం కింద రూ.24.43 కోట్లు అందచేసింది. గత నెల ఒకటో తేదీ నుంచి ఉచిత విద్యుత్ పథకం అమల్లోకి రావడంతో, గడిచిన రెండ్రోజుల నుంచి గ్రామాల్లో చేనేతలకు విద్యుత్ బిల్లులను ట్రాన్స్ కో అధికారులు అందజేస్తూ వస్తున్నారు. జీరో పేమెంట్ విద్యుత్ బిల్లులు రావడంతో, చేనేతల ఆనందానికి

అవధుల్లేకుండాపోయింది. బిల్లులు చెల్లించాల్సిన అవసరంలేదని ట్రాన్స్ అధికారులు చెబుతుండడంతో వారంతా మురిసి పోతున్నారు. చేనేత, విద్యుత్ శాఖాధికారులు సమన్వయంతో పనిచేస్తూ నేతన్నల ఉచిత విద్యుత్ పథకం విజయవంతానికి తమ వంతు పాత్ర పోషించారు. రాష్ట్రంలో 50,252 మగ్గం నేతన్నల కుటుంబాలను, 6,995 మరమగ్గం మీద నేసే కుటుంబాలను ఉచిత విద్యుత్ పథకం కింద అర్హులుగా గుర్తించారు. వారికి ఉచిత విద్యుత్ సరాఫరా చేశారు. మిగిలిన అర్హులకూ ఉచిత విద్యుత్ పథకం వర్తించేలా కృషి చేస్తున్నారు.ఉచిత విద్యుత్‌తో మగ్గం నేతన్నలకు నెలకు రూ.720లు, సంవత్సరానికి రూ.8,640లు లబ్ధి కలుగనుంది. మరమగ్గం మీద నేసే కుటుంబానికి నెలకు రూ.1,800లు, ఏడాదికి రూ.21,600లు లబ్ధి కలుగనుంది. ఉచిత విద్యుత్ రూపంలో నెల నెలా ఆర్థిక భారం తప్పిందని, తమకు ఆర్థికంగా ఎంతో మేలు చేస్తోందని నేతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇచ్చినమాటకు కట్టుబడుతూ, ఉచిత విద్యుత్ హామీ నెరవేర్చిన సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్ కు, కూటమి ప్రభుత్వానికి చేనేతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.చేనేత కార్మికులకు గౌరవ జీవనం కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. సగం ధరకే చీర, దోవతి నినాదంతో ఆనాడు అన్న ఎన్టీఆర్ చేనేత రంగానికి ఊపిరిపోస్తే, నేడు సీఎం చంద్రబాబు నేతన్నలకు ఆర్థిక మేలు కలుగజేసేలా పథకాలు రూపొందిస్తున్నారు. పెన్షన్లు, నూలుపై సబ్సిడీ, త్రిఫ్ట్ ఫండ్ నిధులు, ముద్ర రుణాలు, 90 శాతం సబ్సిడీ ఆధునిక పరికరాలు అందజేత వంటి కార్యక్రమాలను సీఎం చంద్రబాబు అమలు చేస్తున్నారన్నారు.

3-5Pg3exHMNWJQE 3_3-5Pg3exHMNWJQE.qxd 02/May/26 10:33 PM Page 1

వైభవంగా ముగిసిన పద్మావతి వసంతోత్సవాలు

తిరుమల, మే 2 ప్రభాతవార్త ప్రతినిధి: టిటిడి ఆధ్వర్యంలోని తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగిన వార్షిక వసంతోత్సవాలు శనివారం ముగిశాయి. చివరి రోజు కార్యక్రమాల్లో ఉత్సవర్లను ఊరేగింపుగా శుక్రవారపు తోటకు వేంచేపు చేశారు. పలురకాల పండ్లరసాలతో అభిషేకం చేశారు. రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. చివరగా మహాపూర్ణాహుతితో అమ్మవారి వసంతోత్సవాలు ముగిశాయి. ఆలయ డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్, ఎఇఒ దేవ రాజులు, అర్చకులు బాబుస్వామి, ఆలయ సూపరింటెండెంట్లు సురేష్, ముని చెంగల్రాయులు, రమేష్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ చలపతి, భక్తులు పాల్గొన్నారు.

సాగునీటి సమస్యలు పరిష్కరిస్తాం

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

శ్రీకాకుళం, మే 2 ప్రభాతవార్త: శ్రీకాకుళం జిల్లా రైతులకు హామీ ఇచ్చిన విధంగానే నేరేడు బ్యారేజ్ హామీని నెరవేర్చామని పనులు కూడా త్వరలో ప్రారంభిస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం ఇచ్ఛాపురం నియోజకవర్గంలో పర్యటించిన రామ్మోహన్ నాయుడును, ఎమ్మెల్యే అశోక్‌ను ఉద్దాన ప్రాంత రైతులు కలిసి ఘనంగా సత్కరించారు. కవిటి మండలంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేంద్ర మంత్రితో మర్యాదపూర్వకంగా భేటీ అయిన రైతులు దశాబ్దాల సమస్యను పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వేదికపై నుండి రైతులను ఉద్దేశించి రామ్మోహన్ నాయుడు మాట్లాడారు. ఇచ్ఛాపురం తనకెప్పుడు ప్రత్యేకమైనదని అన్నారు. నేరేడు అనుమతులు వచ్చే వరకు రైతులు పోరాటం చెయ్యగా అందుకు సమాంతర స్థాయిలో తాను కూడా ప్రయత్నాలు ముమ్మరం చేసినట్టు రామ్మోహన్ నాయుడు అన్నారు. కేంద్ర మంత్రుల వద్ద, ట్రిబ్యునల్ వద్ద, ఒరిస్సా ముఖ్యమంత్రుల వద్ద సమస్యను ప్రస్తావించి పరిష్కరించామని అన్నారు. అయితే పూర్తి

స్థాయిలో సాగునీటి సమస్యలు లేకుండా చేసే విధంగా తన ప్రయత్నాలు ముమ్మరం చేస్తామని హామీ ఇచ్చారు. ఇందుకు కూటమి సర్కారు కట్టుబడి ఉందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోడ్పాటుతో వేగంగానే లక్ష్యాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. **ప్రజలకు భరోసా ఇస్తూ ప్రజా దర్బార్:** ప్రజల నిత్యావసరాలపై వస్తున్న వినతులు రాను రాను తగ్గుముఖం పడుతూ ఉండటం కూటమి పాలనపై ప్రజల్లో ఉన్న సంతృప్తిని స్పష్టం చేస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం జిల్లాలోని కవిటి మండలంలో ఎమ్మెల్యే అశోక్ క్యాంప్ కార్యాలయం ఆవరణలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని అశోక్‌తో పాటుగా రామ్మోహన్ నాయుడు నిర్వహించారు. జిల్లా స్థాయి అధికారులతో జరిగిన ఈ ప్రజాదర్బార్ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా వచ్చిన ప్రజల నుండి వినతులను స్వీకరించారు. సంబంధిత అధికారులతో మాట్లాడుతూ కొన్ని అర్జీలను అక్కడికక్కడే పరిష్కరించారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ప్రజాదర్బార్ కార్యక్రమం సాయంత్రం 3 వరకు నిర్విరామంగా కొనసాగింది. మొత్తంగా 138 వరకు తమ వినతులను అందించారు. ఇందులో ఉపాధి, ఆరోగ్య వసతులు, విద్యుత్ సమస్యలు, ఇతర మౌలిక వసతుల కల్పనపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే అశోక్‌లకు అక్కడివారు వినతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సంయుక్త కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జనసేన ఇంచార్జ్ దాసరి రాజు, జిల్లా అధికారులు, కూటమి శ్రేణులు, పాల్గొన్నారు.

ఒక్కసారిగా పెద్ద శబ్దంతో మోగిన మొబైల్స్

విజయవాడ, మే 2 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రకృతి విపత్తులు సంభవిస్తే ప్రభావిత ప్రాంతాల పౌరులను కేంద్ర ప్రభుత్వం క్షణాల వ్యవధిలోనే అప్రమత్తం చేయనుంది. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా పూర్తి స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చేసిన సెల్ బ్రాడ్‌కాస్ట్ అలర్ట్ సిస్టమ్‌ను ప్రారంభించింది. దానిని శనివారం పరీక్షించింది. అందులో భాగంగా ప్రజల ఫోన్లకు డమ్మీ ఎమర్జెన్సీ మెసేజ్‌ను పంపించింది. దేశమంతటితో పాటు ఏపీలో విజయవాడ తదితర ప్రాంతాల్లో ఈ మేసేజ్ వచ్చింది. ఉదయం 11:46 నిమిషాలకు ఫోన్‌లకు పెద్ద శబ్దం, వైబ్రేషన్‌తో ఈ అత్యవసర హెచ్చరిక నోటిఫికేషన్ వచ్చింది. డిస్‌ప్లేపై అలర్ట్ మెసేజ్ ప్రత్యక్షమైంది. అయితే ఇది పరీక్ష మాత్రమేనని, ఎవరూ భయపడొద్దని అధికారులు ఆ సందేశంలోనే వివరించారు. ఈ సందేశం ఇంగ్లీష్, హిందీ, తెలుగుతో పాటు ప్రాంతీయ భాషల్లో కూడా వచ్చింది. ఈ అప్రమత్త సమాచారం వచ్చిన వారు భయపడాల్సిన అవసరం లేదని భారతీయ టెలీ కమ్యూనికేషన్ శాఖ ఎక్స్‌లో ఇప్పటికే పోస్ట్ చేసింది. "మీ ఫోన్స్‌కు ఏదైనా అలర్ట్ మెసేజ్ వస్తే ఆందోళన చెందవద్దు. విపత్తుల సమయంలో కచ్చితమైన

సమాచారం సకాలంలో తెలిపేలా చేయడం కోసం చేపట్టిన అత్యవసర హెచ్చరిక వ్యవస్థ. దానిని పరీక్షించడంలో భాంగానే ఇది వచ్చింది అని డోంట్ పానిక్ " అని వీడియోను పోస్ట్ చేసింది. అయితే ఈ ఎమర్జెన్సీ అలర్ట్ గురించి ముందుగానే సమాచారం వచ్చింది. మే 2న హెచ్చరికలు వస్తాయని, ఎవరూ భయాందోళలను చెందాల్సిన అవసరం లేదని జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. దీనిని టెలీ కమ్యూనికేషన్ శాఖ (డిఒటి), జాతీయవిపత్తు నిర్వహణ సంస్థ(ఎన్‌డిఎంఎ) కలిసి ఈ వ్యవస్థను అభివృద్ధి చేశాయి. ఇది సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్ (సిడాట్) రూపొందించిన 'ఎస్ఎసిహెచ్ఇటి' ప్లాట్‌ఫామ్‌తో అనుసంధానించి ఉంది. సాధారణ ఎస్ఎంఎస్‌లతో పోలిస్తే సెల్ బ్రాడ్‌కాస్ట్ హెచ్చరికలు ఒక ప్రాంతంలోని అన్ని మొబైల్‌లకు ఒకేసారి సందేశం చేరుతుంది. దీనివల్ల టెలికం నెట్‌వర్క్‌లపై భారం పడకుండా వేగవంతమైన, విస్తృతమైన కవరేజ్ లభిస్తుంది. నెట్‌వర్క్ బిజీ అయినా పని చేస్తుంది. అత్యవసర పరిస్థితుల్లో ఈ టెక్నాలజీ ద్వారా వెంటనే హెచ్చరికలు అందించవచ్చు. భూకంపాలు, సునామీలు, గ్యాస్ లీకులు, ప్రమాదాలు వంటి సమయాల్లో ప్రజలకు వేగంగా సమాచారం అందిస్తుంది.

పవన్‌కు సిఎం చంద్రబాబు పరామర్శ

విజయవాడ, మే 2 ప్రభాతవార్త ప్రతినిధి: ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరామర్శించారు. ఇటీవల పవన్ కల్యాణ్‌కు సర్జరీ జరగడంతో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో పవన్ కల్యాణ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. తగిన విశ్రాంతి తీసుకోవాలని సిఎం చంద్రబాబు సూచించారు. ఇటీవల చోటుచేసుకున్న పలు రాజకీయ పరిణామాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ఇరువురు నేతలు కొద్దిసేపు ముచ్చటించారు. టెన్త్ పరీక్షలో మంచి ఉత్తీర్ణత రావడం అద్భుతమని పవన్ సిఎం దగ్గర ప్రస్తావించారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో సంస్కరణలు, గ్రామీణాభివృద్ధి తదితరంశాల్లో పవన్ అనుసరించి విధానాలను చంద్రబాబు ప్రశంసించారు. ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకోవాలని పవన్‌కు సిఎం చెప్పారు. త్వరలో యాక్టివ్ అయిపోతానని పవన్ వ్యాఖ్యానించారంటున్నారు.

కోడెల శివప్రసాదరావుకి సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ నివాళి

విజయవాడ, మే 2 ప్రభాతవార్త ప్రతినిధి: కోడెల శివప్రసాదరావు జయంతి సందర్భంగా సిఎం చంద్రబాబు "ఎక్స్" వేదికగా నివాళి అర్పించారు. పేదలకు రూపాయి వైద్యుడిగా సేవలందించారని, సంఘవిద్రోహ శక్తులు, ఫ్యాక్షనిస్టులకు ధైర్యంగా ఎదురొడ్డి నిలిచారని కొనియాడారు. పల్నాడు అభివృద్ధికి కృషిచేసిన దూరదృష్టి ఉన్న నాయకుడని పేర్కొన్నారు. ఇక కోడెల శివప్రసాదరావు జయంతి సందర్భంగా మంత్రి లోకేశ్ నివాళి అర్పించారు. రూపాయి డాక్టర్‌గా ప్రజల హృదయాల్లో చోటు సంపాదించా రని, నవ్యాంధ్ర తొలి స్పీకర్‌గా కీలక బాధ్యతలు నిర్వర్తించారని కొనియా డారు. పార్టీకి, రాష్ట్ర అభివృద్ధికి కోడెల అందించిన సేవలు స్మరించుకుందామని లోకేశ్ అన్నారు.

జిఎన్ నాయుడుకి మంత్రి లోకేష్ నివాళి

విజయవాడ, మే 2 ప్రభాతవార్త ప్రతినిధి: అనారోగ్యంతో కన్నుమూసిన ప్రముఖ పారిశ్రామిక వేత్త, యానాం రీజెన్సీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత డాక్టర్ జిఎన్ నాయుడుకి ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నివాళులర్పించారు. శనివారం ఉదయం మంత్రి హైదరాబాద్‌లోని నాయుడు నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహం వద్ద పుష్పాంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

గోవిందనామస్మరణలతో తిరుపతి మేల్కొలుపు

తిరుపతి, మే 2 ప్రభాతవార్త ప్రతినిధి: ఆధ్యాత్మికనగరం తిరుపతిని ప్రతి శనివారం వేకువజామున గోవిందనామస్మరణలతో మేల్కొలుపుతున్నారు. ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడేలా ప్రతి శనివారం ఉదయం రాయలసీమ రంగస్థలం నగర సంకీర్తన నిర్వహిస్తోంది. భక్తుల్లోనూ ఆధ్యాత్మిక భావం పెంపొందించేలా ఉందని రంగస్థలం ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి తెలిపారు. నగర సంకీర్తనలో భాగంగా గోవిందరాజస్వామి ఆలయ మాఢవీధుల్లో రంగస్థలి కళాకారులు గుండాల గోపీనాథరెడ్డి, కన్నప్పగారి కేశవులు, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, అరుణ, జయమ్మ, సిద్దమ్మ, పార్వతి, మునేంద్ర, కల్పన, ఉష, కస్పా పద్మనాభం, నరసింహారెడ్డి, లోక ప్రభాకర్ నాయుడు, మధు, పోన్నాల జేజిరెడ్డి, పద్మావతి, శ్రావణి తదితరులు భక్తి, ఐక్యత, సేవా భావాల సమ్మేళనంగా ఈ నగరసంకీర్తన చేపట్టారు. కళాకారులతో కలసి నుదుటిన నామం ధరించి భక్తితో భజనలతో నగరంలో గోవింద నామ సంకీర్తనలు హోరెత్తాయి.

టెన్త్ రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

విజయవాడ, మే 2 ప్రభాతవార్త ప్రతినిధి: ఎపిలో టెన్త్(ఎస్ఎస్‌సీ)-2026 పబ్లిక్ పరీక్షలకు సంబంధించి, జవాబు పత్రాల రీకౌంటింగ్, రీవెరిఫికేషన కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం, డైరెక్టర్ డాక్టర్ కె.వి. శ్రీనివాసులు రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 7వ తేదీ గురువారం వరకు అభ్యర్థులు తమ సంబంధిత పాఠశాల లాగిన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి గల విద్యార్థులు తమ పాఠశాల ప్రధానోపాధ్యాయులను సంప్రదించి దరఖాస్తును సమర్పించాల్సి ఉంటుందన్నారు. రీకౌంటింగ్‌కు ఒక సబ్జెక్టుకు రూ.500/, రీవెరిఫికేషన్ కు ఒక సబ్జెక్టుకు రూ.1,000/ అభ్యర్థులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఫీజును కేవలం సంబంధిత వెబ్‌సైట్‌లోని ఆన్‌లైన్ పేమెంట్ గేట్‌వే ద్వారా మాత్రమే చెల్లించాలన్నారు. సిఎంఎఫ్ఎస్ సిటిజన్ చలానా ద్వారా చెల్లింపులు స్వీకరించబడవన్నారు.

జవాబు పత్రాల డౌన్‌లోడ్ సదుపాయం కల్పించబడిందని, గత సంవత్సరాల్లో రీవెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల జవాబు పత్రాలు కేవలం స్కూల్ లాగిన్‌లో మాత్రమే అందుబాటులో ఉండేవన్నారు. అయితే, ఈ ఏడాది నుండి అదనంగా విద్యార్థుల సౌకర్యార్థం 95523 00009 ద్వారా కూడా స్కాన్ చేసిన జవాబు పత్రాలను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించబడిందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులందరూ ఈ సమాచారాన్ని అర్హులైన అభ్యర్థులందరికీ చేరేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. మరిన్ని వివరాలకు అధికారిక వెబ్‌సైట్ సందర్శించవచ్చునని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ డాక్టర్ కె.వి. శ్రీనివాసులురెడ్డి తెలిపారు.

తిరుమల సమాచారం

రూ.115కోట్లు దాటిన వెంకన్న ఆదాయం

తిరుమల, మే 2 ప్రభాతవార్త ప్రతినిధి: ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం వస్తున్న భక్తులతో బాటు కానుకల రూపంలో హుండీ ఆదాయం కూడా గణనీయంగా చేకూరుతోంది. వరుసగా నాల్గవనెల ఏప్రిల్‌లోనూ హుండీ ఆదాయం వందకోట్ల రూపాయలుపైగానే రికార్డు చేకూరింది. గడచిన నెలలో దాదాపు రూ.115.97కోట్ల వరకు భక్తులు కానుకల ద్వారా ఆదాయం నమోదైంది. భక్తుల సంఖ్య గణనీయంగా ఉంది. కానుకల రూపంలో ఆదాయం మాత్రం తగ్గడంలేదు. దేశవిదేశాల్లోని భక్తులు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు భారీగా తరలివస్తున్నారు. పైగా రానున్న మూడునెలలు వేసవిసెలవుల నేపథ్యంలో మరింతగా భక్తుల రద్దీ పెరిగే అవకాశంఉంది. తమ మొక్కుబడుల్లో భాగంగా భక్తులు కానుకల రూపంలో హుండీకి నగదు, నగలు సమర్పించుకోవడం కనిపిస్తోంది. ఏప్రిల్ నెలకు సంబంధించి హుండీ ఆదాయం రూ.115.97 కోట్లు చేకూరగా గమనిస్తే ఏప్రిల్ 13వ తేదీ హుండీ ద్వారా రూ.4.79 కోట్లు, 27వ తేదీ రూ.4.44 కోట్లు, 22న రూ.4.43 కోట్లు, ఏప్రిల్ 7న రూ.4.38 కోట్లు, 5న రూ.4.17 కోట్లు, ఏప్రిల్ 2న రూ.4.18 కోట్లు, 16న రూ.4.12 కోట్ల వరకు ఆదాయం లభించింది. ఇక నెలలో వరుసగా సరాసరి రూ.3.50 కోట్ల వరకు ఆదాయం చేకూరింది. 16న రూ.4.12 కోట్లు, 30న రూ.4.06 కోట్లు చేకూరింది. ఏకంగా వడ్డీకాసుల వెంకన్నకు రానున్న నాలుగునెలలు కూడా కీలకమే. వేసవిసెలవులు ఆరంభంతో తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. దీంతో స్వామివారి హుండీ ఆదాయం మరింత రెట్టింపయ్యే సూచనలు ఉంటుందనేది టిటిడి వర్గాల అభిప్రాయం. గత నెలలో తిరుమలకు చేరుకుని ఇష్టదైవాన్ని దర్శించుకున్న భక్తుల సంఖ్య 21.06లక్షల మంది వరకు చేరింది. సరాసరి రోజుకు 70వేలమంది వరకు భక్తులు మహాలఘులో దర్శనం చేసుకున్నారు.

తిరుమలలో మోస్తరు వర్షం

తిరుమల, మే 2 ప్రభాతవార్త ప్రతినిధి: అసలే మండుతున్న వేసవి..ఆపై ఉపరితలద్రోణి ప్రభావంతో శనివారం మధ్యాహ్నం తిరుమలలో మోస్తరుగా వర్షం కురిసింది. పదినిమిషాలు విడవకుండా కురిసిన వర్షంతో భక్తజనం తడిసి సంతోషపడ్డారు. వేసవికాలంలో అల్లాడిపోతున్న భక్తులకు వాన ఊరటకలిగించింది. నైరుతి రుతుపవనాలు రాకముందే కురుస్తుండటంతో కొంత ఉపశమనంగా మారింది. గత రెండురోజులుగా వాతావరణంలో మధ్యాహ్నం వేళ మార్పుతో చల్లటిగాలులు వీస్తుండటంతో వర్షం కురవడం ఆనందం కలిగించింది. బలమైన చలిగాలులు వీస్తున్నాయి.

ఏడుకొండలస్వామీ... ఎక్కడున్నావయ్యా!

ఆనందనిలయుడి చెంతకు తప్పని కిలోమీటర్ల క్యూలు!

తిరుమల, మే 2 ప్రభాతవార్త ప్రతినిధి: ఏడుకొండల స్వామీ... ఎక్కడున్నావయ్యా... ఎన్నిమెట్లెక్కినా కానరావేమయ్యా... అన్నట్లు ఏడుకొండలవాడా గోవిందా.. ఆపదమొక్కుల వాడా గోవింద నామస్మరణతో తిరుమలకు వస్తున్న సామాన్య భక్తులకు చాంతాండంత క్యూలైన్ల కష్టాలు తప్పడంలేదు. వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లు నిండితే ఎక్కడ నుండి భక్తులను వెలుపల క్యూలైన్లలో అనుమతిస్తారనేది కూడా భక్తులకు అయోమయమే. తిరుమలకు వచ్చిన ప్రతి భక్తుడు సంతోషంగా స్వామివారి దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణమవ్వాలని అటు సిఎం చంద్రబాబు నాయుడు ఇటు టిటిడి బోర్డు పెద్దలు అనుకుంటున్నా ఆచరణలో మాత్రం అమల చేయడంలో విఫలమవుతున్నారు. సాధారణ రోజుల్లోనే 50వేల మంది భక్తులు దాటితే ఏడుకొండలు భక్తజనసంద్రంగా మారిపోతుంది. అసలే వేసవి సెలవులు.. ఆపై దేశవ్యాప్తంగా వారాంతం వరుసగా మూడు రోజులు సెలవులు రావడంతో తిరుమలకు లక్ష మందికి పైగా భక్తులు తరలివస్తున్నారు. శనివారం ఉదయానికి భక్తుల క్యూలైన్లను తిరుమలలో బాటగంగమ్మ ఆలయానికి సమీపం వరకు వ్యాపింపజేశారు. ఇష్టదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి క్షణకాల దర్శనం కోసం దేశం నలుమూలల నుండి భక్తులు తరలివస్తున్నారు. పెద్దసంఖ్యలో భక్తులు తరలివస్తే ఆలయం వెలుపల కిలోమీటర్లు దూరం క్యూలైన్లు బారులు తీరి భక్తులు గంటల తరబడి నిరీక్షిస్తుండటం పరిపాటిగా మారింది. ఈ విధానం మార్చాలని భక్తులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నా టిటిడి పెద్దలనుండి, అధికారుల్లో ఆలోచన మాత్రం రావడంలేదు. ఎంతమందికి దర్శనాలు చేయించామనే గణాంకాలు తప్ప ఎంత త్వరగా, ఎంత దగ్గరగా అనుమతించామనేది మాత్రం మచ్చుకైనా అధికారుల్లో ఆలోచన లేకపోవడం విచారకరం. ఆలయానికి చేరుకునే క్యూలైన్లు చేరువచేయాలని పదేళ్ళ క్రిందటే కార్యాచరణ సిద్ధం చేశారు. అందుకు తగ్గట్లు క్యూలైన్లు, కాంప్లెక్స్‌లు నిర్మించారు. అయితే ఇప్పటికీ ఆ విధానం అమలుకావడం లేదు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం రోజువారీగా సాధారణ రోజుల్లోనే లక్ష మంది వరకు భక్తులు కొండపైకి వస్తే వైకుంఠమ్ 1, వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌లలో 62కంపార్టుమెంట్లు నిండిపోతున్నాయి. ఒక్కో కంపార్టుమెంట్‌లో 400 మంది లెక్కన 25వేల మంది వరకు భక్తులు కూర్చునేందుకు సౌకర్యంగా ఉంటుంది. ఆ తరువాత వచ్చిన సామాన్యభక్తులు ఏటిసి, నారాయణగిరి ఉద్యానవనాల వరకు విస్తరించిన క్యూలైన్లలో నుండి ఆలయంలోనికి చేరుకోవాల్సి ఉంది. 60వేల మంది భక్తులు దాటితే ఇక క్యూలైన్లు చాంతాండంత దూరం వ్యాపిస్తాయి. ఎండకు, వానకు సామాన్య భక్తుల కష్టాలు వర్ణనాతీతం. రద్దీ రోజుల్లో, వారాంతం రోజుల్లో ఏకంగా 25గంటలు నిరీక్షించాల్సిన పరిస్థితులుండటం విశేషం. సుదూర ప్రాంతాల నుండి తిరుమలకు వచ్చిన భక్తులకు క్యూలైన్లలోనే దేవుడు కనిపిస్తుంటాడు. ఈ విధానంలో మార్పుతీసుకువచ్చి, సామాన్య భక్తులకు క్యూలైన్లు చేరువచేయడం ప్రస్తుతం టిటిడి అధికారుల ముందు ఉన్న తక్షణ కర్తవ్యం. సామాన్య భక్తులకు వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్‌ను వినియోగించుకుంటే కొంతవరకు నిరీక్షణ కష్టాలు తప్పుతాయి. వైకుంఠమ్ 3 క్యూ కాంప్లెక్స్ కూడా నిర్మాణం చేయాలనే ఆలోచన ప్రతిపాదనలకే పరిమితమైపోయింది. అసలే వేసవి సెలవులు... ఆపై దేశంలోని అన్ని ప్రాంతాల నుండి ఏడుకొండల స్వామి దర్శనానికి తరలివస్తున్నారు. వైకుంఠమ్ కంపార్టుమెంట్లు నిండితే సామాన్యభక్తులు ఎక్కడ నుండి క్యూలైన్లు ఉంటాయనేది అర్థంకాని ప్రశ్నగా మారింది. ఎలాంటి దర్శన టోకెన్లు, టిక్కెట్లు లేని భక్తులు నేరుగా తిరుమలకు వస్తే గతంలో వైకుంఠమ్ 2క్యూకాంప్లెక్స్ వద్ద క్యూలైన్లలో నుండి భక్తులు ఆలయం లోనికి చేరుకునే విధానం ఉండేది. ఇప్పుడు సామాన్య భక్తులు ఈ దరిదాపుల్లోకి కూడా రావడం లేదు. కొండపై కిలోమీటర్లు బారులు తీరిన క్యూలైన్లు సామాన్య భక్తుల ఓపికను పరీక్షించేలా టిటిడి అధికారులు వ్యవహరిస్తున్నారు. కొండపై క్యూలైన్లు చేరువచేయడం, సామాన్య భక్తులు స్వామిని దగ్గరగా చేరుకునేందుకు మార్గాన్ని అన్వేషిస్తే సంతోషదర్శనం చేయించినట్లేనని అధికశాతం మంది భక్తులు అభిప్రాయపడతున్నారు.

చిన్నశేష వాహనంపై వైకుంఠనాథుడిగా వేదనారాయణుడు

తిరుమల, మే 2 ప్రభాతవార్త ప్రతినిధి: కుండలినీయోగ సిద్ధి ప్రసాదించే చిన్నశేష వాహన సేవలో వైకుంఠనాథుడి అలంకారంలో వేద నారాయణస్వామి భక్తులను కటాక్షించారు. తిరుపతి జిల్లా టిటిడి ఆధ్వర్యంలోని నాగలాపురం వేద నారాయణస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో స్వామివారు శంఖు, చక్రం, గదాధారిగా వెలుగొందిన స్వామివారి దివ్యరూపం భక్తులను ఆహ్లాదపరిచింది. భక్తుల కోలాటాలు, మంగళ వాయిద్యాలు, వివిధ కళా ప్రదర్శనల నడుమ వాహనసేవ అత్యంత వైభవంగా, రమణీయంగా జరిగింది. చిన్నశేష వాహనాన్ని దర్శించిన భక్తులకు కుటుంబ శ్రేయస్సుతో పాటు కుండలినీయోగ సిద్ధి లభిస్తుందని శాస్త్రోక్తంగా విశ్వసిస్తున్నారు. శ్రీదేవి, భూదేవి సమేత వేదనారాయణ స్వామివారి ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం ఘనంగా నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో విశేష అభిషేకాలు నిర్వహించగా భక్తులు దివ్యానుభూతిని పొందారు. శనివారం రాత్రి 7 నుంచి 9 గంటల వరకు హంస వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ ధర్మయ్య, ఆలయ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాసులు చెంగల్రాయులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

బ్రహ్మకడిగిన పాదము... భక్తిరసామృతంలో మునిగిన తిరుపతి

• ఆకట్టుకున్న అన్నమయ్య సంకీర్తనల గోష్టిగానం

తిరుమల, మే 2 ప్రభాతవార్త ప్రతినిధి: శ్రీ వేంకటేశ్వర స్వామికి పరమభక్తుడైన తాళ్లపాక అన్నమాచార్యుల 618వ జయంతి ఉత్సవాలు శనివారం తిరుపతి అన్నమాచార్య కళామందిరంలో భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు, స్థానిక కళాకారులు కలిసి ఆలపించిన సప్తగిరి సంకీర్తనల గోష్టిగానం భక్తులను భక్తిరసంలో ముంచెత్తింది. "బ్రహ్మకడిగిన పాదము..", "కొండలలో నెలకొన్న కోనేటి రాయుడు..", "నారాయణ తే నమో నమో..", "ఎంత మాత్రమున ఎవ్వరు తలచిన..", "హరి అవతారమితడు అన్నమయ్య.." వంటి కీర్తనలు ఆలపించగా సభా వేదిక అంతా ఆధ్యాత్మిక సౌరభంతో నిండిపోయింది. అనంతరం హారతి, మహానివేదనం నిర్వహించారు. సాయంత్రం కార్యక్రమాల్లో భాగంగా తిరుపతికి చెందిన అన్నపూర్ణ బృందం సంగీత సభ, తూర్పు గోదావరి జిల్లాకు చెందిన అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారిణి విజయ లక్ష్మీ బృందం హరికథ గానం భక్తులను ఆకట్టుకున్నాయి. అలాగేమహతి కళాక్షేత్రంలో సాయంత్రం గాత్ర సంగీతం,

అనంతరం నృత్య కార్యక్రమాలు భక్తులను అలరించాయి. తిరుపతికి చెందిన కుమారి వేదవ్యాస రంగరాజశ్రీ బృందం సంగీత సభ, ధనశ్రీ శ్రీనివాస్ బృందం నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి డాక్టర్ మేడసాని మోహన్, సంచాలరాలు డాక్టర్ లత, కళాకారులు, భక్తులు పాల్గొన్నారు.

అంజనాద్రిలో 12న హనుమజ్జయంతి వేడుకలు

• ఆకాశగంగలోని బాలాంజనేయునికి ప్రత్యేక అభిషేకం

తిరుమల, మే 2 ప్రభాతవార్త ప్రతినిధి: శేషాచలంకొండల్లోని తిరుమల ఆకాశగంగ ప్రాంతంలో మరో దివ్యపుణ్యక్షేత్రం బాలాంజనేయస్వామికి ఈనెల 12న హనుమజ్జయంతి వేడుకలు జరగనున్నాయి. బాల ఆంజనేయస్వామి పుట్టుక ఆకాశగంగ ప్రాంతంలోనే అని చారిత్రక ఆధారాలతో, పురాణాల్లో పేర్కొనబడింది. తిరుమల తిరుపతి దేవస్థానం కూడా బాలఆంజనేయస్వామి జన్మస్థలం గుర్తించి ఆరు సంవత్సరాలుగా ఇక్కడే జయంతి ఉత్సవాలు నిర్వహిస్తోంది. 12వతేదీ మంగళవారం రోజు పలు రకాల విశేష ఉత్సవాలు, ప్రత్యేక అభిషేకాలు జరిపించనున్నారు. అంజనాద్రిలోని ఆకాశగంగ ఆలయం, జపాలి తీర్థంలోని హనుమాన్ జయంతి వేడుకలు జరగనున్నాయి. ఆకాశగంగలోని అంజనాద్రి ఆలయం, జపాలి ఆంజనేయాస్వామి ఆలయాలకు పట్టువస్త్రాలు సమర్పిస్తారు. వేదపండితులు ఆంజనేయ సహస్ర నామార్చన, మంత్రోచ్చరణల మధ్య స్వామివారికి, అంజనాదేవికి అభిషేకం నిర్వహించనున్నారు. అంజనాద్రిని టిటిడి సర్వాంగసుందరంగా ముస్తాబుచేసే పనులు మొదలుపెట్టింది. శ్రీవారి ఆలయానికి ఎదురుగా నున్న బేడి ఆంజనేయస్వామికి, కాలినడకబాటలో ఏడవ మైలు వద్ద ఉన్న ప్రసన్న ఆంజనేయస్వామికి హనుమజ్జయంతినాడు ప్రత్యేక పూజలు జరుగనున్నాయి. మొదటి ఘాట్‌రోడ్డులోని ఏడవమైలు వద్ద ఉన్న ప్రసన్న ఆంజనేయస్వామి నిలువెత్తు విగ్రహానికి 12వతేదీ సాయంత్రం 3 గంటలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను టిటిడి నిర్వహిస్తుంది. ఈ నేపథ్యంలో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు భక్తులు, స్థానికుల సౌకర్యార్థం తిరుమల నుండి ఏడో మైలుకు, తిరిగి తిరుమల చేరడానికి టిటిడి ఉచిత రవాణా సౌకర్యాన్ని కూడా కల్పిస్తుంది.

కొనుగోలు కేంద్రాల్లో అన్నదాతల పడిగాపులు

మల్లికార్జున

యాసంగిలో అన్నదాతలు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతోంది. అయితే వరి కోతలు సాగుతున్నంత వేగంగా ధాన్యం కొనుగోళ్లు కొనసాగడం లేదన్న అసంతృప్తి అన్నదాతల్లో నెలకొంది. ప్రస్తుతం రాష్ట్రంలో యాసంగి వరి, మొక్కజొన్న ధాన్యం సేకరణ కొనసాగుతోంది. ఈ ఏడాది దాదాపు 90లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకు దాదాపు 8221కు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 6వేల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ ఏడాది రబిలో తెలంగాణలో దాదాపు 53లక్షల ఎకరాలకు పైగా వరి సాగైంది. ప్రస్తుతం యాసంగి వరి కోతలు రాష్ట్ర వ్యాప్తంగా ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే దాదాపు 60శాతం వరి కోతలు పూర్తి కాగా మరో 40శాతం మేర ఈ వారం, పది రోజుల్లో పూర్తి కానున్నాయి. ఈ నేపథ్యంలో వరి ధాన్యం క్రయ, విక్రయాలు ఇటు రైతులకు, అటు వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ, పౌరసరఫరాల శాఖ అధికారులకు సవాల్‌గా మారింది. యాసంగి పంట కాలం అంటేనే ధాన్యం సేకరణను అకాల వర్షాలు వెంటాడుతుంటాయి. ఈ విషయం ప్రతి ఏటా అనుభవంలోకివస్తున్నా అన్నదాతలకు తగినన్ని టార్పలాన్ షీట్లు అందుబాటులో ఉంచడంలో పౌరసరఫరాలశాఖ విఫలమైందన్న ఆరోపణలు ఉన్నాయి. గత 2016 వరకు వ్యవసాయశాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై అన్నదాతలకు టార్పాలాన్ షీట్లను అందజేసేది. అయితే గడిచిన కొద్ది సంవత్సరాలుగా తాటి పత్రులు పంపిణీ చేయకపోవడంతో కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన, కుప్పనూర్చిన ధాన్యాన్ని అకాల వర్షాల బారి నుండి కాపాడుకోలేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అకాల వర్షాలు కురిస్తే తమ వద్ద అందుబాటులో ఉన్న తాటిపత్రులు ధాన్యాన్ని కాపడలేకపోతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే సమయంలో ఈ ఏడాది రికార్డుస్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నా కొనుగోలు కేంద్రాల్లో అన్నదాతలకు నీడ కోసం టెంట్లు, తాగునీటి వసతి తదితర కనీస సౌకర్యాలు కరువయ్యాయి. ధాన్యాన్ని నిబంధనల మేరకు 17శాతం తేమ వచ్చేవరకు ఆరబోసి, మాయిశ్చర్ వచ్చాక కుప్ప నూర్చేందుకు రైతు కుటుంబంలోని పిల్లా జల్లా అంతా కష్టపడాల్సిందే. అయితే కొనుగోలు కేంద్రాల్లో నీడ, చల్లని తాగునీరు వంటి కనీస వసతులు లేకపోవడంతో సమీపంలోని చెట్ల కిందనే రైతులు సేదదీరాల్సి వస్తోంది. ఈ

పరిస్థితుల్లో అకాల వర్షాలు, గాలివానలు వస్తే రైతుల ప్రాణాలకు ప్రమాదమన్న ఆందోళన వ్యక్తమవుతోంది. మొత్తంగా ఓవైపు ఎండల తీవ్రత, మరోవైపు అకాల వర్షాల భయం, మరో వైపు కల్లాలు దాటని వడ్లను చూస్తూ రైతులు ఆవేదనతో కుమిలిపోతున్నారు. చేతికొచ్చిన పంటను అమ్ముకోలేక వర్షాల నుంచి కాపాడుకోలేక రైతులు సతమతమవుతున్నారు. యాసంగి ధాన్యం కొనుగోళ్లకు రవాణా ఇబ్బందులు పెద్ద ప్రతిబంధకంగా మారాయి. తూకం వేసిన ధాన్యాన్ని సకాలంలో రైస్ మిల్లులకు తరలించేందుకు లారీలు అందుబాటులో లేకపోవడంతో పలు జిల్లాల్లో ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయి. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు పేరుకుపోతున్నాయి. సకాలంలో లారీలు రాకపోవడంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు పేరుకుపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో అకాల వర్షం కురిస్తే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ముంది. నిబంధనల మేరకు 17శాతం మేర తేమ వచ్చేంత వరకు ఆరబోసిన ధాన్యాన్ని రైతులు రాసిపోశారు. అందుబాటులో ఉన్న టార్పలిన్లతో తడవకుండా పట్టాలు కప్పారు. అయితే ధాన్యం రాసిని బస్తాకు 40కిలోల చొప్పున తూకంవేసి లోడింగ్ కోసం లారీల కోసం వేచి చూస్తుండడంతో ఆ ధాన్యాన్ని అకాల వర్షాల భారి నుండి కాపాడడం రైతులకు సవాల్‌గా మారింది. వర్షం బారి నుండి ధాన్యం బస్తాలన్నింటినీ రక్షించేలా కప్పి ఉంచడానికి తగినన్ని టార్పలిన్లు రైతులకు అందుబాటులో లేకుండాపోయాయి. దీంతో కొనుగోళ్లను వేగంగా చేపట్టాలని, తూకం వేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేందుకు లారీలను సమకూర్చాలని డిమాండ్ చేస్తూ పలు జిల్లాల్లో అన్నదాతలు రోడ్డెక్కి నిరసన తెలుపుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రతీ ఏడాది ధాన్యం రవాణాలో ట్రాన్స్‌పోర్ట్ సమస్య వెంటాడుతోంది. తరుగు పేరుతో రైతులు నిలువు దోపిడీకి గురవుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను మద్దతు ధరకు అమ్ముకుందామని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు వస్తే మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల అక్రమాలు అన్నదాతలకు శాపంగా మారుతున్నాయి. వడ్లలో తేమ, తాలు, రాళ్లు ఉన్నాయనే సాకుతో క్వింటాల్‌కు 3నుంచి 5 కిలోల వరకు తరుగు తీస్తున్నారు. ఒక బస్తాకు 41 కేజీల వడ్లు తూకం వేయాల్సిఉండగా, 44-45 కేజీల వరకు జోకుతుండడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతు పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి పక్షం రోజుల వరకు ఆరబెట్టి తేమ 17శాతం వరకు వచ్చాక తూకం వేసే క్రమంలో పాక్షిక నష్టం, గన్నీ బస్తాల బరువు పేరుతో అదనంగా 3నుంచి 5కిలోల మేర వడ్లను జోకుతుండడంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసంగానైనా క్వింటాల్‌కు అయిదు కేజీల వరకు తరుగు పేరిట తూకం అంటే ఎకరా ధాన్యం సాగుచేసిన రైతు 20 క్వింటాళ్లు పండించినా ఒక క్వింటా మేర తరుగు కిందనే నష్టపోతున్నాడు. అంటే ఎకరం ధాన్యం సాగు చేసిన రైతుకు క్వింటా ధాన్యం పైగా రూ.3000 వరకు తరుగు పేరిట నష్టపోతున్నాడు. ధాన్యం నాణ్యత లేదని, రంగు మారిందని సాకులు చూపిస్తూ క్వింటాల్‌కు 3కిలోల వరకు కోత పెడుతున్నారని రైతులు వాపోతున్నారు. ఒకబస్తా 41కిలోల వరకు తూకం వేయాల్సి ఉండగా నిర్వహకులు 44 కిలోలకు పైగా తూకం వేస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉంటే కొనుగోలు కేంద్రాల్లో ఆధునిక ప్యాడి క్లినర్లు అందుబాటులో లేకపోవడంతో అన్నదాతలు ప్రయివేటు ప్యాడిక్లీనర్లకు గంటకు రూ.900 నుంచి రూ.1000 దాకా చెల్లించి తూర్పార బడుతున్నారు. ఎకరా ధాన్యాన్ని తూకం పట్టాలంటే గంట సమయం పడుతోంది. దీంతో 17శాతం తేమ వచ్చేంత వరకు ఆరబోసిన ధాన్యాన్ని తూర్పార బట్టాలంటే రైతు ఎకరాకు మరో రూ.1000నుఅదనంగా భరించాల్సిందే. మరోవైపు ధాన్యం విక్రయంలో కీలకమైన తమే నిబంధనలను సంతృప్తి పరచటం రైతులకు కత్తిమీద సాములాగా మారింది. యాసంగిలో మాడు పగిలే ఎండలు, వానాకాలంలో వర్షాలను ఎదుర్కొని ధాన్యాన్ని ఆరబోయడం చాలా కష్టంతో కూడుకున్న పని. ఈ పరిస్థితిని అధిగమించేందుకు ఆధునిక ప్యాడి డ్రయర్ (వరి ఆరబోత) యంత్రాలను సమకూరుస్తామని మూడేళ్లుగా ప్రతీసీజన్‌లో ప్రభుత్వం ప్రకటిస్తున్నా అవి ఇంతవరకు అందుబాటులోకి రావడంలేదు. మరోవైపు కొనుగోళ్ల తాలూకు సుతిల్ దారం కూడా రైతులే కొనుగోలు చేయాల్సి వస్తోంది. అయిదు ఎకరాలు పండించిన రైతు సుతిల్ దారానికే రూ. 1000దాకా వెచ్చించాల్సి వస్తోంది. హామాలీ ఛార్జీలు కూడా రైతే భరించాల్సి వస్తోంది. క్వింటాకు రూ.70 నుండి రూ. 100 వరకు హామాలి ఛార్జిలు చెల్లించాల్సి రావడంతో ఎకరా ధాన్యాన్ని లారిలోకి ఎత్తేందుకు రైతు దాదాపు రూ.2వేల దాకా హమాలీ ఖర్చుల కింద చెల్లించాల్సి వస్తోంది. ●

ఇది చాలదన్నట్టు ఈ ఏడాది నుంచి ఇన్నివ్యయ ప్రయాసలకోర్చి ధాన్యాన్ని రైస్ మిల్లులకు పంపితే మిల్లర్లు కొర్రీలు పెడుతూ అన్‌లోడ్ చేసుకోవడం లేదని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు వాపోతున్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన దొడ్డు రకం వడ్ల లారీలను మిల్లులకు పంపితే వారు దించుకోవడం లేదు. దీంతో రోజుల తరబడి లారీలు అక్కడే ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. అయితే తాము విధించిన షరతు లకు అంగీకరిస్తేనే దొడ్డు ధాన్యాన్ని అన్‌లోడ్ చేసుకుంటామని కండిషన్ పెడుతున్న మిల్లర్లు తాలు పేరిట, మట్టి పెళ్లల పేరుతో అన్‌లోడ్ చేసుకోకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. పెద్దఎత్తున కోతలు విధిస్తూ రైతులను నిలువునా ముంచుతున్నారు. మిల్లర్ల చేతు లెత్తేయడం, అధికారులు స్పందించక పోవడం, లారీ కాంట్రాక్టర్లు సైతం ముందుకు రాకపోవడం తదితర సమస్యలతో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు, అన్నదాతలకు తల నొప్పిగా మారింది. ఇక మక్క రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. యాసంగిలో కష్టపడి పండించిన పంటను కొనుగోలు చేసేవారు కరువయ్యారు. ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో పీఏసీఎస్‌ల ద్వారా కొనుగోళ్లు ప్రారంభించింది. మద్దతు ధర క్వింటాలుకు రూ.2400 ప్రకటించినా పిఎసిఎస్ నిర్వాహకులు గన్నీ సంచులు ఇవ్వకపోవడం, సకాలంలో తూకం వేయకపోవడం, లోడింగ్ కాక రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే పడిగాపులుగాయాల్సి వస్తోంది. మాడు పగులగొడుతున్న 46 డిగ్రీల మండుటెండలో మక్క రాశుల వద్ద రైతులు పడిగాపులు గాయాల్సి రావడం గమనార్హం. ఈ పరిస్థితుల్లో ప్రత్యేక చొరవ తీసుకుని వరి, మక్కల కొనుగోళ్ల వేగంగా కొనసాగేలా వ్యవసాయ, మార్కెటింగ్, పౌరసరఫరాలశాఖ అధికారులను పురమాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రైతులు కోరుతున్నారు.

24 గంటల్లో..

పశ్చిమ బెంగాల్

ఎ.వి.వి ప్రసాద్

జడివాన వెలిసింది.. ఉత్కంఠ పతాకస్థాయికి చేరింది. ఆరోపణలు, ప్రత్యారోపణలు శ్రుతిమించినపుడు తీవ్రస్థాయి నిందలతో ఉద్రిక్త స్థితికి చేరిన ప్రచారం, ఆ తర్వాత అదే ఉద్రిక్త పరిస్థితిమధ్య జరిగిన పోలింగ్ ముగిసి ఇప్పుడు రాజకీయ నాయకుల జాతకాలు తేలే సమయం ఆసన్నమైంది. ఎవరికి వారే గెలుపు ధీమాతో కనిపిస్తున్నారు. కానీ గెలుపనేది ఒక్కరికే గనుక కొందరు ముందే డీలాపడుతున్నారు. నరాలుతెగే ఉత్కంఠ మరి కొన్ని గంటలే. కొందరి ఆశలపై నీళ్ల చల్లుతూ, బెంగాల్ తుది విడత పోలింగ్ గత బుధవారం ముగియగానే వెలువడిన ఎగ్జిట్ పోల్స్ బెట్టింగ్ జోరును మరింత పెంచాయి. ఎవరు గెలుస్తారనేది ఎవరూ కచ్చితంగా చెప్పలేకపోయినా, ఎవరి అంచనాలను వారు ప్రకటిస్తూనే ఉంటారు. ఎగ్జిట్ పోల్స్‌లో శాస్త్రీయత ఎంత అనే సందేహం అలా ఉంచితే, వాటి కోసం అందరూ ఎంతో ఆసక్తితో ఎదురు చూస్తూనే ఉంటారు. దాదాపు మూడున్నర దశాబ్దాల నుంచి, పోలింగ్ ముగియగానే ఎగ్జిట్ పోల్స్ అంచనాలను మనం చూస్తూనే ఉన్నాం. మొదట అధికార స్థాయిలో ప్రకటించిన ఎగ్జిట్ పోల్స్‌పట్ల మీడియాలో ఉత్సుకత పెరగడంతో, తర్వాత మీడియాకు చెందిన అనేక సంస్థలు ఈ ఎగ్జిట్ పోల్స్ నిర్వహించడం మొదలు పెట్టాయి. 1996 లోక్‌సభ ఎన్నికల సమయంలో దూరదర్శన్, సెంటర్ ఫర్ ది స్టడీస్ ఆఫ్ డెవలపింగ్ సొసైటీస్ కలిసి ఎగ్జిట్ పోల్స్ ప్రకటించడంతో అప్పటినుంచి వాటికి విశేషాదరణ మొదలయింది. నిజానికి 1957లోక్ సభఎన్నికల సమయంలోనే ఎగ్జిట్‌పోల్స్ శాస్త్రీయ పద్ధతిలో జరిపినా అప్పట్లో వాటిని ఎవరూ ఎక్కువ పట్టించుకోలేదు. తర్వాత రాజకీయాలను వ్యాపారంగా భావించేవారు వారి భవిష్యత్తును అంచనా వేసే నిపుణులు కూడా ఎక్కువై రకరకాల సర్వేల పేరుతో జోస్యాలు చెబుతున్నారు. ఈఅంచనాలు ఒక్కోసారి నిజమైతే, కొన్నిసార్లు తారుమారవుతూంటాయి. 2004 ఎన్నికల్లో ఎన్డీయేఅధికారంలోకి వస్తుందని మెజారిటీ సర్వేలు చెప్పగా, ఆ అంచనాలు తారుమారు చేస్తూ యుపిఎ అధికారం లోకి వచ్చింది. తర్వాత 2009లో యుపిఎకు స్వల్ప మెజారిటీ వస్తుందని ఎగ్జిట్‌పోల్స్ చెప్పగా, ఆ అంచనాలకు దగ్గరగా యుపిఎకు స్పష్టమైన మెజారిటీ లభించింది. ఇలా కొన్ని సందర్భాల్లో అంచనాలు సరిగానే సాగుతూంటాయి. అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బెంగాల్‌లో తీవ్ర పోటీ మధ్య బిజెపికి స్వల్ప ఆధిక్యత లభించవచ్చని మెజారిటీ సర్వేలు అంచనా వేశాయి. అయితే తృణమూల్ కాంగ్రెస్ వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చింది. ఇక 2024 లోక్‌సభ ఎన్నికలు చూస్తే దాదాపు అన్ని ప్రధాన సర్వేలు ఎన్డీయేకు 350 నుంచి 400 సీట్లు లభిస్తాయనీ, ఇండియా కూటమికి 120 170 సీట్లు రాగలవనీ అంచనా వేశాయి. అయితే అసలు ఫలితాలు ఆ అంచనాలకు దగ్గరగానే వచ్చి ఎన్డీయే గెలిచినా, ఎగ్జిట్ పోల్స్‌లో చెప్పినంత భారీ మెజార్టీ రాకపోవడం గమనించవలసిన అంశం. ప్రభుత్వం ఏ కూటమిదో సర్వేలు చెప్పాయి కానీ సీట్ల సంఖ్యలో వ్యత్యాసం ఎక్కువే కనిపించింది. ఆ ఎన్ని కల్లో ఎన్డీయేకు 293 సీట్లు రాగా, ఇండియా కూటమికి 234 సీట్లు లభించాయి. అంటే ఎగ్జిట్ పోల్స్‌అంచనాలకు భిన్నంగా సీట్ల సంఖ్యలు కని పించాయి. తాజాగా ఐదు అసెంబ్లీలకు జరిగిన ఎన్నికలపై భారీ అంచనాలే ప్రకటించడం గమనించవలసిన మరో అంశం. ఐదు పోలింగ్‌లలోను, బెంగాల్‌లో అత్యధికంగా దాదాపు 93శాతం ఓట్లు నమోదవడంతో ఈసారి అక్కడ ఫలితాల అంకెలు మారుతాయని సర్వేసంస్థలు చెబుతున్నాయి. పశ్చిమ బెంగాల్ లో ఈసారి 'కమలం' విరబూయవచ్చని మెజారిటీ ఎగ్జిట్‌పోల్స్ చెబుతున్నాయి.అసోంలో అధికారం మళ్లీ బిజెపికే లభించవచ్చనీ, తమిళనాట స్టాలిన్ వరుసగా రెండోసారి అధికారంలోకి రావచ్చనీ సర్వేలు పేర్కొంటున్నాయి. అయితే కేరళలో అధికారం ఎల్డీఎఫ్ నుంచి యుడిఎఫ్‌కు మారే సూచనలున్నాయి. పుదుచ్చేరిలోను బిజెపి కూటమికే అధికారం లభించవచ్చని అంచనా. అంటే తమిళనాడు అసోంలో అధికార పార్టీల స్థానం పదిలంకాగా, బెంగాల్, కేరళలో విపక్షాలు విజయం సాధించగలవని తెలుస్తోంది. పుదుచ్చేరిలో తిరిగి ఎన్డీయే కూటమికే అధికారం లభిస్తుందని మెజారిటీ సర్వేలు సూచిస్తున్నాయి. బెంగాల్‌కు సంబంధించి ఐదు ప్రధాన సర్వే సంస్థలు బిజెపి వైపు మొగ్గుచూపుతూ 145175 సీట్లు రావచ్చని జోస్యం చెబుతుండడంతో ఆ పార్టీ నాయకులు ముందస్తు సంబరాలు కూడా జరుపుకొంటున్నారు. రెండుసంస్థలు మాత్రమే మమత నాయకత్వంలోని టిఎంసి పట్ల మొగ్గు చూపాయి. తమిళ నాడుకు సంబంధించి అన్ని ప్రధాన సంస్థలు డిఎంకె వైపే మొగ్గు చూపడం గమనించవలసిన మరో అంశం. రెండోస్థానంలో అన్నాడిఎంకె కూటమి, మూడోస్థానంలో విజయ్ నాయకత్వంలోని టివికె రావచ్చని అంచనా వేస్తున్నాయి. హంగ్ ఏర్పడవచ్చనీ, ఆ పరిస్థితిలో విజయ్ పార్టీ కీలకపాత్ర పోషించవచ్చనీ అంటున్నాయి. యాక్సిస్ మై ఇండియా అనే సంస్థ విజయ్ పార్టీకి 98120 సీట్లు అంచనా వేయడంతో ఆయన అభిమానులు కూడా ముందస్తు సంబురాలు జరుపుకొంటున్నారు. బెంగాల్‌కు సంబంధించి 4వ తేదీన ఫలితాలు వెలువడగానే అందరికీ తాము స్వీట్లు పంచుతామని ప్రధాని మోడీ స్వయంగా ప్రకటించడంతో, సర్వే సంస్థల అంచనాలు కూడా దానికి దగ్గరగా ఉండడంతో బెంగాల్‌లో లెక్కలు మారవచ్చనే పరిశీలకులు భావిస్తున్నారు. కేరళలో సిఎం పినరై విజయన్ కూడా ఇదే తరహా ఆశాభావంతో ఉన్నా, సర్వే సంస్థలు యుడిఎఫ్‌కు అనుకూలం గా అంచనాలను ప్రకటించాయి. కేరళలో అధికారం యుడిఎఫ్‌కు లభిస్తే కాంగ్రెస్‌కు కొంత ఊరట లభించినట్లవుతుంది. ఏది ఏమైనా తీవ్రస్థాయికి చేరిన ఉత్కంఠకు మరికొన్ని గంటల్లోనే తెర పడబోతోంది. ●

ఓటింగ్ మిషన్

నోబెల్ 'శాంతి'కి గృహనిర్బంధం!

మయన్మార్

గన్ని మోహన్

ప్రజాస్వామిక ప్రపంచంలో ఆమె ఒక హక్కుల నేత. తమ దేశ ప్రజలు అణిచివేతకు గురికాకూడదన్న తపన ఆమెలో నరనరానా పేరుకుని ఉండేది. సైనిక ప్రభుత్వం ఎన్నోసార్లు అణిచివేతకు గురిచేయాలని ఉక్కుపాదం వేయాలని విశ్వప్రయత్నాలు చేసినా ఆమె శాంతియుత దీక్ష ఆపలేదు. ఫలితంగా ఆమె గృహనిర్బంధంలో కూడా ఉన్నారు. ఆమె మరెవ్వరోకాదు ఒకప్పటి బర్మా నేటి మైన్మార్ దేశంలోని హక్కులనేత ఆంగ్‌సాంగ్ సూక్యీ. 33 ఏళ్ల జైలు శిక్షను పలుదఫాలుగా తగ్గిస్తూ చివరకు ఆమెను గృహనిర్బంధంలో ఉంచాలని సైనిక ప్రభుత్వం నిర్ణయించింది. అయినా కూడా ఆమె బతికి ఉన్నారోలేదోనన్న అనుమానం స్వయంగా ఆయన కుటుంబమే వ్యక్తంచేస్తున్నారు. ఆమెను చివరిసారిగాచూసింది 2021లోనేనని ఇప్పటికీ ఆమె బతికి ఉన్నట్లు ప్రభుత్వం స్వయంగా చూపించాల్సిన అవసరం ఉందని, అప్పటినుంచి నేటివరకూ తమను తమ తల్లిని కలిసేందుకు కూడా మైన్మార్ జుంటా అనుమతించలేదంటూ ఆమె కుమారుడు కిమ్ ఆరిస్ చెప్పుకొచ్చారు. ప్రస్తుతం 80వ పడిలో ఉన్న ఆమె ఎదుట ఇద్దరు మిలిటరీ దుస్తుల్లో కూర్చుని ఉన్నఫోటోను మాత్రమే సర్కారు విడుదల చేసింది. అయితే ప్రపంచ వ్యాప్తంగా తనపై వస్తున్న ఒత్తిళ్లను తగ్గించుకునే యోచనతోనే మిన్ ఆంగ్ హ్లాయింగ్ ఆంగ్‌సాంగ్ సూకీని 33 ఏళ్ల జైలుశిక్షను కుదించి గృహనిర్బంధానికి మార్చినట్లు తెలుస్తోంది. అయితే ఆమెను నిజంగా గృహ నిర్బంధానికి తరలించారా లేదా అన్నది ఇప్పటికీ నిర్ధారణ కాలేదు. సరికదా ఆమె న్యాయవాదులకు కూడా సమాచారం లేదు. 2021లో వివిధ ఆరోపణలపై ఆమెను అదుపులోకి తీసుకున్న సైనిక ప్రభుత్వం ఆమెను అధికార దుర్వినియోగం, దేశద్రోహం వంటి అభియోగాలపై జైలుపాలు చేసింది. అప్పటి నుంచి ఆమె బాహ్య ప్రపంచానికి కనిపించిన సందర్భాలు లేవు. గతంలో 2021మే 24వ తేదీ మాత్రం ఆమెను కోర్టులో ఉన్నట్లుగా ఉన్న ఒక ఫోటో మాత్రం ప్రపంచానికి విడుదల చేసారు. ఇందులో భాగంగానే ఈ ఏడాది 1519 మంది క్షమాభిక్షను ప్రసాదించడం మైన్మార్‌లో పరిపాటిగా వస్తోంది. ఇపుడు సూక్యీకి ప్రసాదించడంలో ప్రత్యేకత ఏమీ లేదు. సుదీర్ఘ కాలంగా శిక్ష అమలులో ఉన్నందున ఆమెకు సైతం ఇతర తోటి ఖైదీల తరహాలోనే శిక్షను తగ్గించినట్లు తెలుస్తోంది. అంతకు రెండువారాల ముందే సూక్యీ ప్రభుత్వంలో అధ్యక్షుడుగా పని చేసిన విన్ మ్యింట్‌కు క్షమాభిక్ష ప్రసాదించి ఆయనను విడుదల చేసారు. మిలిటరీ గ్రిప్‌లో ఉన్నమైన్మార్‌లో గతనెల 10వ తేదీ జరిగిన ఎన్నికల్లో తిరిగి మిన్ ఆంగ్ హ్లాయింగ్ అధ్యక్షునిగా ఎన్నికయి పాలన బాధ్యతలు స్వీకరించారు. పూర్తి నిర్బంధం మధ్య జరిగిన ఈ ఎన్నికల విజయాన్ని అంతర్జాతీయ సమాజం గుర్తించకపోయినా హ్లాయింగ్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. సామాజిక సమతుల్యత కోసం తమ ప్రభుత్వం రాజకీయ ఖైదీలకు క్షమాభిక్షలు ప్రవేశపెడుతుందని న్యాయం, శాంతి కార్యాచరణలు అమలుకు వస్తాయని అన్నారు. అందులో భాగంగానే సూక్యీ జైలుశిక్షను కాస్తా గృహనిర్బంధానికి మార్చినట్లు తెలుస్తోంది. మైన్మార్ రాజధానిలో ఉన్న కేంద్ర కారాగారం నాయ్‌పైథా నగరంలోని జైలు నుంచి ఆమెను గృహనిర్బంధానికి తరలించినట్లుగా చెపుతున్నారే కానీ ఎక్కడా ఆమె బయటకు కనిపించిన దాఖలాలులేవు. 2022లో అనేక నేరాలు ఆమెపై నమోదుచేసిన తర్వాత ఆమెను 33 ఏళ్లపాటు జైలు శిక్ష విధిస్తూ మిలిటరీ ప్రభుత్వం నిర్ణయించింది. ఆమెను ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన పదవుల నుంచి తొలగించి మొత్తం ప్రభుత్వాన్నే మిన్ ఆంగ్ హ్లాయింగ్ తిరుగుబాటుతో స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఆమెకిచ్చిన మినహాయింపుతో ఆమె జైలుశిక్ష గణనీయంగా తగ్గింది. మరో 13 ఏళ్లపాటు ఆమె శిక్షాకాలం గృహనిర్బంధంలోనే కొనసాగుతుంది. అయితే ప్రభుత్వ పరంగా ప్రకటన వచ్చినా ఆమె ఎక్కడా బయటకు కనిపించలేదు. సైనిక ప్రభుత్వం అనుమతించలేదు. ఆమె ఆరోగ్యం క్షీణించిందని, లోబీపీ, మందకొడతనం, గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న సూక్యీకి సరైన వైద్యం కూడా అందడం లేదని ఆమె తరపు న్యాయవాదులతోపాటు, ఆమె కుటుంబసభ్యులు స్వయంగా ఆమె తనయుడు సైతం ఆరోపించారు. ప్రస్తుతం లండన్‌లో ఉంటున్న ఆమె చిన్న కుమారుడు కిమ్ ఆరిస్ సైతం ఇదే అభిప్రాయం వ్యక్తం చేసారు. తమను ఇప్పటి వరకూ కలుసుకోనీయని సైనిక ప్రభుత్వం ఆమెకు సరైన వైద్యసాయం అందించడంలేదన్నది వాస్తవమే. జైలులో ఉన్న పరిస్థితులను బట్టి చూస్తుంటే ఆమె ఆరోగ్యం పూర్తిగా క్షీణించిందనే ఆందోళన అటు మైన్మార్ ప్రజల్లోను, ప్రజాస్వామ్యవాదుల్లోను వ్యక్తం అయింది. సాక్షాత్తూ ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గ్యుటరెస్ సైతం సూక్యీ ఆరోగ్యంపట్ల ఆందోళన వ్యక్తం చేసారు. సైనిక ప్రభుత్వం పగ్గాలు చేపట్టినప్పటి నుంచి న్యాయసాయం, కుటుంబ సభ్యులు కూడా కలుసుకోకుండా కఠిన ఆంక్షలు అమలు చేసారు. మైన్మార్ స్వాతంత్ర్యం కోసం పోరాడిన హీరో జనరల్ ఆంగ్‌సాన్ కుమార్తె అయిన సూక్యీ 1989 నుంచి 2010 వరకూ కూడా గృహనిర్బంధంలో కొనసాగారు. అహింసా మార్గంలో ఆందోళన నిర్వహించిన ఆమె చేసిన కృషికిగాను 1991లో ఆమెకు నోబెల్ పురస్కారం కూడా వరించింది. ఈ దశలో సూక్యీ జైలుశిక్షను గృహనిర్బంధానికి మార్పు చేయటాన్ని ఇప్పుడు ఆమె కుటుంబ సభ్యులు కూడా నమ్మలేకపోతున్నారు. ఎందుకంటే 2021నుంచి ఇప్పటివరకూ ఆమె బాహ్య ప్రపంచానికి కనిపించకుండా సైనిక సర్కారు చర్యలు తీసుకోవడమే. ఇప్పుడు ఆమె బతికి ఉన్నారని నిరూపించడానికి ఆమెను బాహ్య ప్రపంచానికి చూపించాల్సిన బాధ్యత కూడా మిన్ ఆంగ్ హ్లాయింగ్ సర్కారుపైనే ఉంది. ●

ఆంగ్‌సాంగ్‌సూక్యీ

కూలుతున్న భారతీయ అమెరికన్ల కలల సౌధం

డా. కావలి చెన్నయ్య

కష్టాల కన్నీళ్లను వేటితో కొలుస్తారో తెలియదు కానీ కొలమానముంటే అందరికంటే ఎక్కువ కష్టాల కన్నీళ్లు అమెరికాలోని భారతీయులకే. భారతీయుల అమెరికా ప్రయాణాన్ని పరిశీలించినట్లయితే,1635లో మన దేశం నుండి జేమ్స్ టౌన్, వర్జినియా, అమెరికాకు మొదట వలస పోయిన వ్యక్తి 'టామ్' (హెడ్ రైట్) అని నమోదు చేయబడింది. 1680లో భారత సంతతి వ్యక్తి పీటర్, ఐరిష్ మహిళలకు జన్మించిన మేరీ ఫిషర్ స్థిరనివాసం పొందినట్లు తెలుస్తుంది. 1790లో మద్రాస్‌కు చెందిన థామస్ మసాచూసెట్స్‌ను దర్శించాడట.1910లో బొంబాయికి చెందిన బికాజి ఫ్రామ్జి బల్సారా అనే పార్శి తొలి సహజ పౌరసత్వం పొందిన భారతీయుడు. 17 ,18వ శతాబ్దాలలో చాలా మంది భారతీయులు నావికులుగా, బ్రిటిష్ అధికారులకి సేవకులుగా పనిచేసినప్పటికీ అధికారికంగా నమోదు చేయబడలేదు. మన దేశస్తులు ముఖ్యంగా వ్యక్తిగత స్వేచ్ఛ, అవినీతి రహిత సమాజం, మెరుగైన ఆర్థిక అవకాశాలు, ఉత్తమమైన జీవన ప్రమాణాలు, అధిక జీతాలు, ఉన్నత విద్య, టెక్నాలజీ,పరిశోధనలకు సంబంధించిన ఉన్నతమైన ప్రమాణాలు ఉన్న అమెరికా సంస్థలలో పని చేయడానికి వలస వెళుతున్నారు. అమెరికన్ డ్రీమ్, వృత్తిపరమైన నైపుణ్యాభివృద్ధి సాధించాలనే తపనతో, భారత్ లో ఉన్న విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలలో ఉన్న అధిక పోటీ నుండి తప్పించుకొని, ఉత్తమ నైపుణ్యం కలిగిన ఐటీ, ఆరోగ్య సంరక్షణ, కార్మిక నిపుణులు విజయవంతమైన భవిష్యత్తును నిర్మించుకునేందుకు హెచ్1బి వీసాలను పయోగించుకొంటున్నారు. చదువు విషయానికొచ్చినప్పుడు భారతీయ విద్యార్థులు అమెరికా అగ్రశ్రేణి విశ్వవిద్యాలయంలో చదవాలని కోరికతో ఖర్చుకు వెనుదీయకుండా అష్ట కష్టాలు పడైనా సరే అమెరికా వెళ్లాలని ప్రయత్నాలు చేస్తూ కొందరు సఫలమైతే కొందరు విఫలమవుతున్నారు.అమెరికా వెళ్లి స్థిరపడిన భారతీయులు మన దేశంలోని వారి వారి కుటుంబాలకు చేయూతనిస్తూ, అమెరికా వెళ్లడానికి ప్రయత్నిస్తున్న మనవారికి సహాయ సహకారాలు అందిస్తూన్నారు. కష్ట నష్టాలను భరించి అమెరికా వెళ్లి అక్కడి స్థానికులచే అవమానానికి గురైనప్పటికీ కష్టపడి కర్తవ్యపతంగా పనిచేస్తూ సముచిత స్థానాన్ని సంపాదించుకుంటు అమెరికాలో పారిశ్రామికవేత్తలుగా, వ్యవస్థాపకులుగా అత్యంత విజయవంతమైన వలస సమూహాలలో ముఖ్యమైనదిగా ఉంటూ ప్రధానంగా టెక్నాలజీ ఫైనాన్స్,తయారీ రంగాలకు నాయకత్వం వహిస్తున్నారు. 16 ఫార్చున్500 కంపెనీలకు భారతీయ సీఈఓలు నాయకత్వం వహిస్తున్నారు. 72 యూనికార్న్ కంపెనీలకు భారతీయులు నేతృత్వం వహిస్తున్నారు. భారతీయ సంతతి కుటుంబాల సగటు ఆదాయం అత్యధికం 119000 అమెరికా డాలర్లు. రతన్ టాటా సహాయ సహకారాలతో శ్రీకాంత్ బోల్ల స్థాపించిన 'బోలాంట్ ఇండస్ట్రీ' పర్యావరణ అనుకూల ఉత్పత్తులను తయారుచేస్తుంది. షలబ్ కుమార్ వంటి వారు రాజకీయ, వ్యాపారాల రెండింటిలో ప్రావీణ్యమున్నది. 2026 నాటికి అమెరికాలో 54 లక్షల (అమెరికాలో జన్మించిన వలస వచ్చిన)కు పైగా భారత సంతతి ప్రజలు నివసిస్తున్నారు. ఇందులో భారతీయ సంతతి వలసదారులు 32 లక్షలకు పైగా,అమెరికా జనాభాలో 1.5 శాతం.సంఖ్యా, ఆర్థిక పరంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆసియా సమూహాలలో మనమొకరం. కాలిఫోర్నియా, టెక్సాస్, న్యూజెర్సీ, న్యూయార్క్‌లలో భారత సంతతి ప్రజలెక్కువ. అమెరికాలో 10 శాతం భారతీయ వైద్యులే పనిచేస్తున్నారు. భారత సంతతికి చెందిన 11 శాతంయూనికార్న్ కంపెనీలకు భారతీ సంతతివారే వ్యవస్థాపకులు. అమెరికాలో మన వాళ్లు ఎంతగా రాణించినప్పటికీ వారు ఎన్నెన్నో సవాల్లెదుర్కొంటున్నారు. కార్నెగి నిర్వహించిన సర్వేలో అమెరికా వదలాలని అక్కడి భారత సంతతిలోని 40శాతం మంది కోరుకుంటున్నట్లు వెల్లడించింది. ఒకప్పుడు అమెరికాలో ఉద్యోగం సంపాదించడం, స్థిర నివాసం ఏర్పరచుకోవడం



భారతీయుల కల. కానీ ప్రస్తుతం ఆ కల నెమ్మదిగా చెదిరిపోతుంది. అగ్రరాజ్యంలో ఇక ఉండలేమని భారతీయ సంతతి వారి మనోవేదన, అక్కడి పరిస్థితులతో రోజురోజుకు వారిలో ఆందోళన, భయం పెరిగి, మేము తిరిగి భారత్‌కు వెళ్ళిపోవాలనుకుంటున్నారు. అక్కడి రాజకీయ, ఆర్థిక, సామాజిక పరిస్థితులే దీనికి కారణమని భావిస్తున్నారు. యుగవ్, కార్నెగి ఎండోమెంట్స్ సంస్థ 1000 మంది భారతీయులను సర్వేచేసి అభిప్రాయం సేకరించగా40శాతం భారతీయ అమెరికన్లు మళ్లీ మేము భారత్ వెళ్లిపోతామని వెల్లడించగా,14 శాతం మంది వెళ్లిపోవాలని తరచుగా ఆలోచిస్తున్నామని, 28 శాతం మంది అప్పుడప్పుడు అలా అనిపిస్తుందని చెప్పారు. ప్రస్తుతం అమెరికాలో జరుగుతున్న రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వ విధానాలపై 58 శాతం మంది తీవ్ర అసంతృప్తి వెలబుచ్చారు. పెరిగిన జీవన వ్యయాన్ని భరించలేకపోతున్నామని 54 శాతంమంది వెల్లడించారు. రోజురోజుకు వ్యక్తిగత భద్రత కష్టంగాఉందని 41శాతం మంది చెప్పారు. మొదటిసారి ట్రంప్ అధ్యక్షుడైనప్పుడు భారత పక్షపాతిగా భావించారు కానీ 2వసారి అధ్యక్షుడయ్యాక ఆర్థిక వ్యవస్థ నిర్వహణ, వలస విధానాలు, అంతర్జాతీయ సంబంధాల్లో ప్రభుత్వ నిర్ణయాలు తమకు నచ్చడం లేదని 71 శాతం మంది ప్రకటించారు. ట్రంప్ జాత్యహంకార మాటలు మాట్లాడుతూ, అమెరికన్స్ ఫస్ట్ అంటు, మేక్ అమెరికా గ్రేట్ అగైన్(అమెరికాను మళ్ళీ గొప్పగా చేయండి) అని రకరకాలుగా ప్రకటనలు చేస్తూ అమెరికన్లనే కాకుండా అమెరికాలో స్థిరపడిన, పనిచేస్తున్న, చదువుకుంటున్న విదేశీయులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. ట్రంపుకు అమెరికా ప్రజల్లో 38శాతంగా ఉన్న ఆదరణ 30కి పడిపోయిందని విశ్లేషకులు చెప్పగా, రాయిటర్స్ ఇప్సోస్35 , ఏపీఎన్ఓఆర్సి సెంటర్ ఫర్ పబ్లిక్ అఫైర్స్ రీసెర్చ్35 , స్టైంత్ ఇన్ నంబర్స్ వెరా సైట్33 వరకు క్రమంగా ప్రజల మద్దతు తగ్గిపోయిందని ఈ సంస్థలు విడివిడిగా నిర్వహించిన సర్వేలలో తెలిపాయి.ఇరాన్‌తో యుద్ధం, పడిపోతున్న ఆర్థిక వ్యవస్థల నిర్వహణ, వలసలు వంటి విషయాలలో ట్రంప్‌తీసుకుంటున్న నిర్ణయాలకుప్రజామోదము లేదని పైన పేర్కొన్న 3సంస్థలు తెలిపాయి. ముఖ్యంగా ఆర్థిక విషయాలలో అమెరికన్లకు అసంతృప్తి అధికంగా ఉన్నట్లున్నది. అమెరికా ఆర్థిక వ్యవస్థ దారుణంగా ఉందని ఈ వారం ప్రారంభంలో తాను నిర్వహించిన సర్వేలో పాల్గొన్న 70 శాతం మంది ప్రజలు తెలిపినట్లు ఏపీ ఎన్నోఆర్ సి సంస్థ వెల్లడించింది. దేశం సరైన పంతాలో సాగడం లేదని 72 శాతంమంది అభిప్రాయపడినట్లు తెలియజేసింది. ఆర్థిక వ్యవహారాల నిర్వహణలో మార్చి నెలలో ట్రంప్ కున్న ప్రజాదరణ 38శాతం కానీ ఏప్రిల్ వచ్చేసరికి అది కాస్త 30శాతంపడిపోయింది. జీవనవ్యయం విషయంలో కేవలం 23శాతం మంది మాత్రమే ట్రంప్‌కు అనుకూలం, 76 శాతం మంది ట్రంప్ విధానాలను వ్యతిరేకిస్తున్నారు. వీటికి తోడు ఈ మధ్యనే జార్జియా, ఫ్లోరిడా రాష్ట్రాలలో కార్చిచ్చు కమ్మేసింది. భారత్ నుండి అమెరికా వెల్లే వారిని అన్ని మాఫియా గ్యాంగ్‌స్టర్ల కంటే ఎక్కువ నష్టంచేసి, మనల్ని ద్వితీయ శ్రేణిపౌరులుగా చేసి దోచుకొని అమెరికాకు నష్టం కలిగిస్తున్న 'గ్యాంగ్ స్టర్స్ విత్ లాప్టాప్' అని, మైకేల్ శావెజ్ అనే రాజకీయ విశ్లేషకుడు చేసిన పాడ్‌కాస్ట్‌ను ట్రంప్ సొంత సామాజిక మాధ్యమమైన ట్రూత్ సోషల్‌లో రీపోస్ట్ చేశాడు. దాదాపు 10నిమిషాల నిడివిగల వీడియోలో జాత్యహంకారపూరిత వ్యాఖ్యలు చేశాడు. మన జెండాను కాలరాశారు. చైనా/ఇండియా నుండి తమ పిల్లలు అమెరికాలో పుట్టేలా 9నెలల గర్భంతో ఉన్న వారిని క్కడికి తీసుకొస్తున్నారు. ఫలితంగా ఇక్కడ పుట్టి అమెరికా జాతీయ పౌరులైపోతున్నారు.ఇక్కడ పుట్టిన బేబీకి చట్టబద్ధంగాపొందే పౌరసత్వాన్ని ఆధారంగా చేసుకుని తమ మొత్తం కుటుంబాన్ని భారత్/చైనా నుండో,భూగోళంపైనున్న మరోనరకప్రాయ దేశం నుండి ఇక్కడికి తెస్తారు. అందుకే 'అమెరికా బర్త్ రైట్ సిటిజన్షిప్' (జన్మతః పౌరసత్వచట్టం)లో మార్పు చేయాలని, ఈ అంశాన్ని కోర్టుకు వదిలేయకుండా జాతీయ స్థాయిలో రెఫరండం(ప్రజాభిప్రాయ సేకరణ) చేయాలని, ఇంటర్నెట్ టీవీ మొబైల్ ఫోన్ విమానాలు లేనప్పుడు ఆ పరిస్థితుల కనుగుణంగా రాసిన అమెరికా రాజ్యాంగాన్ని సవరించాలని పేర్కొన్నాడు.ఎంతో కష్టపడి ఎన్నోకలలతో అమెరికా వెళ్ళిన భారతీయుల మేధావుల విజ్ఞానాన్ని మన దేశాభివృద్ధికి ఉపయోగించుకునేటట్లు అవకాశాలు కల్పించాలి. ●

గుంటూరు వార్త

9.869 కిలలో గంజాయి పట్టివేత

6గురు నిందితుల అరెస్టు

పిడుగురాళ్ల, మే 2, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా తీసుకొని గంజాయి నియంత్రణ చర్యల్లో భాగంగా విశ్వసనీయ సమాచారం మేరకు పిడుగురాళ్ల పట్టణ శివారు

డ్రైవర్స్ కాలనీలో ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా వారి 9 కిలోల 869 గ్రాముల గంజాయిని గుర్తించి వారిని అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ మహేశ్వరరావు తెలిపారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్లో ఆయన విలేకరులతో మాట్లాడారు. గంజాయి నిందితుల్లో దాచేపల్లి మండలం తంగెడకు చెందిన గుంజి రామాంజనేయులు గతంలో ఎన్నికల సమయంలో కూడా అల్లర్లకు పాల్పడ్డాడని, అతనిపై రౌడీషీటు ఉందని చెప్పారు. అతనితోపాటు దేవల లక్ష్మీనారాయణ, హనుమరాజు, భాగం పిచ్చయ్య, కొమెర శివాజీ, సన్నాయి కుమారస్వామి ఉన్నట్లు తెలిపారు. రామాంజనేయులు ఒరిస్సా రాష్ట్రంలోని సరిహద్దులో ఉన్న సీలేరులో రూ.5 వేల చొప్పున గంజాయి కొనుగోలు చేసి పిడుగురాళ్ల, దాచేపల్లి పరిసర ప్రాంతాల్లో చిన్న ప్యాకెట్లుగా అమ్ముతున్నట్లు చెప్పారు. గంజాయి, మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్తుకు, సమాజానికి తీవ్ర ప్రమాదం అన్నారు. మాదక ద్రవ్యాలపై సమాచారం తెలిస్తే తమకు తెలియజేయాలని, మాదక ద్రవ్యాల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.

రూ.20 లక్షల విలువైన రెండు టన్నుల రంగురాళ్లు స్వాధీనం

పిడుగురాళ్ల, మే 2 ప్రభాతవార్త : దాచేపల్లి పట్టణంలోని మాదినపాడులో అక్రమంగా నిల్వ ఉంచిన రంగురాళ్లను స్పెషల్ స్క్వాడ్ అధికారులు రైడ్ చేసి స్వాధీనం చేసుకున్నారు. మాదినపాడు గ్రామంలోని బైపాస్ రోడ్డులో ఉన్న గూడెంలో రూ.20 లక్షల విలువైన రెండు టన్నుల రంగురాళ్లను నిల్వ ఉంచినట్లు

స్పెషల్ స్క్వాడ్ అధికారులకు సమాచారం రావడంతో శుక్రవారం రాత్రి దాడి చేసి స్వాధీనం చేసుకున్నారు. 30 బస్తాల్లో ఉన్న రెండు టన్నుల రంగురాళ్ల విలువ రూ.20 లక్షల పైగానే ఉంటుందని అధికారులు తెలిపారు. రంగురాళ్లను గుంటూరుకు తరలిస్తున్నట్లు వారు చెప్పారు.

భార్గవికు ఘన సన్మానం

పొన్నూరు మే 2 ప్రభాతవార్త : ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన పదో తరగతి పరీక్షా ఫలితాలలో జిల్లా ద్వితీయ స్థానం సాధించిన తోట చిన్న మధురిమ భార్గవి ని జిల్లా కలెక్టర్ సీఎం సాయి కాంత్ వర్మ సత్కరించారు. పొన్నూరు మండలం, వెల్లలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో

తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలలో తోట చిన్నయు మధురిమ భార్గవి 592 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానాన్ని పొందారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సీఎం సాయి కాంత్ వర్మ, జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీం భాషా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ధూపం రాజు, కొల్లి విజయభాస్కర్, విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సీఎం కీ.శే నాదెండ్ల సంస్మరణలో పాల్గొన్న

కూటమి నాయకులు

తెనాలి మే2(ప్రభాతవార్త): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కీర్తిశేషులు నాదెండ్ల భాస్కరరావు రాజకీయ దూరదృష్టి, పరిపాలనా నైపుణ్యం, ప్రజాసేవ పట్ల అంకితభావంతో ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో విలక్షణ నాయకుడిగా నిలిచిన మహనీయ అని,తెనాలి నియోజకవర్గ

కూటమి నాయకులు పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ లోని నాదెండ్ల భాస్కరరావు స్వగృహంలో నిర్వహించిన సంస్మరణ కార్యక్రమంలో తెనాలి నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు,మాజీ కౌన్సిలర్,ప్రముఖ న్యాయవాది హరిదాసు గౌరీశంకర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, తెనాలి నియోజకవర్గ టీడీపీ టీమ్ సి అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్ మరియు ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,సిద్ధాంతాలకు కట్టుబడి, ప్రజాహితం కోసం నిరంతరం కృషి చేసిన స్వర్గీయ నాదెండ్ల భాస్కరరావు సేవలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని,తన ప్రత్యేక రాజకీయ శైలి, నిబద్ధత, ధైర్యసాహసాలతో ఉమ్మడి రాష్ట్ర రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక అధ్యాయాన్ని సృష్టించుకున్నారన్నారు. ఈ సందర్భంగా తెనాలి నియోజకవర్గ శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార పౌరసరఫరాల మరియు వినియోగదారుల సేవల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ని కలిసి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ పరామర్శించారు.స్వర్గీయ నాదెండ్ల భాస్కరరావు మరణం రాష్ట్ర రాజకీయాలకు తీరని లోటని వారి ఆశయాలు, విలువలు, పట్ల ఉన్న అంకితభావం ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలిచిపోతాయని, ఈ సందర్భంగా ఆయన పవిత్రఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నామన్నారు.

ఆర్.వి.ఆర్‌జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో

పరిశోధన, సమర్ధ రచన జర్నల్ ప్రచురణ వ్యూహాలు" పై అవగాహన సదస్సు

గుంటూరు విద్య మే 2 ప్రభాతవార్త : ఆధునిక విద్యా విధానంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన పరిశోధనా పద్ధతులు అధ్యాపకుల కెరీర్ అభివృద్ధికి కీలకమని క్వాలిటీ అష్యూరెన్స్ ర్యాంకింగ్స్ నిపుణులు డా. కార్తిక్ రాజేంద్రన్ పేర్కొన్నారు. స్థానిక చౌడవరంలోని ఆర్.వి.ఆర్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో టి.టి.సి, ఐ.ఐ.సిఆర్.వి.ఆర్ జె.సి. సి.ఈ మరియు ఆర్ డి సెల్ సంయుక్త ఆధ్వర్యంలో "రీసెర్చ్, ఎఫెక్టివ్ రైటింగ్ మరియు జర్నల్ పబ్లికేషన్ స్ట్రాటజీస్" అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. కార్తిక్ రాజేంద్రన్, పరిశోధనలో నూతన ఆలోచనలు, ప్రామాణిక విధానాలు, నైతిక విలువల ప్రాధాన్యతలను వివరించారు. ఉత్తమ రీసెర్చ్ పేపర్ తయారీ, సమగ్ర లిటరేచర్ రివ్యూ, సరైన మెథడాలజీ ఎంపిక, ఖచ్చితమైన డేటా విశ్లేషణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. జర్నల్ ప్రచురణలో సరైన జర్నల్

ఎంపిక, ఇంపాక్ట్ ఫ్యాక్టర్, స్కోపస్/ ఎస్ సి ఐ ఇండెక్సింగ్ వంటి ప్రమాణాలను పరిశీలించడం ఎంతో అవసరమని ఆయన అధ్యాపకులకు సూచించారు. నాణ్యమైన పరిశోధన సమర్ధ రచన విజయవంతమైన ప్రచురణ శాస్త్రీయ ప్రగతికి మూలాధారమని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని పేర్కొన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన పరిశోధనలు అధ్యాపకులకు మెరుగైన బోధన నైపుణ్యాలను అందించడమే కాకుండా, విద్యాసంస్థల ప్రతిష్టను కూడా పెంపొందిస్తాయని కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ శ్రీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్, అకడమిక్ ఆర్ డి డైరెక్టర్ డా. కె. రవీంద్ర, డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాస రావు, డా. జి. శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పని చేయాలి

కమిషనర్ కే. మయూర్ అశోక్

గుంటూరు కార్పొరేషన్, మే 2,ప్రభాతవార్త : గుంటూరు నగరంలోని బృందావన్ గార్డెన్స్ రోడ్డు విస్తరణ పనులను పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేయాలని నగర కమిషనర్ కే.మయూర్ అశోక్ ఆదేశించారు. శనివారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్ అధికారులతో రోడ్డు విస్తరణ పనుల వేగవంతంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్

మాట్లాడుతూ నగరంలో బృందావన్ గార్డెన్స్ నుండి హనుమయ్య కంపెనీ వరకు విస్తరణ పనులను వేగంగా రోజు వారీ కార్యాచరణ సిద్ధం చేసుకోవాలన్నారు. ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా 60 అడుగుల రోడ్డును 80 అడుగుల రోడ్డుగా విస్తరణ చేస్తున్నందున పనులు జరిగే సమయంలో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ సామాగ్రి రోడ్ల మీద లేకుండా అంతర్గత రోడ్లలో పెట్టుకోవాలన్నారు. రోడ్డు విస్తరణ చేయు సమయంలో ప్రభావిత భవన యజమానుల నుండి అంగీకార పత్రాలను తీసుకోవాలన్నారు. రోడ్డు విస్తరణకు పెండింగ్ ఉన్న ప్రాంతాన్ని 4 రోజుల్లో మార్కింగ్ చేసి, ఆ ప్రాంతాన్ని క్లియర్ చేసి ఇంజనీరింగ్ అధికారులకు అందజేయాలన్నారు. అలాగే ఇంజనీరింగ్ అధికారులు 15 రోజుల్లోగా సదరు ప్రాంతంలో డ్రైన్ నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. రోడ్డు విస్తరణకు సంబంధించి కోర్ట్ కేసులు ఉన్న వాటి వివరాలు అడిగి తెలుసుకొని, కేసులు ఉన్న వాటికి న్యాయ పరమైన సలహా తీసుకొని ముందుకు వెళ్లాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సిటీ ప్లానర్ రాంబాబు, డి.సి.పి సూరజ్ కుమార్, ఏ.సి.పి రెహమాన్, ఈఈ (ఇంచార్జి) కళ్యాణ్ రావు, పట్టణ అధికారులు పాల్గొన్నారు.

చెట్ల కొమ్మలను నరికిన వాటిని రోడ్డు పై వేయకుండా ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్ వారే తొలిగించ్చాలి...

నగరంలో కరెంటు తీగలకు అడ్డు వస్తున్న చెట్ల కొమ్మలను నరికిన అనంతరం,సదరు కొమ్మలను ప్రత్యేక వాహనం ద్వారా తొలగించాల్సిన

బాధ్యత ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు వారిపై ఉందని నగర కమిషనర్ కే.మయూర్ అశోక్ తెలిపారు. శనివారం కమిషనర్ ఛాంబర్ నందు ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు అధికారులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేశారు. తొలుత నగరంలో చెట్ల కొమ్మలను నరికే బృందాలు ఎన్ని ఉన్నాయి, ఆ బృందాలు ఎక్కడెక్క పనిచేస్తుందనే తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు వారు కరెంటు తీగలకు అడ్డువస్తున్న కొమ్మలను ఇష్టానుసారంగా నరికి అక్కడే వదిలేస్తున్నారని ప్రజలు, అధికారుల వద్ద నుండి అనేక పిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. నరికిన కొమ్మలను ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు వారే విధిగా ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసి, తొలగించాలని వారికి స్పష్టం చేశారు. ఇక నుండి నగరంలో చెట్ల కొమ్మలను నరికే ముందు నగర పాలక సంస్థ అధికారులకు ముందుగా సమాచారం ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు యస్.ఈ సి.హెచ్ రమేష్, ఈ.ఈ పఠాన్ హుస్సేన్ ఖాన్, జియంసి సియంఓహెచ్ డాక్టర్ శాంతికళ, ఎంహెచ్ఓ డాక్టర్ సురేష్, ఎ.డి.హెచ్ శాంతి తదితరులు పాల్గొన్నారు.

నరసరావుపేటలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

నరసరావుపేట, మే 2 ప్రభాతవార్త : స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ భారత్ లక్ష్యంగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు శనివారం పట్టణంలోని సాయి నగర్ 1వ వార్డులో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచే ప్రారంభమైన ఈ డ్రైవ్‌లో ఎమ్మెల్యే స్వయం గా మున్సిపల్ పారిశుధ్య కార్మికులతో కలిసి సాయి నగర్ 1వ లైన్ నుంచి 5వ లైన్ వరకు పర్యటించారు. రోడ్లపై చెత్తను తొలగించడంతో పాటు సైడ్ కాలువల్లో పేరుకు పోయిన వ్యర్థాలను స్వయంగా శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి పౌరుడు తమ గృహ పరిసరాలను పరిశుభ్రంగా

ఉంచుకోవాలి. పరిశుభ్రతతోనే ఆరోగ్యం సాధ్యం. మున్సిపాలిటీ సిబ్బందితో పాటు ప్రజల భాగస్వామ్యం ఉంటేనే పట్టణం పరిశుభ్రంగా ఉంటుందని పిలుపునిచ్చారు. వార్డులోని పలు సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే డ్రైనేజీ, చెత్త సేకరణపై మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, వార్డు కౌన్సిలర్, స్థానిక ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ల నిర్మాణాన్ని

త్వరితగతిన చేపట్టాలి

కమిషనర్ మయూర్ అశోక్

గుంటూరు కార్పొరేషన్, మే 2 (ప్రభాతవార్త) : గుంటూరు నగరంలో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ల (జిటిఎస్) ఏర్పాటు అత్యావశ్యకమని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ స్పష్టం చేశారు. నగర పరిధిలో జిటిఎస్ నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించేందుకు గోరంట్ల, ఆటో నగర్ ల్లోనిర్మాణ ప్రతిపాదిత ప్రాంతాలను పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జిటిఎస్ ల నిర్మాణానికి ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులు సమన్వయంతో పనిచేసి, స్థల కేటాయింపులకు సంబంధించిన ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. నగరంలో చెత్త సేకరణ, రవాణాను సమర్ధవంతంగా నిర్వహించేందుకు జిటిఎస్ లు దోహదపడతాయన్నారు. కాకాని రోడ్ లో ఆటోనగర్ ఇరువైపులా ఉన్నచెత్త, ఆక్రమణల తొలగింపును ఏపిఐఐసి, జిఎంసి ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు జాయింట్ యాక్షన్ లో చేయాలన్నారు. ఇన్నర్ రింగ్

రోడ్ లోని మల్లికార్జున నగర్ లో రోడ్ నిర్మాణ పనులను పరిశీలించి, పనులు పూర్తి అయిన వెంటనే బిల్ చెల్లింపు కోసం ప్రాసెస్ చేయాలని, జాప్యం చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, నిరక్ష్యంగా ఉండే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పారిశుధ్య పనులను పరిశీలించి, క్షేత్ర స్థాయిలో శానిటేషన్ కార్యదర్శులు పారిశుధ్య పనుల పర్యవేక్షణలో తీవ్ర నిరక్ష్యంగా ఉంటున్నారన్నారు. ఇంటింటి చెత్త సేకరణ, డ్రైన్ల శుభ్రం, జివిబీలు లేకుండా చూడడంలో కార్యదర్శులను నిరక్ష్యాన్ని సహించేది లేదని, ఇప్పటికే పలుమార్లు చెప్పినా పనితీరు మార్చుకొని వారిపై చర్యలకు సిఫార్స్ చేయాలని డిప్యూటీ కమిషనర్లను ఆదేశించారు. పర్యటనలో అదనపు కమిషనర్ (ఇంచార్జి) జి.సాంబశివరావు, డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, ఈఈ సుందర్రామిరెడ్డి, డిప్యూటీ సిటి ప్లానర్ సూరజ్ కుమార్, ఎంహెచ్ఓ డాక్టర్ సురేష్, ఏసిపీ రెహ్మాన్, డిఈఈలు రమేష్ బాబు, సతీష్ కుమార్, ఏపిఐఐసి జోనల్ మేనేజర్ నరసింహారావు, పట్టణ ప్రణాళిక, ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

మహిళను లైంగికంగా వేధించిన సీఐ చిన్నమల్లయ్య సస్పెండ్

వినుకొండ,మే2,ప్రభాతవార్త: వినుకొండలో అత్యాచార కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న సీఐ చిన్న మల్లయ్యపై శాఖాపరమైన చర్యలు వేగవంతమయ్యాయి. ప్రస్తుతం వీఆర్‌లో ఉన్న ఆయనను గుంటూరు రేంజ్ డీఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బ్రాహ్మణపల్లికి చెందిన మహిళ తనపై సీఐ చిన్నమల్లయ్య అత్యాచారం చేశారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు చిన్న మల్లయ్యపై అత్యాచార కేసు నమోదు కావడం జరిగింది. అయితే ఈ ఘటన అనంతరం పరారీలోకి వెళ్లిన సీఐ చిన్నమల్లయ్య కోసం ప్రత్యేక

బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. నాలుగు రోజులు గడిచినా ఆచూకీ లభించకపోవడం చర్చనీయాంశమైంది. అత్యాచారానికి సంబంధించిన ప్రాథమిక ఆధారాలు పోలీసులు సేకరించారు. చిన్నమల్లయ్య గతంలో వినుకొండ సీఐగా పనిచేసిన సమయంలో పలు ఆరోపణలు ఎదుర్కొన్నారు.

నవనీత రూప అలంకరణలో

శ్రీ కార్య సిద్ధి ఆంజనేయ స్వామి వారు

సత్తెనపల్లి, మే 2, ప్రభాతవార్త: స్థానిక పట్టణంలో 22వ వార్డు నాగన్నకుంటలో వేంచేసియున్న శ్రీ కార్యసిద్ధి ఆంజనేయ స్వామి దేవస్థానం 12వ వార్షికోత్సవ సందర్భంగా రెండోవ రోజైన శుక్రవారం నాడు ఉదయం

శ్రీ కార్యసిద్ధి ఆంజనేయ స్వామి వారికి నవనీత రూప అలంకరణ శ్రీ కార్య సిద్ధి ఆంజనేయ స్వామి వారు భక్తులకు దర్శనం అందించారు. అనంతరం అయ్యప్ప కోలాట బృందం వారిచే నృత్య ప్రదర్శనలు జరిపించారు. ఈ అలంకరణ కార్యక్రమంలో కార్యక్రమంలో మహిళలు విరివిగా పాల్గొనడం విశేషం అని ఆలయ అర్చకులు వేదాంతం రమణాచార్యులు వెల్లడించారు. ఈ పూజా కార్యక్రమంలో సుమారు 300 మంది పాల్గొన్నట్లు తెలిపారు. అనంతరం పూజలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు.

అంగరంగ వైభవంగా శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి

48వ కళ్యాణ మహోత్సవం

పెదనందిపాడు మే 2 (ప్రభాతవార్త) గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం నాగులుపాడులో స్వయంభు పుట్ట వద్ద శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి 48వ కళ్యాణ మహోత్సవం శనివారం 48 మంది దంపతులతో వేద పండితులు శనగల సత్యనారాయణ శర్మ. దేవస్థాన ప్రధాన అర్చకులు జొన్నలగడ్డ ఉదయ్ కుమార్ శర్మ. పాటిబళ్ల త్రినాధ్ శర్మ ల తో పాటు మరొక 5 మంది వేద పండితులు అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. కళ్యాణ వ్యాఖ్యాత గా వ్యవహరించిన సిహెచ్ పవన్ కుమార్ అను భాషణ భక్తులకు శ్రావణ ఆనందం కలిగించింది. కళ్యాణంలో పాల్గొన్న 48 దంపతులలో భీమవరం సీనియర్ సివిల్ జడ్జి ఎం సుధారాణి సింగారావు దంపతులు పాల్గొన్నారు. స్వామివారి కళ్యాణ వేడుకల లో పత్తిపాడు శాసనసభ్యులు బి రామాంజనేయులు పాల్గొన్నారు. శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి కళ్యాణాన్ని పలు ప్రాంతాలనుంచి విచ్చేసిన వేలాదిమంది భక్తులు కన్నుల పండుగ తిలకించారు.

అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ వారు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమం పూర్తిగా విజయవంతమైంది. పౌరోహితులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి దంపతులను గ్రామవీధులలో అందంగా అలంకరించిన వాహనంపై విద్యుత్ దీపాల అలంకరణలో ఊరేగించారు. వారం రోజుల నుండి జరుగుతున్న ఈ బ్రహ్మోత్సవాల కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన. పలు ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులకు. గ్రామ ప్రజలకు. భజన సమాజాల వారికి. దేవస్థానం సిబ్బందికి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గొల్లపూడి సాంబశివరావు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

మంత్రి లోకేశ్ 100 రోజుల ప్రణాళిక

పక్కా కార్యాచరణతోనే టెన్త్‌లో అత్యుత్తమ ఫలితాలు : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, మే 2, ప్రభాతవార్త: పదోతరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలు ఏటికేడు గణనీయమైన పురోగతి సాధించడం రాష్ట్ర విద్యావ్యవస్థ పనితీరుకు ప్రత్యక్ష నిదర్శనం అని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పేర్కొన్నారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్ అందించాలన్నదే విద్యాశాఖ మంత్రి లోకేశ్ జీవితాశయంగా తెలిపారు. విద్యార్థుల జీవితాలు మెరుగుపరచాలన్న మంత్రి లోకేశ్ మహోన్నత లక్ష్యసాధనలో తొలి విజయాన్ని అందించాయన్నారు. సర్కారీ బడులు, అక్కడి మౌలిక వసతులు, విద్యా బోధనపై ప్రజల్లోని అపోహలను తొలగించడంలో లోకేశ్ విజయం సాధించారనిపేర్కొన్నారు. తన ఆలోచనలతో కేవలం 100 రోజుల్లోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలను మెరుగుపరిచారు. కార్పొరేట్ పాఠశాలల్ని తలదన్నేలా తీర్చిదిద్దారని అన్నారు. లీప్ విధానంతో బోధానాంశాలతో పాటు.. బోధనేతర అంశాల్లోనూ అనూహ్య ఫలితాలు వచ్చేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించారు. ప్రభుత్వ పాఠశాలల్ని పేద, మధ్య తరగతి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ నిర్మాణ సముదాయాలుగా మార్చడంలో లోకేశ్ సఫలీకృతులయ్యారు. దినపత్రికల్లో తమ బిడ్డల ఫోటోలు చూసిన తల్లిదండ్రుల అవధుల్లేని ఆనందమే అని పేర్కొన్నారు. మంత్రి లోకేశ్ 100 రోజుల ప్రణాళిక

యొక్క అద్భుత ఫలితానికి నిదర్శనంగా తెలిపారు. ప్రజల సొమ్ముతో విలాసాలు చేసిన వారు.. ప్రజా రాజధాని నిర్మాణాన్ని తప్పుపట్టడం హాస్యాస్పదం అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో అమరావతి నిర్మాణ వ్యయం పెరిగిందంటున్న వైసీపీ ప్రచారం పూర్తిగా అవాస్తవం అని పేర్కొన్నారు. ఐదేళ్ల ప్రజల సొమ్ముతో విలాసాలు చేసి, మూడుముక్కలాటతో రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసిన వారు, రాజధానిపై మొసలి కన్నీరు కార్చడం హాస్యాస్పదం అని ఎమ్మెల్యే ప్రత్తిపాటి స్పష్టంచేశారు.

లోక్ అదాలత్ వాయిదా....!!

పొన్నూరు, మే 2,ప్రభాతవార్త: ఈ నెల 9వ తేదీన జరుగవలసిన జాతీయ లోక్ అదాలత్ జూలై నెల 11వ తేదీకి మార్పు చేసినట్లు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్‌పర్సన్ జి.రుక్మిణి తెలిపారు. కోర్టు పరిధిలోని కక్షిదారులు ఈ విషయాన్ని గుర్తించాలని కోరారు. ఈ లోక్ అదాలత్‌లో రాజీపడదగిన అన్ని కేసులను పరిష్కరించుకోవచ్చని జడ్జి రుక్మిణి తెలిపారు.

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభకు గౌరవం

గుంటూరు, మే 2,ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలకు ఏ మాత్రం తీసిపోవని విద్యార్థులు నిరూపించారని

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. శనివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి, విద్యార్థినులతో ఎమ్మెల్యే గళ్ళా మాధవి శనివారం తన క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను శాలువాలతో సత్కరించి అభినందించారు.గతంలో తాను ప్రకటించినట్లుగానే అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను త్వరలో విహారయాత్రకు తీసుకెళ్లనున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి వెల్లడించారు. ఈ ప్రకటనతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సాధించిన ఫలితాలు ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. గుంటూరు పశ్చిమలో 600 మార్కులకు 585, 586 వరకు మార్కులు సాధించిన విద్యార్థులు ఉండటం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలు ఇంతటి ప్రతిభ కనబరచడం రాష్ట్ర విద్యా రంగంలో వచ్చిన సానుకూల మార్పుకు నిదర్శనమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.ఈ విజయానికి రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేపట్టిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రధాన కారణమని పేర్కొన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, అంకితభావం పెంచుతూ ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ప్రభుత్వ పాఠశాల పిల్లలు ఎవరికి తీసిపోరు. వారి శక్తి సామర్థ్యాలకు ఎలాంటి అడ్డంకులు లేవని ఈ విద్యార్థులు నిరూపించారు. బెంచీలు, పుస్తకాలు, బ్యాగులు మార్చడం మాత్రమే కాదు, పిల్లల భవిష్యత్తును మార్చే దిశగా ప్రభుత్వం పనిచేస్తోంది. అదే నిజమైన విద్యా సంస్కరణ" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు.పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన ప్రతి విద్యార్థికి అభినందనలు తెలియజేస్తూ, వారు జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆకాంక్షి ంచారు.

టిడిపి పోలీస్ బ్యూరో సభ్యులు గుత్తికొండ కు బీసీ నేతల ఘన సన్మానం

మంగళగిరి, మే 2, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ రాజకీయ అత్యున్నత విధాన నిర్ణాయక సంస్థ"పొలిట్ బ్యూరో" సభ్యునిగా ఎంపికైన మంగళగిరి కి చెందిన గుత్తికొండ ధనుంజయరావును ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు నాయకత్వంలో పలువురు బీసీ నేతలు ఘనంగా సన్మానించారు. స్థానిక మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో

జరిగిన సన్మాన వేడుకల సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో కేసన మాట్లాడుతూ గుత్తికొండ ధనుంజయ రావు తాను నమ్మిన పార్టీ కొరకు చిత్తశుద్ధి అంకిత భావాలతో పార్టీ కోసం కష్టించి పనిచేశారని అన్నారు. రాజకీయంగా అత్యున్నత శిఖరాన్ని అధిరోహించినందుకు తమ సంఘం తరపున వారికి అభినందనలు ధన్యవాదాలన్నారు. ముందుందు పార్టీ కార్యనిర్వాహక అత్యున్నత పదవితో పాటు,పాలనాపరమైన మరిన్ని అత్యున్నత పదవులను కూడా అధిరోహించి, గుత్తికొండ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షి ంచారు. సన్మాన గ్రహీత టిడిపి పొలిటి బ్యూరో సభ్యులు గుత్తికొండ ధనుంజయరావు మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ హయాం నుండి తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీగా అన్ని బీసీ కులాల మన్ననలు అందుకుంటూ వస్తుందన్నారు. బీసీ చేనేత వర్గానికి చెందిన తనకు అత్యున్నత పొలిటి బ్యూరో లో సభ్యునిగా పదవినిచ్చిన జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు ఐటి విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ లకు కృతజ్ఞతాభివందనాలన్నారు. బీసీల ఐక్యత తో పాటు,వారి సంక్షేమం అభివృద్ధి ల కోసం, ప్రధాన డిమాండ్ల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ నాయకులు పాల్గొని బొకేల నిచ్చి శాలువాలు కప్పి పూల మాలలతో ఘనంగా గుత్తికొండను సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర యువజన అధ్యక్షులు పారేపల్లి మహేష్ రాష్ట్ర అధికార ప్రతినిధి శివరాం బాబాజీ, రాష్ట్ర నాయకులు మేక వెంకటేశ్వరరావు, కేసన కోటేశ్వరరావు, జిల్లా నాయకులు తిరువీధుల కిరణ్, మంగళగిరి పట్టణ మహిళా అధ్యక్షురాలు జి జయలక్ష్మి, ధనుంజయరావు,దుర్గాప్రసాద్,గుత్తికొండ దాశరధి,మల్లేశ్వర రావు,దా నా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేటర్ స్థాయి విద్య

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు

గుంటూరు, మే 2,ప్రభాతవార్త : రాష్ట్ర. వ్యాప్తంగా పదో తరగతి పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించటం సంతోషంగా ఉందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. అంజుమన్ ఇస్లామియా పాఠశాలలో 10 పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్కులు సాధించిన సందర్భంగా శనివారం అభినందన సభ ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే నసీర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రెండు దశాబ్దాలుగా అంజుమన్ ఇస్లామియా ద్వారా పాఠశాలలో ఉచిత విద్య అందిస్తున్నట్లు తెలిపారు. ఎల్ కేజీ నుంచి పదో తరగతి వరకు అత్యుత్తమ ప్రమాణాలతో విద్య అందిస్తూ కార్పొరేట్ కు దీటుగా ఫలితాలు సాధిస్తున్నామని చెప్పారు ఈ ఏడాది అన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకున్నామని అన్నారు. దీంతో అంజుమన్ పాఠశాలలో 60 మంది పదో తరగతి విద్యార్థులకుగాను 95శాతం ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో 17 ప్రభుత్వ పాఠశాలల్లో 1123 మంది పదో తరగతి పరీక్షలకు హాజరు కాగా 84 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు 582 మార్కులతో ఇద్దరు 575 మార్కులతో పది మంది

విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని చెప్పారు. వీరితో కలిసి ఎమ్మెల్యే స్వయంగా భోజనం చేసి అభినందించారు. అనంతరం ప్రతిభ చాటిన విద్యార్థులను సత్కరించి గిఫ్ట్ లు అందించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చా క విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో అత్యుత్తమ విద్యా ప్రమాణాలతో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసినట్లు తెలిపారు ప్రభుత్వ పాఠశాలలకు అన్ని మౌలిక సదుపాయాయాలు కల్పించడంతోపాటు టీచర్స్, పేరెంట్స్ మీటింగ్ ద్వారా విద్యార్థుల సామర్థ్యాల మదింపు చేపట్టినట్లు వివరించారు. దీంతో పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు రాబట్ట కలిగినట్లు చెప్పారు.

కెనరా బ్యాంక్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

గుంటూరు, మే 2,ప్రభాతవార్త : ప్రస్తుతం నెలకొన్న వేసవి తాప పరిస్థితులలో ప్రజలకు తాగునీరు అందించి, ఉపశమనం కలిగించేందుకు, కెనరా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ (దితీవీతి), అమరావతి రీజియన్ ఆధ్వర్యంలో కెనరా బ్యాంక్ మంగళగిరి బ్రాంచ్ వద్ద"చలివేంద్రం" ఏర్పాటు

చేశారు.ఈ కార్యక్రమాన్ని కెనరా బ్యాంక్ అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి, ముఖ్య అతిథి శ్రీ కె. రవికుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో

అమరావతి రీజియన్ ఏ.జి.ఎమ్ శ్రీ శ్రీహరిఫణి పాల్గొన్నారు.సమావేశాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథి మాట్లాడుతూ, ఈ తీవ్రమైన వాతావరణ పరిస్థితులలో ప్రజాప్రయోజనార్థం ఈ అర్థవంతమైన సామాజిక సేవా కార్యక్రమాన్ని చేపట్టిన సిబ్బంది మరియు సభ్యుల కృషిని అభినందించారు. సమాజం పట్ల అధికారులు కనబరిచిన సేవా స్ఫూర్తిని, నిబద్ధతను ఆయన కొనియాడారు. ఈ అవకాశాన్ని ప్రజలు, బాటసారులు వినియోగించుకోవాలన్నారు.అధికారులు, సభ్యులు, ఖాతాదారులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు అందుబాటులో రీకౌంటింగ్ రీ వెరిఫికేషన్ సదుపాయం

గుంటూరు విద్య మే 2 ప్రభాతవార్త : ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షలు మార్చి 2026కు సంబంధించిన జవాబు పత్రాల రీకౌంటింగ్ మరియు రీ వెరిఫికేషన్ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను సమర్పించే సదుపాయం, సంబంధిత పాఠశాల లాగిన్‌లలో 01052026 (శుక్రవారం) నుండి 0705 2026 (గురువారం) వరకు అందుబాటులో ఉంచబడినట్లు జిల్లా విద్యాశాఖాధికారి షేక్ సలీమ్ బాషా తెలిపారు.రీకౌంటింగ్ మరియు రీ వెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు తమ పాఠశాల హెచ్ ఎం ను సంప్రదించి, సంబంధిత పాఠశాల లాగిన్‌ల ద్వారా దరఖాస్తులను సమర్పించవలెననీ వెల్లడించారు. (దరఖాస్తు ప్రక్రియకు సంబంధించి వినియోగదారు మాన్యువల్ అప్లికేషన్‌లో అందుబాటులో ఉంది).నిర్ణీత రుసుము రీకౌంటింగ్‌కు ఒక్కో సబ్జెక్టుకు రూ. 500/ గాను, రీ వెరిఫికేషన్‌కు ఒక్కో సబ్జెక్టుకు రూ. 1,000/ గాను నిర్ణయించబడింది. ఈ రుసుమును **www.bse.ap.gov.in** వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ఆన్‌లైన్ చెల్లింపు గేట్‌వే ద్వారా మాత్రమే చెల్లించవలెను. డెబిట్ కార్డు క్రెడిట్ కార్డు నెట్ బ్యాంకింగ్ యూపీఐ ద్వారా చెల్లించాలని తెలిపారు. సి ఎఫ్ ఎం ఎస్ సిటిజన్ చలాన్ల ద్వారా చేసే చెల్లింపులు ఆమోదించబడవు అని పేర్కొన్నారు.,గత సంవత్సరాలలో రీవెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల జవాబు పత్రాలు కేవలం పాఠశాల లాగిన్‌లలో మాత్రమే డౌన్‌లోడ్ చేసుకోవడానికి అందుబాటులో ఉంచేవారు. ఈ సంవత్సరం నుండి ఆ సదుపాయం యథాతథంగా కొనసాగుతుంది; దానికి అదనంగా, జవాబు పత్రాల స్కానింగ్ కాపీలు వాట్సప్ గవర్నెన్స్ మనమిత్ర సేవ: 9552300009 ద్వారా కూడా డౌన్‌లోడ్ చేసుకోవడానికి అందుబాటులో ఉంచబడతాయి.పైన పేర్కొన్న షెడ్యూల్ గురించి విస్తృత ప్రచారం కల్పించాలని, అలాగే అర్హులైన అభ్యర్థులందరికీ ఈ సమాచారం చేరేలా చూడాలని ప్రధానోపాధ్యాయులందరికీ సూచించడమైనది.వివరమైన సమాచారం కోసం అధికారిక వెబ్‌సైటü **www.bse.ap.gov.in** ను సందర్శించాలని సంబంధిత వర్గాలందరికీ సూచించడమైనదనీ గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాషా తెలిపారు.

శ్రీ చైతన్య విజయోత్సవ ర్యాలీ

గుంటూరు విద్య మే 2 ప్రభాతవార్త శ్రీ చైతన్య విద్యాసంస్థల విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో 599, 598 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 1,2 స్థానాలలో నిలిచి అత్యధిక మార్కులతో విజయభేరి మ్రోగించిన సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాలలు గౌరవనీయులైన డాక్టర్ నూతలపాటి అంజయ్య ఆధ్వర్యంలో గుంటూరు నగరంలో విజయోత్సవ ర్యాలీ జరిగింది. 500 మందికి పైగా ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బంది మోటార్ బైకులపైన, పాఠశాల బస్సులు, వ్యానులు ద్వారా ర్యాలీ నిర్వహించారు.స్థానిక నవభారత నగర్ లోని శ్రీచైతన్య ఇంటర్ నేషనల్ స్కూల్ వద్ద ఈ ర్యాలీకి ఎ.జి.ఎం. డాక్టర్ నూతలపాటి అంజయ్య జెండా ఊపగా నవభారత్ నగర్ నుండి కొరిటిపాడు, లక్ష్మీ మ్మపురం, హనుమయ్య కంపెనీ, పట్టాభిపురం వరకు వెళ్ళి అక్కడి నుండి గుజనగుండ్ల మీదుగా ర్యాలీ నవభారత నగర్ చేరింది.

ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు ప్రిన్సిపాల్ డీన్లు కోఆర్డినేటర్లు ఏవోలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహిళా సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం

మంగళగిరి, మే 2, ప్రభాతవార్త మంగళగిరిమెయిన్ బజార్ లో గలస్థానిక ఆర్యవైశ్య కళ్యాణమండపం లో 2627 సంవత్సరానికి నూతన పాలకవర్గం ని ఎన్నుకొన్నారు.అధ్యక్షురాలుగా డా" పొట్టి గిరిజ , కార్యదర్శి గా త్రిపురమల్లు అపర్ణా పార్వతి , కోశాధికారి గా పొట్టి వెంకట కీర్తి, 20 మంది కార్యవర్గ సభ్యులతో పట్టణ ఆర్యవైశ్య నాయకుల, మహిళల మధ్య ప్రమాణస్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి మంగళగిరి ఆర్యవైశ్య సంఘముల సమాఖ్య అధ్యక్షులు సంకా బాలాజీ గుప్తా అధ్యక్షత వహించి నూతన పాలకవర్గం తో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధులుగా ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆంధ్ర రాష్ట్ర విభాగ అధ్యక్షుడు దేవతి భగవన్నారాయణ, గుంటూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి వనమా వేణుగోపాల్ , వాసవి షాపింగ్ కాంప్లెక్స్

అధ్యక్షుడు మద్దుల శివ శంకర ప్రసాద్, డాక్టర్ పొట్టి ఆదినారాయణ తదితరులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

చిన్నకాకానిలో నందనం వెంకట్రావు 25వ వర్ధంతి సభ

మంగళగిరి, మే 2, ప్రభాతవార్త : కేంద్రంలో మోడీ ప్రభుత్వం , రాష్ట్రంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు యు.గనిరాజు పిలుపునిచ్చారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు, అఖిల భారత రైతుకూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు నందనం వెంకట్రావు 25వ వర్ధంతి సభ చిన కాకాని గ్రామంలో శనివారం నాడు జరిగింది. ముందుగా నందనం వెంకట్రావు స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో గనిరాజు మాట్లాడుతూ కామ్రేడ్ నందనం వెంకట్రావు చినకాకాని గ్రామంలో పుట్టి, ఇంటర్మీడియట్ వరకు చదువుకుని, పీడిత ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. గుంటూరు , బాపట్ల, పల్నాడు ప్రాంతాల్లో జరిగిన దేవాదాయ, ధర్మాదాయ భూ పోరాటాల్లో, ఇళ్ల స్థలాల పోరాటాల్లో క్రియాశీలకంగా పనిచేశారని అన్నారు . దోపిడీ పీడన లేని

సమాజం కోసం పోరాడటమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళులని గనిరాజు అన్నారు. ఈ సభలో భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రామకృష్ణ మాట్లాడుతూకార్మికుల రక్తతర్పణలతో ఏర్పడిన ఎర్రజెండా ప్రపంచవ్యాప్తంగా రెపరెపలాడుతుందని అన్నారు. ఈ వర్ధంతి సభకు ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వి కృష్ణ అధ్యక్షత వహించారు. ఇంకా ఈ సభలో ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి శ్రీను, జిల్లా సహాయ కార్యదర్శి పోతురాజు , జిల్లా నాయకులు ముద్రబోయిన కృష్ణ, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు సిహెచ్.సావిత్రి తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్ వెంకట్రావు సహచరిణి దుర్గ, కుటుంబ సభ్యులు విజయ్, క్రాంతి, రాజు , వంశీ, చినకాకాని గ్రామ కమిటీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో స్వామివారి చక్రస్నానం

పొన్నూరు, మే 2, ప్రభాతవార్త: స్వర్ణపురి పట్టణంలో వేంచేసియున్న శ్రీ సుందరవల్లీ, రాజ్యలక్ష్మి సమేత సాక్షి శ్రీ భావనారాయణస్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా పదవరోజైన శనివారం ఉదయం దేవస్థానం పుష్కరిణిలో చక్రస్నానం నిర్వహించారు. నూతన వధూవరులైన ఉభయదేవేరులతో శ్రీ భావనారాయణస్వామివారిని ఆస్థాన మండపంలో వేంచేపు చేసి ఆగమశాస్త్ర విధానంగా విశ్వక్సే నారాధన, పుణ్యాహవాచనములు జరిపించారు. తదుపరి ప్రాంతీయ ఆచారములను కూడా గౌరవిస్తూ కొట్నాలు, దంపుళ్ళ కార్యక్రమాన్ని విశేషంగా జరిపించారు. వెదురు బట్టలలో వడ్లను పోసి కొత్తకోడళ్ళచే దంచించడం అనూచానముగా వస్తున్న ఆచారం. అమ్మవార్ల ప్రతీకగా పుణ్యస్త్రీలచే కార్యక్రమమును జరిపించిన అనంతరం స్వామివారికి విశేషార్చన, గంథలేపనములు, తైలోద్వర్తనములు, వసంతము జరిపించడం ఆచారం. తదుపరి సుదర్శన స్వామివారిని ఆలయంలో ప్రదక్షణముగా గ్రామోత్సవము నిర్వహించారు. బ్రహ్మసరోవరములో విశేష అభిషేకాలు, పూజలు నిర్వహించి బ్రహ్మోత్సవముల ముగింపునకు సూచికముగా స్నానమాచరింపచేయడం, భక్తులందరూ చక్రస్నానము చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు పోటీగా పాల్గొన్నారు. ఆనంద, హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. దీనినే అవబృధ ఉత్సవము అని కూడా అంటారు. దీక్షగా కార్యక్రమము జరిపిన పిమ్మట యజమానులు, భక్తులు విధి విధానముగా దీక్షవిరమణ చేసి పుణ్యజలాలతో స్నానమాచరించడమే పరిపూర్ణతకు నిదర్శనము. దీంతో బ్రహ్మోత్సవములు పరిసమాప్తము అయినట్లు తెలుస్తుంది. అంకురార్పణ మండపంలో నవకుంభాలకు ఉద్వాసన చెప్పి ఆ కుంభాలలోని జలములతో స్వామిని ఆవాహనం చేయడం, పాలికలలోని(మూకుళ్ళు) అంకురములతో

స్వామివారి పాదార్చన చేయడం ఇక్కడ విశేషం. తదుపరి అక్షితారోపణ ధృవమూర్తికి జరిపించడం విశేషం. ఈ కార్యక్రమాలలో యాజ్ఞీకస్వామి ఎన్.ఎస్.కె.ఆర్.భట్టాచార్యులు(రాంబాబు) నేతృత్వంలో గోవర్ధనం రామకృష్ణ, రొంపిచర్ల గౌతమ్ పూజాధి కార్యక్రమాలు నిర్వహించారు. ధర్మర్తల మండలి సభ్యులు శిఖాకొల్లి గుర్నాధరావు, కాట్రగడ్డ రామచంద్రరావు, గుడివాడ పవన్, కూరాకుల సత్యనారాయణ, ధరణికోట పద్మావతి, ఆకురాతి అనూరాధ, ఊటుకూరి బాజి శిరీష, సింహాద్రి వెంకటలక్ష్మి, పరాశరం రంగవల్లి, ఎక్స్ అఫిషియో సభ్యుడు పొన్నూరు బాలగంగాధర తిలక్ పాల్గొన్నారు. అసిస్టెంట్ కమిషనర్ గాండ్ల కామేశ్వరమ్మ పర్యవేక్షణలో సిబ్బంది భక్తులకు ఏర్పాట్లు చేశారు.

హ్యాండ్ బాల్,వెయిట్ లిఫ్టింగ్ వేసవిశిక్షణ శిబిరం ప్రారంభం

తెనాలి మే2(ప్రభాతవార్త): తెనాలి పట్టణం అమరావతి ప్లాట్స్ లోని,డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ మినీ స్టేడియం నందు హ్యాండ్ బాల్ మరియు వెయిట్ లిఫ్టింగ్ సమ్మర్ కోచింగ్ క్యాంపు ప్రారంభించారు.ఈ శిక్షణా

శిబిరానికి ముఖ్య అతిథిగా, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్, హ్యాండ్ బాల్ అసోసియేషన్ గుంటూరు జిల్లా సెక్రటరీ నల్లూరి వెంకటేశ్వరావు ,సీఈఓ బత్తుల వెంకటేశ్వరావు, పీ.డీ వినయ్ కుమార్,తెనాలి డిఎస్ఏ స్టేడియం హ్యాండ్ బాల్ కోచ్ నాగరాజు, వెయిట్ లిఫ్టింగ్ కోచ్ గోపీనాథ్ పాల్గొన్నారు.మే 1 వ తారీఖు నుంచి 31 వ తారీకు వరకు ఉదయం 6 గంటల నుంచి 8:30 వరకు సాయంత్రం 4:30 నుంచి 6:30 వరకు ప్రతి రోజూ హ్యాండ్ బాల్ మరియు వెయిట్ లిఫ్టింగ్ కోచింగ్ జరుగుతుందని, ఈ అవకాశాన్ని తెనాలి మండలంలోని క్రీడాకారులు వినియోగించుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

తెనాలి మున్సిపాలిటీ మే2(ప్రభాతవార్త): మానవత్వమే ధ్యేయంగా, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక చేయూత అందించిన తెలుగుదేశం పార్టీ నాయకులు.తెనాలి నియోజకవర్గానికి చెందిన 22 మందికి వైద్య చికిత్స కోసం, తెనాలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ , మాజీ మంత్రి ,ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ చొరవ మరియు ప్రత్యేక సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.11,11,994/ మంజూరైంది.ఈ ఆర్థిక



సహాయానికి సంబంధించి శనివారం, బాధిత కుటుంబసభ్యులకు 11,11,9994/ ల చెక్కును, తెలుగుదేశం పార్టీ నాయకులు అందజేశారు.ఆపద సమయంలో ఆదుకున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి,అలాగే ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి, బాధిత కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ కేసన కోటేశ్వరరావు,రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ జొన్నాదుల మహేష్,తెనాలి మండల పార్టీ అధ్యక్షుడు నల్లిబోయిన నాగేశ్వరరావు,రాష్ట్ర ఐటీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మల్లవరపు విజయ్,సర్పంచ్ జోగేంద్ర,అక్కిశెట్టి వెంకటేశ్వరరావు,డా.వేమూరి శేషగిరిరావు,వసంతం అశోక వర్ధన, జాస్తి బుజ్జి, ఆరిఫ్,నక్కా సంసోను తదితరులు పాల్గొన్నారు.

ఉల్లాసంగా హ్యాపీ క్లబ్ 3వ వార్షికోత్సవం

గుంటూరు కల్చరల్,మే 2,ప్రభాతవార్త : స్థానిక ఎత్తురోడ్డులోని శుభం హోటల్లోని కాన్ఫరెన్స్ హాల్లో సంస్థ ఓరగనీసింగ్ కమిటీ గోలి శ్రీనివాసరావు, కె. రామ్మోహనరావు, మువ్వల రమేష్, ఎస్. రవీంద్ర ,పి. హరినాథ్,సభ్యుల ఆధ్వర్యంలో ఉల్లాసంగా హ్యాపీ క్లబ్ మూడవ వార్షికోత్సవాలు జరిగాయి. కార్యక్రమంలో యోగాచార్య రెడ్డి సాంబశివరావు వారి సతీమణి ని హ్యాపీ క్లబ్ సభ్యులందరూ కుటుంబ సమేతంగా సత్కరించారు.గురువుగారు స్పందిస్తూ జీవితంలో క్రమశిక్షణ,పరుల పట్ల దయ కలిగి ఉండాలన్నారు.సంతోషమే అన్నింటికి మూలమన్నారు.యోగ జీవితానికి ఒక క్రమశిక్షణ కలిగిస్తుందని అనేక వ్యాధులకు మందు లాగా పనిచేస్తుందన్నారు.అనేక ఆట పాటలతో అత్యంత ఉల్లాసంగా కార్యక్రమం సాగింది.కార్యక్రమానికి డాక్టర్ టి.నాంచారయ్య,వేణుగోపాలరెడ్డి స్వాగతం పలికారు.

తెనాలి బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

తెనాలి మే2(ప్రభాతవార్త): ది తెనాలి బార్ అసోసియేషన్ తెనాలి 2026 27 సంవత్సరానికి నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నికకు నిర్వహించగా, ఎన్నికల ఫలితాలను,ఎలక్షన్ ఆఫీసర్స్ అయిన సిహెచ్. మైకేల్,మధిర సురేష్ శుక్రవారం ప్రకటించారు. తెనాలి బార్ అసోసియేషన్ ఏప్రిల్ 30న నిర్వహించిన ఈ ఎన్నికల్లో అత్యధిక స్థానాలకు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఇందుపల్లి రాజారామ్, జాయింట్ సెక్రటరీగా అడకా వెంకటేశ్వరరావు, కోశాధికారిగా పులివెలుగుల

బేబీ సుశీల, లైబ్రరీ సెక్రటరీగా చిట్టా శారద, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా కొలకలూరి కోటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అలాగే, సీనియర్ లేడీ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా కె.ఎస్.వి. అంజనీ కుమారి, జూనియర్ లేడీ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా జి. వజ్రమ్మ, సీనియర్ ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా కొండెపూడి సునీల్ బాబు, చదలవాడ శ్రీనాథ్, దాసరి ఉమారాణి, మరియు జూనియర్ ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా షేక్ రిహానా, పిల్లి సతీష్ చంద్ర, కె. అబ్రహం లింకన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.

ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పదవులకు పోలింగ్

ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి పదవులకు మాత్రమే ఎన్నికలు నిర్వహించారు. ఈ పోలింగ్‌లో మొత్తం 307 ఓట్లు నమోదయ్యాయి. ఉపాధ్యక్ష పదవికి పోటీ పడిన తాడిబోయిన శ్యామలకు 269 ఓట్లు రాగా, జిలుగు రామారావుకు 34 ఓట్లు వచ్చాయి. 4 ఓట్లను చెల్లనివిగా ప్రకటించారు. దీంతో తాడిబోయిన శ్యామల 235 ఓట్ల భారీ మెజారిటీతో ఉపాధ్యక్షురాలిగా ఘనవిజయం సాధించారు. ప్రధాన కార్యదర్శి పదవికి పోటీ తీవ్రంగా జరిగింది. అప్పల కిషోర్‌కు 132 ఓట్లు, కోట రమేష్ బాబు నాయుడికి 126 ఓట్లు, షేక్ ఖాదర్ హుస్సేన్‌కు 42 ఓట్లు వచ్చాయి. 7 ఓట్లు,నోటా (నోటా) మరియు చెల్లనివిగా నమోదయ్యాయి. దీనితో అప్పల కిషోర్ 6 ఓట్ల స్వల్ప మెజారిటీతో ప్రధాన కార్యదర్శిగా విజయం సాధించారు. నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ కార్యవర్గానికి పలువురు న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

ప్రజలకు ఇబ్బంది లేకుండా కల్వర్ట్‌లు నిర్మించండి : మున్సిపల్ కమీషనర్

తెనాలి మున్సిపాలిటీ మే2(ప్రభాతవార్త): ప్రజలకు ఇబ్బందులు లేకుండా,కల్వర్ట్ నిర్మాణ పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు సిబ్బందికి సూచించారు.శనివారం పట్టణం లోని బస్టాండ్ సమీపంలో గల నారాయణ స్కూల్ ఎదురుగా ఉన్న కల్వర్టును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా కల్వర్టు పనులను త్వరగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు.ఏడవ డివిజన్ శానిటరీ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి కార్మికుల హాజరు పట్టిని, రికార్డులను పరిశీలించారు. రజకచెరువు పార్కును పరిశీలించి పార్కులో వాకింగ్ చేస్తున్న ప్రజలతో మాట్లాడారు.పార్క్ లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రజక చెరువు ,నెహ్రూ రోడ్డు ప్రాంతాల దుకాణాలలో ప్లాస్టిక్ కవర్ల వాడకంపై తనిఖీ లు

నిర్వహించారు. ప్లాస్టిక్ కవర్ల వాడకం నిషేధించబడినదని, కావున ప్రజలు ప్లాస్టిక్ కవర్లు వాడకుండా కాగితపు,గుడ్డ సంచులను వినియోగించాలని సూచించారు.ప్లాస్టిక్ కవర్లు వాడే వారిపై అపరాధరుసుము విధించడం జరుగుతుందని హెచ్చరించారు. పారిశుధ్య నిర్వహణకు పట్టణ అభివృద్ధికి ప్రజల సహకరించి తమ వంతు సహకారం అందించాలన్నారు.

తలార్లపల్లి రోడ్డు పనులు పరిశీలించిన చీఫ్‌విప్ జీ.వీ

నూజెండ్ల,మే2,ప్రభాతవార్త: మండలంలోని తలార్లపల్లి సమీపంలో ఇటీవల వంతెన కూలిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వ చీఫ్‌విప్ జీవి ఆంజనేయులు ఆదేశాల మేరకు ఆర్అండ్‌బి అధికారులు యుద్ధప్రాతిపదికన ప్రత్యామ్నాయ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టారు. శనివారం ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ స్వయంగా ఈ పనులను సందర్శించి

క్షేత్రస్థాయిలో పురోగతిని పరిశీలించారు. ప్రజలకు,వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతం చేయాలని తక్షణమే రోడ్డును అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వినుకొండ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మీసాల మురళీ కృష్ణ యాదవ్,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లగడపాటి వెంకట్రావు,కుంటా కోటిరెడ్డి,బత్తుల గోవిందరాజులు,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

డిఈవో కార్యాలయానికి బీరువా బహుకరణ

ఈపూరు,మే2,ప్రభాతవార్త: మండలకేంద్రం ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన పీజీటి ఆంగ్ల ఉపాధ్యాయుడు వల్లెపు శ్రీనివాసరావు నరసరావుపేట డిఇఓ ఆఫీస్ అవసరాల నిమిత్తం సొంత ఖర్చుతో స్వచ్ఛందంగా బీరువాను అందజేశారు. ఈ సందర్భంగా డిఇఓ పివిజె రామారావు,ఆఫీసు సిబ్బంది వల్లేపు శ్రీనివాసరావును తోటి ఉపాధ్యాయులు అభినందించారు. శ్రీనివాసరావు గత రెండు సంవత్సరాలగా ఈపూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు తన వంతు సహాయంగా

బీరువా కుర్చీలు ఎన్ఎంఎస్ మెటీరియల్,క్రీడల్లో పాల్గొనే విద్యార్థులకుస్పోర్ట్స్ డ్రెస్ అందజేత వంటి సేవా కార్యక్రమాలు చేపడుతూ ఆదర్శంగా నిలుస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు.

వైభవంగా భక్తులకు తిరుమల లడ్డూ ప్రసాదం పంపిణీ

మాచర్ల, మే 2 ప్రభాతవార్త: స్థానిక 22వ వార్డులో కొలువుదీరిన శ్రీగోదా లక్ష్మి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతినెలా మొదటి శనివారం భక్తులకు అందజేసే సమాజంలో శాంతి, సౌభాగ్యం కలుగుతాయని ఆకాంక్షించారు. ఈ ప్రసాద పంపిణీలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో శ్రీచెన్నకేశవ స్వామి బోర్డు ఛైర్మన్ కొమెర అనంతరాములు



తిరుమల తిరుపతి దేవస్థాన లడ్డూ ప్రసాదాన్ని ఈ నెల కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, రాష్ట్ర వడ్డెర కార్పొరేన్ డైరెక్టర్, మాచర్ల పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావుల చేతుల మీదుగా భక్తులకు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాల వల్ల ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు బత్తుల ఏడుకొండలు, ఆలయ కమిటీ అధ్యక్షులు ఉప్పుతోళ్ల శ్రీను (కొట్టు శ్రీను), ఉపాధ్యక్షులు ఉప్పుతోళ్ల పెద్దఏడుకొండలు, కోశాధికారి ఉప్పుతోళ్ల శ్రీను (బాబు), సెక్రటరీ మచ్చ బ్రహ్మం, జాయింట్ సెక్రటరీ దేరంగుల చెన్నకేశవులు, కమిటీ సభ్యులు దేరంగుల కాశయ్య, మంజుల శ్రీను, పాల్గొన్నారు.

నరసింహస్వామి ఆలయానికి విరాళం అందజేత

నరసరావుపేట టౌన్, మే 2 ప్రభాతవార్త :: పట్టణంలోని కోట బజార్ సమీపంలో గల పులుపుల వారి వీధిలో వేంచేసియున్న శ్రీ వీరాంజనేయ సహిత శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి జయంతిని గురువారం వైభవంగా నిర్వహించారు. అలాగే స్వామివారి నూతన ఆలయ నిర్మాణం నిమిత్తం శుక్రవారం నరసరావుపేట పట్టణ వాస్తవ్యులు దాసరి శ్రీనివాసరావు ధర్మపత్ని అనురాధ, వీరి కుమారుడు వెంకట హరీష్, కుమార్తె నలిని లు రూ.1,00,116 లు అందజేశారు. ఈ విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. విరాళం అందజేసిన దాతలకు ఆలకమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ

కార్యక్రమంలో వనమా కృష్ణ, వనమా శ్రీనివాసరావు, కొవ్వూరి శివ శీను బాబు తదితరులు పాల్గొన్నారు.

గృహాల మధ్య టెలిఫోన్ టవర్ వద్దు

గురజాల, మే 2 ప్రభాతవార్త : పట్టణంలోని మాచర్ల రోడ్డులో పాత సాంబశివరావు రైస్ మిల్లు స్థలంలో టవర్ ఏర్పాటు చేయుటకు వేగవంతంగా పనులు జరుగుతున్నాయి. సమీపంలో నివాసం ఉంటున్న ప్రజలు గృహాల మధ్యలో టవర్ ఎలా కడతారని శనివారం సాయంత్రం స్పీడ్ బ్రేకర్ సెంటర్లో ర్యాలీ జరిపారు. పక్షుల ప్రాణాలు

కాపాడాలని, నివాసాల మధ్య టవర్ ఏర్పాటు చేయవద్దని నినాదాలు చేస్తూ తహసీల్దార్ దుర్గేష్‌కు వినతిపత్రం అందించారు. తహసీల్దార్ దుర్గేష్ మాట్లాడుతూ టవర్ సంస్థ ప్రతినిధులకు నోటీసులు అందజేస్తామని చెప్పారు.

నరసరావుపేటలో రాష్ట్రస్థాయి యోగాసన కోచ్ ట్రైనింగ్ ప్రోగ్రాం

నరసరావుపేట టౌన్, మే 2 ప్రభాతవార్త : యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి యోగాసన కోచ్ ట్రైనింగ్ ప్రోగ్రాం్ప నిర్వహిస్తున్నారు. మే 1, 2, 3 తేదీలలో పట్టణంలోని ఎం.ఎం కాలేజీలో ఘనంగా నిర్వహించబడుతోంది. ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమానికి రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు ఇద్దరు ప్రతినిధులను ఎంపిక చేసారు. ఎంపికైన వారికి మాత్రమే కోచింగ్ అందిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు రాధిక, రాష్ట్ర కార్యదర్శి ప్రేమ్ కుమార్ హాజరవుతున్నారు. అదేవిధంగా రమణ కార్యక్రమం వివరాలు గురువారం తెలిపారు. ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు, పల్నాడు జిల్లా యోగాసన అసోసియేషన్ అధ్యక్షుడు కొల్లి బ్రహ్మయ్య, జిల్లా కార్యదర్శి ఆనందరాములు , ఎం.ఎం కాలేజీ చైర్మన్ ఎం ఆర్ శేషగిరిరావు మరియు ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ శిక్షణ ద్వారా రాష్ట్రంలో యోగాసన క్రీడలను మరింత అభివృద్ధి చేయడమే లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు.

పల్నాడు జిల్లా వార్త

ప్రజాదర్బార్‌కు వినతుల వెల్లువ

వినుకొండ,మే2,ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా ప్రజా దర్బార్ కార్యక్రమం వల్ల ప్రజలు ఎంతో మేలు జరుగుతుందని సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కోరారు. శనివారం స్థానిక పురపాలక సంఘం కౌన్సిల్ హాల్ నందు జరిగిన ప్రజా దర్బార్‌లో జీ.వీ పాల్గొన్నారు. పట్టణంతోపాటు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి పలు సమస్యలపై వచ్చిన ప్రజల నుంచి జీ.వీ వినతులు స్వీకరించారు. ప్రధానంగా తాగునీరు,మౌలికసదుపాయాలు,కరెంటు,భూ సమస్యలపై ప్రజలు వినతులు అందజేశారు. జీ.వీ ప్రజా సమస్యలను సావధానంగా ఆలకించి సంబంధింత అధికారులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఘనంగా డాక్టర్ కోడెల శివప్రసాద రావు జయంతి వేడుకలు

నరసరావుపేట, మే 2 ప్రభాతవార్త : మాజీ శాసనసభ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాద రావు జయంతి కార్యక్రమం శనివారం గుంటూరు రోడ్డులో ని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని కోడెల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ కోడెల శివప్రసాద్ రావు అసెంబ్లీ స్పీకర్‌గా పార్లమెంటరీ సంప్రదాయాలను పరిరక్షించారని అన్నారు. ప్రజా సమస్యలపై స్పందించే తత్వం ఆయన ప్రత్యేకత అని అన్నారు. ఆయన ఆదర్శాలతో నరసరావుపేట నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. డాక్టర్ కోడెల శివప్రసాద్ రావు తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో కీలక నేతగా సేవలందించారు. స్పీకర్‌గా ఆయన తీసుకున్న నిర్ణయాలు, న్యాయపరమైన విధానాలు యువ నాయకులకు

మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక టీడీపీ సీనియర్ నాయకులు, మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కోడెల సేవలను స్మరించుకుంటూ ప్రజాసేవకు అంకితమవుతామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు తో పాటు నాయకులు ప్రతిజ్ఞ చేశారు.

పల్నాటి పులి బిడ్డ డాక్టర్ కోడెల శివప్రసాదరావు : చీఫ్‌విప్ జీ.వీ

వినుకొండ,మే2,ప్రభాతవార్త: నవ్యాంధ్ర తొలి స్పీకర్,మాజీ మంత్రి దివంగత డాక్టర్ కోడెల శివప్రసాద్‌రావు 78వ జయంతి వేడుకలు వినుకొండ పట్టణంలో అత్యంత ఘనంగా జరిగాయి. పట్టణంలోని నరసరావుపేట రోడ్డులో ఉన్న కోడెల కాంస్య విగ్రహానికి ప్రభుత్వ చీఫ్‌విప్ జీవి ఆంజనేయులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి విచ్చేసిన ప్రజానీకానికి,నాయకులు,కార్యకర్తలకు పులిహార పంపిణీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీవి ఆంజనేయులు మాట్లాడుతూ కోడెల శివప్రసాద్ అపార రాజకీయ అనుభవంతో పల్నాడు ప్రాంతాన్ని అభివృద్ధి పల్నాటి పులిగా చెరగని ముద్ర వేశారని కొనియాడారు. కార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,ప్రజలు పాల్గొన్నారు.

సీఐ చిన్నమల్లయ్యను సస్పెండ్ చేసిన ఐజి త్రిపాఠి

నరసరావుపేట క్రైమ్, మే 2 ప్రభాతవార్త : వివాదాస్పద సీ.ఐగా పలు కేసుల్లో విచారణ ఎదుర్కొంటున్న చిన్న మల్లయ్య ను రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి సస్పెండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఉత్తర్వులు విడుదల చేశారు. వినుకొండ మండలం బ్రాహ్మణపల్లి లో ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళపై అత్యాచారానికి పాల్పడిన ఘటనలో చిన్న మల్లయ్య పై కేసు నమోదు అయింది. ఈ కేసును వినకుండా సీఐ ప్రభాకర్ విచారణ చేస్తున్నారు. ఆయనపై ఇటీవల సోషల్ మీడియాలో పలువురు మహిళలతో అభ్యంతరకరమైన పరిస్థితుల్లో ఫోటోలు వీడియోలు హల్ చల్ చేస్తున్నాయి. బయటకు రాని అనేక విషయాలు సీఐగా తన ఉద్యోగాన్ని అడ్డం పెట్టుకొని అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. పోలీసుల విచారణకు సహకరించకుండా ఆయన అజ్ఞాతంలోకి వెళ్లారు. ఈ

నేపథ్యంలోనే రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి సస్పెండ్ ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది. పోలీస్ వర్గాల తో పాటు సామాన్య ప్రజల్లోనూ సిఐ మల్లయ్య వ్యవహారం ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది.

మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావుకు సయ్యద్ జిలాని నివాళి

నరసరావుపేట టౌన్,మే 2 ప్రభాతవార్త :: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నరసరావుపేట నియోజకవర్గ ఇన్చార్జి సయ్యద్ జిలాని నివాళులర్పించారు. శనివారం హైదరాబాదులోని జూబ్లీహిల్స్ కన్వెన్షన్ హాల్లో నాదెండ్ల మనోహర్ దశదిన కార్యక్రమం నిర్వహించారు. సయ్యద్ జిలానితో పాటు పల్నాడు జిల్లా జనసేన నాయకులు భాస్కరరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రాష్ట్ర మంత్రి నాదెండ్ల

మనోహర్ కు ఈ సందర్భంగా తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భగవంతుడు వారి కుటుంబానికి మనోధైర్యం ఇవ్వాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు ఈశ్వర్,అచ్చుల సాంబశివరావు, షేక్ అద్రుఫ్,భాష,పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

అగ్రికల్చర్, హార్టికల్చర్, టూరిజం, విద్య, వైద్యం అభివృద్ధి : ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ల, మే 2 ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నియోజకవర్గంలో అగ్రికల్చర్, హార్టికల్చర్, టూరిజం, విద్య, వైద్యం మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడే సాగర్ కెనాల్ పనులను తన సొంత నిధులతో ప్రారంభించినట్లు గుర్తు చేశ్వారు. రైతు లేనిదే ప్రజల మనుగడ లేదన్నారు. పొలాల్లో లింకు రోడ్లు ఎంతో అవసరమన్నారు. గత వైసీపీ ప్రభుత్వ రైతులకు సంబంధించిన ఒక్క పని కూడా చేయలేదన్నారు. మే, జూన్, జూలై నెలలో పొలాల్లో లింకు రోడ్లను పూర్తి చేస్తామన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి తాగునీరు ఇచ్చేలా ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించామన్నారు. నియోజకవర్గంలోని దాచేపల్లి, గురజాల, పిడుగురాళ్ల, మున్సిపాలిటిలకు

నిధులు మంజూరయ్యాయని చెప్పారు. పిడుగురాళ్ల పార్కు అభివద్ధికి కూడా నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. గురజాల, దాచేపల్లిలలో మున్సిపాలిటి బిల్డింగ్‌లకు రూ. 2 కోట్ల చొప్పున కేటాయించామన్నారు. తహసీల్దార్ ఆఫీస్ కూడా కొత్త బిల్డింగ్ నిర్మించేందుకు కమ్యూనిటి హెల్త్ సెంటర్‌ను నిర్మిస్తామన్నారు. నియోజకవర్గంలోని కమ్యూనిటి సెంటర్‌ను మున్సిపల్ కార్యాలయం అధికారులతో సందర్శించామని, వాటన్నింటిని అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రంలో మంజూరైన మెడికల్ కాలేజీల్లో పిడుగురాళ్ల మంజూరు అయిన మెడికల్ కాలేజీ త్వరిత గతిన పూర్తవుతుందన్నారు. గతంలో ఆగిపోయిన పనులు కూడా పూర్తి చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టల్స్‌లో విద్యార్థులకు మంచినీరు అందించేందుకు వాటర్ ప్లాంట్లను సమకూరుస్తున్నామన్నారు. నియోజకవర్గంలో టూరిజం అభివృద్ధి చెందేలా దైద, మోర్జంపాడు దేవాలయాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. 2028లో రాబోయే పుష్కరాలకు కృష్ణనది పరివాహంలో ఉన్న దేవాలయాలకు నిధులను మంజూరు చేయించి అభివృద్ధి పరుస్తామన్నారు. నియోజకవర్గంలో ఎడ్యుకేషన్, మెడికల్, హెల్త్, అగ్రికల్చర్, టూరిజం అభివృద్ధి చేస్తే నియోజకవర్గంలో ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖామంత్రి లోకేష్‌లతో చర్చించానన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి వైసీపీ నేతలు విషం కక్కుతున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో ఉన్న కంపెనీలకు తరిమిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. యువ నేత లోకేష్ గూగుల్ కంపెనీ ఆంధ్రప్రదేశ్‌కు వచ్చేలా చేశారన్నారు. దీన్ని వైసీపీ ప్రభుత్వంలోనే తీసుకొచ్చినట్లు ఆపార్టీ నేతలు మాట్లాడడం సిగ్గు చేటన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది కూడా వైసీపీ నేతలే అంటారేమోనని హేళన చేశ్వారు. వైసీపీ ఎన్నికలకు ముందు ఒక మాట, ఎన్నికల తరువాత ఒక మాట మాట్లాడి ప్రజలను మోసం చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రజలు 151 నుంచి 11 సీట్లకు పరిమితం చేసి గుణపాఠం చెప్పారన్నారు. చంద్రబాబు జన్మదినంకు రూ.50 లక్షలకు అన్నదానం కార్యక్రమానికి ఇస్తే జగన్ పుట్టిన రోజుకు మేకపోతుల కోసి రక్తాభిషేకం అంటూ రపా రపా అంటూ ఫ్లెక్సీలు వేయడం వారి సైకో మనస్తత్వానికి నిదర్శనమన్నారు. వైసీపీ నేత జగన్ సొంత చెల్లిని, తల్లిని ఆస్థికోసం బయటకు నెట్టడం రెండు రాష్ట్రాల ప్రజలకు తెలుసన్నారు. వైసీపీ సోషల్ మీడియా సజ్జల భార్గవ్‌రెడ్డి .. చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్, బీజేపీ నేతలపై నీచ పోస్టులు పెట్టడం వారి సంస్కృతికి నిదర్శనమన్నారు. వైసీపీకి చెందిన సోషల్ మీడియాలో భార్గవ్‌రెడ్డి, వరల రవీంద్రారెడ్డి అనే వ్యక్తులు వైస్ షర్మిల, విజయమ్మలపై పెట్టే పోస్టులను చూసి జగన్ ఖండించకపోవడం అతని సైకో మనస్తత్వానికి నిదర్శనమన్నారు. తన బాబాయిని గొడ్డలిపోటుతో చంపి గుండెపోటు అని సృష్టించి నారాసుర రక్తచరిత్ర అంటూ తన మీడియాలో చెప్పడం సిగ్గు చేటన్నారు. గురజాల వైసీపీ నాయకులు ప్రెస్‌మీటింగ్ పెట్టి షర్మిలను దాన్ని అనడం ఆ పార్టీ నాయకులు సైకో మనస్తత్వాలకు నిదర్శనమన్నారు. ప్రకృతి అలాంటి వారికి గుణపాఠం చెబుతుందన్నారు. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం గురజాల నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపిస్తుందన్నారు. ఎమ్మెల్యే యరపతినేని వెంట మున్సిపల్ ఛైర్మన్ కొత్త వెంకటసుబ్బారావు, టీడీపీ అధ్యక్షుడు పిల్లి చెన్నారావు, మండల అధ్యక్షుడు గండికోట వెంకటేశ్వర్లు, జనసేన మండల అధ్యక్షుడు రమేష్‌బాబు, సర్వేశ్వరరావు, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి కనిగిరి శ్రీనివాసరావు, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు పాండురంగ శ్రీనివాసరావు, మార్కెట్‌యార్డు ఛైర్మన్ తురకా వీరస్వామి, సైదా, షేక్ బాబావలి తదితరులు ఉన్నారు.

ఎంఏఎం ఉమెన్స్ ఇంజినీరింగ్ కాలేజీలో
వెబ్ అండ్ ఏఐ ఫండమెంటల్స్" పై వర్క్‌షాప్ విజయవంతం

నరసరావుపేట టౌన్, మే 2 ప్రభాతవార్త : ఎంఏఎం ఉమెన్స్ ఇంజినీరింగ్ కాలేజీలో" వెబ్ అండ్ ఏఐ ఫండమెంటల్స్ పై రెండు రోజుల వర్క్‌షాప్ ను మే 1, 2 తేదీలలో విజయవంతంగా నిర్వహించినట్లు కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య తెలిపారు. ఈ వర్క్‌షాప్‌ను స్వేచ్ఛ ఆంధ్రప్రదేశ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్‌గా నాగమల్లేశ్వరి, శివ పాల్గొని వెబ్ టెక్నాలజీలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రాథమిక అంశాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు. విద్యార్థులు ప్రాక్టికల్ సెషన్ల ద్వారా ప్రత్యక్ష అనుభవాన్ని పొందుతూ తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ మేదరమెట్ల శేషగిరిరావు మాట్లాడుతూ

భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వెబ్ టెక్నాలజీలకు పెరుగుతున్న ప్రాధాన్యత దృష్ట్యా విద్యార్థులు ఇటువంటి వర్క్‌షాప్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. సాదినేని రామారావు మాట్లాడుతూఈ వర్క్‌షాప్ విద్యార్థులకు సిద్ధాంతంతో పాటు ప్రాయోగిక జ్ఞానాన్ని అందించిందన్నారు. వెబ్ అభివృద్ధి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రాథమికాలను స్పష్టంగా అర్థం చేసుకునేలా ఈ కార్యక్రమం సహాయపడిందని తెలిపారు. ఇటువంటి వర్క్‌షాప్స్ విద్యార్థుల సృజనాత్మకత, నైపుణ్యాల అభివృద్ధికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్లేస్మెంట్స్ ఆఫీసర్ ప్రొఫెసర్ జె. రవిశంకర్, ఎస్.ఈ విభాగాధిపతి రాధికా సమర్థవంతంగా నిర్వహించారు. వర్క్‌షాప్ ముగింపు సందర్భంగా పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.

చిన్న తురకపాలెం గ్రామంలో కిషోరి వికాసం

నరసరావుపేట టౌన్, మే 2 ప్రభాతవార్త:: మండలంలోని చిన తురకపాలెం గ్రామంలో శనివారం కిషోరి వికాసం వేసవి కాలం ప్రత్యేక శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిపిఓ శౌరి రాజు హాజరయ్యారు. అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్వైజర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. కిషోరి వికాసం కార్యక్రమం ప్రత్యేకతలను తెలియజేశారు. మే

ఒకటో తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు ప్రతి మంగళ,శుక్రవారం లో జరుగుతాయని తెలియజేశారు. ప్రధానంగా 11 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వయసు ఉన్న చిన్నారులకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆడపిల్లలకు ప్రత్యేకంగా సఖి గ్రూపును,మగ పిల్లలకు యువ గ్రూపును ఏర్పాటు చేశారు. ఆయా గ్రూపుల ప్రాధాన్యతను తెలియజేశారు.

చలివేంద్రం ప్రారంభించిన ప్రత్తిపాటి

చిలకలూరిపేట, మే 2, ప్రభాతవార్త: స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆర్యవైశ్య కళ్యాణమండపం వద్ద కళ్యాణమండపం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంచినీటి చలివేంద్రాన్ని మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. చౌత్రా కూడలిలోని కళ్యాణమండపం వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించి, ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. మంచినీటి చలివేంద్రాలు అందుబాటులో ఉండటం వల్ల ఎంతోమంది బయట ప్రాంతాల నుంచి వచ్చే వారికి, పరిసర ప్రాంతాలలో పనుల కోసం వచ్చిన

వారికి ఉపయోగకరంగా ఉంటుందని, ఎండల తీవ్రతతో అల్లాడిపోతున్న పేద ప్రజల దాహార్తి తీర్చేందుకు దాతలు తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలని ప్రత్తిపాటి సూచించారు.

8page gnt fff:8page gnt fff.qxd 02-05-2026 23:07 Page 1

బాపట్ల జిల్లా వార్త

ప్రమాదకరంగా మెట్ట గౌడ పాలెం ఆర్ అండ్ బి రహదారి

చెరుకుపల్లి, మే 2 ,ప్రభాతవార్త: మండలంలోని బలుసులపాలెం నుండి మెట్ట గౌడ పాలెం వెళ్లే ఆర్ అండ్ బి రహదారి ప్రమాదకరంగా మారింది. రోడ్డుకు ఇరువైపులాకోతకు గురై వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుందని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పలుచోట్ల ప్రధాన రహదారి సైతం కోతకు గురి కావడంతో ఎదురెదురు వాహనాలు సైతం తప్పుకోలేని పరిస్థితి నెలకొంది. రోడ్డుకు ఇరువైపులా పంటచేలు ఉండటంతో పలుచోట్ల రైతులు సైతం రోడ్డు మార్జిన్ లో ఉన్న మట్టిని నాగలితో తవ్వుతుండడంతో ఈ పరిస్థితి నెలకొంది. దీనికి తోడు రోడ్డు ఐదు నుంచి ఆరు అడుగులు ఎత్తుగా ఉండడంతో వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు ఏమాత్రం ఆదమరిచినా తమ వాహనాలు ప్రమాదాల బారిన పడతాయని భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. బలుసుల పాలెం ,మెట్ట గౌడ పాలెం, గంజిరబోయినవారిపాలెం గ్రామాలకు ప్రధాన రహదారిగా ఉన్న ఈ ఆర్ అండ్ బి రహదారిని విస్తరించి రోడ్డు అభివృద్ధి చేయాలని పలుమార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకున్న దాఖలాలు లేవని ఆయా గ్రామాల ప్రజలు, ప్రయాణికులు, వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డును విస్తరించి అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

వైభవంగా శ్రీ సీతారామస్వామి రధోత్సవం

నిజాంపట్నం, మే 2, ప్రభాతవార్తః మండలంలోని ముత్తుపల్లిలో వేంచేసియున్న శ్రీ సీతారామస్వామి వార్ల రధోత్సవం శుక్రవారం రాత్రి అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివార్లకు ప్రత్యేక పూజాది కార్యక్రమాలను ఆలయ అర్చక స్వాములు శాస్త్రోక్తంగా వైభవంగా జరిపించారు. మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజాది కార్యక్రమాలను జరిపించారు. అనంతరం రధోత్సవాన్ని పురవీధులలో నిర్వహించారు. వేలాది మంది భక్తులు స్వామివారికి పసుపు,

కుంకుమ,పూలు, పండ్లు కొబ్బరికాయలు సమర్పించుకున్నారు. గ్రామ, మండల, జిల్లా , రాష్ట్ర, దేశ ప్రజలను స్వామివారు ఎల్లవేళలా కాపాడాలని ప్రజలు కోరుకున్నారు.

సూర్యలంకకు గోవా కళ..

బాపట్ల. మే2. ప్రభాతవార్త ప్రతినిధి: బాపట్ల తీర ప్రాంతం గోవాను తలపించేలా అంతర్జాతీయ హంగులతో ముస్తాబవుతోంది. పర్యాటక రంగంలో సూర్యలంక బీచ్‌ను అగ్రగామిగా నిలిపేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాయని బాపట్ల పార్లమెంటు సభ్యులు, పార్లమెంటరీ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన బాపట్ల

శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ రాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్‌తో కలిసి బీచ్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బీచ్‌లో నిర్మిస్తున్న స్నానపు గదులు, మహిళలకు ప్రత్యేక వసతులు, ఫుడ్ కోర్టులు, విశాలమైన పార్కింగ్ స్థలాలను కలెక్టర్ వినోద్ కుమార్ ఎంపీ, ఎమ్మెల్యేలకు మ్యాప్ ద్వారా వివరించారు. తుపాను రక్షణ భవనంలో పర్యాటకుల కోసం అత్యాధునిక ప్రథమ చికిత్స కేంద్రం, విలువైన వస్తువులను భద్రపరుచుకోవడానికి లాకర్ల సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ప్రమాదాల నివారణకు ప్రత్యేక వాచ్ టవర్లను ఏర్పాటు చేసి, పర్యాటకుల రక్షణకు పెద్దపీట వేస్తున్నామన్నారు. స్వదేశీ దర్శన్ 2.0తో సరికొత్త సొబగులు:అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం స్వదేశీ దర్శన్ 2.0 కింద రూ. 97.52 కోట్ల భారీ గ్రాంటును మంజూరు చేసిందని వెల్లడించారు. ఈ నిధులతో సూర్యలంకను ఒక ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఖిఖిబీచ్‌ను విభిన్న జోన్లుగా విభజించి, గోవా తరహాలో పర్యాటకులకు అనుభూతిని కలిగిస్తామన్నారు. పర్యాటక రంగం అభివృద్ధి చెందితే స్థానిక యువతకు ఉపాధి పెరగడంతో పాటు రాష్ట్ర తలసరి ఆదాయం కూడా జరుగుతుందన్నారు. సందర్శకుల వినోదం కోసం బీచ్‌లో జెట్ స్కీలు, ఏటీవీ బైక్‌లను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ కృష్ణప్రసాద్ సముద్రంలో జెట్ స్కీపై విహరించగా, ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు ఏటీవీ బైక్‌ను నడిపి పర్యాటకుల్లో ఉత్సాహం నింపారు. అభివృద్ధికి బాటలు వేస్తున్న కూటమి ప్రభుత్వం:ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో నిరక్ష్యానికి గురైన పనులను తాము ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తున్నామన్నారు. సూర్యలంకను ఒక అద్భుతమైన పర్యాటక కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా రిసార్టులు, ఇతర సౌకర్యాలను మెరుగుపరుస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ విజయమ్మ, మెప్మా పీడీ ఆనంద్ పాల్, పంచాయతీరాజ్ ఎస్ఈ రాజన్ బాబు, ఆర్డీవో గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, ఏపీటీడీసీ డీఈ టి.కుమార్ పాల్గొన్నారు.

97.52 కోట్లతో బీచ్ అభివృద్ధి పనులు

స్వదేశీ దర్శన్ 2.0తో పర్యాటక రంగానికి మహర్ద

జేఈ స్కీపై ఎంపీ, ఏటీవీ బైక్‌పై ఎమ్మెల్యే ట్రయల్ రన్

కలెక్టర్‌తో కలిసి పనులను పరిశీలించిన ఎంపీ కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే నరేంద్రవర్మ

స్వర్ణ ప్రకాశ రూపిణిగా భగలాముఖి అమ్మవారి దివ్య దర్శనం

వైభవంగా ప్రాచీన ఆభరణాల శోభాయాత్ర

పిట్టలవానిపాలెం.మే 2: ప్రభాతవార్త: చందోలు గ్రామ దేవత, ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ భగలాముఖి అమ్మవారి వార్షిక ఉత్సవాలు నాలుగవ రోజు అత్యంత వైభవంగా జరిగాయి. శనివారం పవిత్ర ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు ప్రాచీన స్వర్ణ ఆభరణాలతో అలంకృతురాలై, ఖిస్వర్ణ ప్రకాశ రూపిణిఖిగా భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ఈ అద్భుత ఘట్టాన్ని తిలకించేందుకు జిల్లా నలుమూలల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. పోలీసు బందోబస్తు మధ్య ఆభరణాల తరలింపుఉదయం ఆలయ కార్యనిర్వాహణాధికారి జి. నరసింహామూర్తి ఆధ్వర్యంలో దేవాదాయ, రెవెన్యూ, పంచాయతీ అధికారులు మరియు ధర్మకర్తల మండలి సభ్యులు పోలీసు ఎస్కార్ట్‌తో చందోలు స్టేట్ బ్యాంక్ వద్దకు చేరుకున్నారు. బ్యాంక్ మేనేజర్‌కు అనుమతి పత్రాలు సమర్పించి, అధికారిక సంతకాల అనంతరం సీలు చేసిన నగలను స్వీకరించారు. శోభాయాత్రగా ఆలయానికి చేరుకున్న అనంతరం అధికారుల సమక్షంలో బాక్సులను తెరిచి, ప్రాచీన ఆభరణాలను అలంకరణ నిమిత్తం అర్చకులకు అప్పగించారు.అమ్మవారి స్వర్ణాలంకార దర్శనం కోసం ప్రముఖులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి. సుజాత, పెనుగొండ వాసవి పీఠాధిపతులు పరమ శ్రీ ప్రజ్ఞ భారతి స్వామి, బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, డిఆర్ఓ జి. గంగాధర్ గౌడ్,

ట్రాన్స్‌పోర్ట్ డిప్యూటీ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. **ఎమ్మెల్యే విరాళం..** భక్తులకు మజ్జిగ పంపిణీబాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు తన కుటుంబ సమేతంగా అమ్మవారికి పసుపు, కుంకుమలు సమర్పించారు. ఈ సందర్భంగా తమ ట్రస్ట్ ద్వారా రూ. 9 లక్షల వ్యయంతో ప్రత్యేకంగా తయారు చేయించిన గ్రానైట్ రాతి పద్మ పీఠాన్ని, పంచలోహ సింహాలను ఆలయానికి కానుకగా అందజేశారు. కాగా, ఎండ తీవ్రత దృష్ట్యా భక్తుల సౌకర్యార్థం కొనకాల బుల్లిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రం భక్తులకు ఉపశమనాన్ని ఇచ్చింది.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సూపర్నెంట్ ఎం. భాగ్యలక్ష్మి ్మ, తహసీల్దార్ డి. వెంకటేశ్వరరావు, ఎస్ఐ ఎం.వి. శివకుమార్, దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ కలకోట చక్రధర్ రెడ్డి మరియు ఇతర అధికారులు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రచారానికే పరిమితం.. ఆచరణలో శూన్యం

బాపట్ల, మే 2 . ప్రభాతవార్త ప్రతినిధి:మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి అధికార యంత్రాంగం నిత్యం ఊదరగొట్టే నినాదమిది. పచ్చదనం పెంపుపై సామాన్యులకు నీతులు చెప్పే అధికారులు.. తమ సొంత కార్యాలయం వద్దకు వచ్చేసరికి ఆ మాటలను తుంగలో తొక్కారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా గత ఏడాది ఆర్భాటంగా నాటిన మొక్కలు ఇప్పుడు సంరక్షణ లేక ఎండు ముఖం పట్టాయి. జిల్లా పాలనాధికారి కార్యాలయ ప్రాంగణంలోనే ఈ దుస్థితి నెలకొనడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నీరు లేక.. నిలువునా ఎండి!గత ఏడాది పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా కలెక్టరేట్ ఆవరణలో వందలాది పండ్ల మొక్కలను అధికారులు నాటారు. ఇందుకు సంబంధించి లక్షల రూపాయల ప్రజా ధనాన్ని వెచ్చించారు. మొక్కలు నాటిన ఆరంభంలో ఫోటోలకు ఫోజులిచ్చిన అధికారులు, ఆ తర్వాత వాటి సంరక్షణను గాలికొదిలేశారు. తీవ్రమైన ఎండలు తోడవడంతో పాటు, కనీసం నీరు పోసే దిక్కు లేక ఈ మొక్కలు నిలువునా ఎండిపోతున్నాయి. పచ్చదనంతో కళకళలాడాల్సిన కార్యాలయ ప్రాంగణం ఇప్పుడు ఎండిన కొమ్మలతో దర్శనమిస్తోంది. అధికారుల నిరక్ష్యంపై విస్మయంకలెక్టరేట్‌కు వివిధ పనుల నిమిత్తం

వచ్చే ప్రజలు ఈ దృశ్యాలను చూసి ఆశ్చర్యపోతున్నారు. బయట ప్రపంచానికి పర్యావరణం గురించి అవగాహన కల్పించే అధికారులకు, తమ కళ్లెదుటే ఎండిపోతున్న మొక్కలు కనిపించడం లేదా అని ప్రశ్నిస్తున్నారు. ప్రజల డిమాండ్:కోట్లాది రూపాయలు ఖర్చు చేసి చేసే ప్రచారంలో ఉన్న శ్రద్ధ.. మొక్కలను బతికించడంలో లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, మిగిలి ఉన్న మొక్కలకైనా నీరు పోసి కాపాడాలని కోరుతున్నారు.

చట్టాలపై కార్మికులకు అవగాహన అవసరం

రేపల్లె, మే 2, ప్రభాతవార్త: మారిన చట్టాల పట్ల ఆటో డ్రైవర్లు,భవన నిర్మాణ కార్మికులు,వేర్ హౌస్ గోడౌన్ ఇతర రంగాలలో పనిచేస్తున్న కార్మికులు అవగాహన కలిగి ఉండాలని రేపల్లె మండల పారా లీగల్ వాలంటీర్ చెన్ను నాగమల్లేశ్వరరావు అన్నారు.శనివారం రేపల్లె రైల్వేస్టేషన్ వద్ద రేపల్లె మండల న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న చట్టాల గురించి తెలుసుకోవాలన్నారు.ఇటీవల కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 4 లేబర్ కోడ్స్ వలన కార్మికులకు జరిగే నష్టాలు,ప్రయోజనాల గురించి నాగమల్లేశ్వరరావు వివరించారు.మండల పారా లీగల్ వాలంటీర్ రాచాబత్తుని శ్రీనివాసరావు మాట్లాడుతూ చట్టాలకు అనుగుణంగా కార్మికులు నడుచుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ విశ్వనాథపల్లి వెంకటేశ్వరరావు,పోలిమెట్ల

నాగేశ్వరరావు,ఆటో డ్రైవర్లు వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు పోతురాజు నాంచారయ్య,సురేష్,శ్రీను,రవి,వెంకటేష్,కృష్ణ,చందు ఉమామహేశ్వరరావు ,పాండు కృష్ణమూర్తి,శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మెప్మా పీడీకి టూరిజం అదనపు బాధ్యతలు

బాపట్ల, మే 2 . ప్రభాతవార్త ప్రతినిధి: బాపట్ల జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా జిల్లా పర్యాటక శాఖ అధికారిగా (డీటీఓ), మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ (పీడీ) ఆనంద్ పాల్ కి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా ఈ నియామకం చేపట్టినట్లు కలెక్టర్ తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జిల్లాలో ప్రస్తుతం కొనసాగుతున్న పర్యాటక ప్రాజెక్టులను వేగవంతం చేయడం, కొత్త పర్యాటక ప్రాంతాలను గుర్తించి వాటిని అభివృద్ధి పథంలోకి తీసుకురావడమే

లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.జిల్లాలోని పర్యాటక రంగానికి జవసత్వాలు అందించేందుకు, ప్రాజెక్టుల సమర్థ నిర్వహణ కోసం మెప్మా పీడీకి ఈ అదనపు బాధ్యతలు అప్పగించాం. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఆయన ఈ పదవిలో కొనసాగుతారు. కలెక్టర్ జారీ చేసిన ఈ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వచ్చాయి. మెప్మా బాధ్యతలతో పాటు ఇకపై జిల్లా పర్యాటక శాఖ కార్యకలాపాలను కూడా పీడీ పర్యవేక్షించనున్నారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో జిల్లాలో పర్యాటక ప్రాజెక్టుల పనులు మరింత వేగవంతం కానున్నాయని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి హామీ

రేపల్లె, మే 2, ప్రభాతవార్త: రాష్ట్రంలో సాంఘిక శాస్త్రం బోధించే ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జి.మురళీమోహన్ డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ

కమిషనర్ తమీం అన్సారీకి వినతిపత్రం సమర్పించినట్లు మురళీమోహన్ చెప్పారు.సబ్జెక్టుకు తగిన ప్రాధాన్యత,బోధన వనరుల కొరత,పని భారం,పదోన్నతులలో అసమానతలు తదితర సమస్యలను అన్సారీ దృష్టికి తీసుకువెళ్ళినట్లు ఆయన తెలిపారు.సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని హామీనిచ్చారని మురళీమోహన్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ కార్యదర్శి కరిమి రాజేశ్వరరావు పాల్గొన్నారు.

5 ఎకరాల్లో డ్రిప్పు పైపులు..మ్యాట్లు దగ్ధం

కొల్లివర మే 2 ప్రభాతవార్త: మండల పరిధిలోని వల్లభాపురంలో 5 ఎకరాలలో డ్రిప్పు పైపులు,మ్యాట్లు సంబంధిత పరికరాలు దగ్ధం కాగా రూ.10 లక్షలు నష్టం వాటిల్లింది.వివరాల ప్రకారం వల్లభాపురం గ్రామానికి చెందిన వంగా సాంబిరెడ్డి తన సొంత పొలంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా కూరగాయల సాగుతో పాటు వివిధ రకాల పంటలను సాగు చేస్తున్నాడు.కూరగాయల సాగుకు 5 ఎకరాలలో డ్రిప్పు పైపులు,మాట్లు ఏర్పాటు

చేసారు.చుట్టు ప్రక్కల రైతులు మొక్కజొన్న చొప్పకు నిప్పు పెట్టడంతో ఈదురు గాలులకు ఆ నిప్పు రవ్వలు తన 5 ఎకరాల పొలంలో ఏర్పాటు చేసిన డ్రిప్పు పైపులు,మ్యాట్లు పూర్తిగా దగ్ధం కావటంతో రూ.10 లక్షలు నష్టం వాటిల్లినట్లు రైతు వంగా సాంబిరెడ్డి తెలిపారు.

జిటలైజేషన్‌లో ల్యాబ్ టెక్నీషియన్లు నైపుణ్యం పెంచుకోవాలి

జిల్లా మలేరియా అధికారి వి. నాగార్జున రావు ఆదేశం

పారదర్శకంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి

బాపట్ల. మే2. ప్రభాతవార్త ప్రతినిధి: మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రభుత్వ ఆసుపత్రులలోని ల్యాబ్ టెక్నీషియన్లు డిజిటలైజేషన్ ప్రక్రియపై పట్టు సాధించాలని జిల్లా మలేరియా అధికారి వి. నాగార్జున రావు సూచించారు. శనివారం స్థానిక కార్యాలయంలో నిర్వహించిన ల్యాబ్ టెక్నీషియన్ల నెలవారీ సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు సరైన వ్యాధి నిర్ధారణ చేయడంలో ల్యాబ్ టెక్నీషియన్ల పాత్ర కీలకమన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈహెల్త్ రికార్డ్స్ నిర్వహణలో మరింత వృత్తి నైపుణ్యాన్ని ప్రదర్శించాలని, ఆన్‌లైన్ విధానంలో రికార్డులను పగడ్బందీగా నమోదు చేయాలని

ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ మోనిక మాట్లాడుతూ.ల్యాబ్ టెక్నీషియన్లు అంకితభావంతో పనిచేయాలని కోరారు. ప్రైవేటు ఆసుపత్రులకు ఏమాత్రం తీసిపోని విధంగా, అత్యంత పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి ప్రజల్లో ప్రభుత్వ వైద్యంపై నమ్మకాన్ని పెంచాలన్నారు. సరైన సమయంలో రిపోర్టులు అందించడం ద్వారా రోగులకు సత్వర చికిత్స అందుతుందని ఆమె పేర్కొన్నారు.63 రకాల పరీక్షలు అందుబాటులో ఉండాలన్నారు.ఆర్.బి.ఎస్.కె జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ లలిత రాజేశ్వరి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ల్యాబ్‌లలో 63 రకాల పరీక్షలు నిరంతరం అందుబాటులో ఉండాలన్నారు. మందులు లేదా కిట్ల కొరత రాకుండా ముందస్తుగా ఇండెంట్లు పెట్టాలని సూచించారు. ముఖ్యంగా క్షయ .కుష్టు వంటి వ్యాధి నిర్ధారణ పరీక్షలను నిర్దేశిత ప్రమాణాల ప్రకారం చేయాలని స్పష్టం చేశారు.ఈ సమీక్షా సమావేశంలో అసిస్టెంట్ మలేరియా అధికారి ఖదీర్, సబ్ యూనిట్ అధికారి షకీల్, పట్టణ మలేరియా పర్యవేక్షకులు రాంబాబు, జిల్లా మలేరియా కార్యాలయ ల్యాబ్ టెక్నీషియన్ సత్యమరాజు కూరపాటి మరియు వివిధ ఆరోగ్య కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

రేపల్లె, మే 2, ప్రభాతవార్త: పట్టణంలో ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు రేపల్లె విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.శ్యామ్ సుధాకర్‌బాబు శనివారం తెలిపారు.నూతన విద్యుత్ లైన్లు ఏర్పాటులో భాగంగా రైల్వే స్టేషన్ నుండి పెద్ద మసీదు సెంటరు వరకు తాలుకాలోని ప్రభుత్వ కార్యాలయాలు,నేతాజీ నగర్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయమేర్పడుతుందని చెప్పారు.ఈ అసౌకర్యానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

జాతీయ ఉత్తమ కళాకారుడు సత్యసాయిబాబుకు సత్కారం

రేపల్లె, మే 2, ప్రభాతవార్త: కొబ్బరి చిప్పలతో కళాకృతులను ఆవిష్కరిస్తూ ప్రతిభను చాటుతూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్న జాతీయ ఉత్తమ కళాకారుడు అవార్డు గ్రహీత,లిమ్కా

బుక్ రికార్డ్ గ్రహీత వల్లభనేని సత్యసాయిబాబును భట్టి ప్రోలు మండలంలోని ఐలవరంకు చెందిన యునెస్కో క్లబ్ ఘనంగా సత్కరించింది.స్వామి వివేకానంద అవార్డును అందజేశారు.సత్యసాయిబాబు సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా సంస్కృతి అధ్యక్షుడు పి.సత్యనారాయణ,ఎం.కోటేశ్వరరావు, బి.విజయలక్ష్మి,వెంకటేశ్వర్లు, బి.శ్రీనివాసరావు,ధర్మ ప్రచారక్‌లు జంజనం హేమశంకరరావు,చింతల మురళీకృష్ణ,వేల్పూరి శ్రీనివాసరావు, కె.రవికుమార్,బి.శ్రీనివాసరావు ,కె.భార్గవి,ఎస్.నిర్మల జ్యోతి,అనూష,బి.శ్రీదేవి,వి. అనసూయ,లక్ష్మి తదితరులు సత్యసాయిబాబును అభినందించారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

తూనుగుంట్ల కాశీవిశ్వనాథగుప్తా

రేపల్లె, మే 2, ప్రభాతవార్త: వేసవి కాలంలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు రద్దీగా ఉండే ప్రాంతాలలో ఉచిత మంచినీటి కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని తాజా మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ తూనుగుంట్ల కాశీవిశ్వనాథగుప్తా అన్నారు.పట్టణంలోని రింగురోడ్ సెంటరులో దాసరి స్వతంత్రప్రసాద్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని లప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా నిరతికి,సమాజ శ్రేయస్సుకు నిదర్శనంగా సిసిఆర్‌టి అవార్డు గ్రహీత,లయన్ దాసరి స్వతంత్రప్రసాద్ మెమోరియల్ ట్రస్టు పనిచేయడం ప్రశంసనీయ

మన్నారు.విద్యావేత్తగా ప్రజల మనసులో చెరగని ముద్ర వేసుకున్న స్వతంత్రప్రసాద్ ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించారని కాశీవిశ్వనాథ గుప్తా గుర్తుచేశారు.స్వతంత్రప్రసాద్ జీవిత కాలంలో చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.దాసరి స్వతం త్రప్రసాద్ మెమోరియల్ ట్రస్టు అధ్యక్షురాలు దాసరి ఝాన్సీలక్ష్మి మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ సంవత్సరం నుంచి దాసరి స్వతంత్రప్రసాద్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో చలివేంద్రాల నిర్వహణ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని ఆమె చెప్పారు.సేవా కార్యక్రమాల ద్వారా స్వతంత్రప్రసాద్ ప్రతిష్టను మరింత పెంపొందించేందుకు వారి ఆశయాల సాధనకు పాటుపడతామని ఝాన్సీలక్ష్మి స్పష్టం చేశారు.చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చిమటా లక్ష్మి,దూళ్ళ శ్రీలక్ష్మి, డి.రాంబాబు,డి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల రూపకల్పనకు జనగణన కీలకం : తహశీల్దార్

రేపల్లె, ఏ ప్రిల్ 29, ప్రభాతవార్త: జనగణన అనేది దేశాభివృద్ధితోపాటు ప్రభుత్వ పథకాల రూపకల్పనకు అత్యంత అవసరమని రేపల్లె మండల తహశీల్దార్ మోర్ల శ్రీనివాసరావు చెప్పారు.భారతదేశంలో 16వ జనాభా గణన ప్రక్రియ ప్రారంభమైనదని మే 31వ తేదీ వరకు ఇంటింటి సర్వే జరుగుతుందని తెలిపారు.ప్రస్తుతం డిజిటల్ పద్ధతిలో సెల్ఫ్ ఎన్యూమరేషన్ సౌకర్యంతో సర్వే కొనసాగుతున్నదన్నారు.3 బ్యాచీలలో 126 మంది ఎన్యుమరేటర్లు,సూపర్ వైజర్లకు రేపల్లె మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణనిచ్చామని చెప్పారు.బ్లాక్ మ్యాపులను సిద్ధం చేసుకుంటారని చెప్పారు.మే 4వ తేదీ నుండి హౌస్ లిస్టింగ్ ఆపరేషన్ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహిస్తారని ఆయన తెలిపారు. నిబంధనల ప్రకారం ప్రతి ఇంటికి వెళ్ళి 33 అంశాలకు సంబంధించిన వివరాలు సేకరిస్తారని తెలిపారు.గృహ స్థితి,జనాభా,మతం,విద్య,ఆర్థిక కార్యకలాపాలు తదితర వివరాలను నమోదు చేస్తారని చెప్పారు. గత నెల

16వ తేదీ నుంచి మొదటిసారిగా ఆన్‌లైన్‌లో సొంతంగా వివరాలను నమోదు చేసుకునే విధానం అమలులోకి వచ్చినదన్నారు.అంతిమంగా ఈ డేటా ఐడిని ఎన్యుమరేటర్ పరిశీలించి యాప్‌లో భద్రపరుస్తారని చెప్పారు.ఆ తరువాత డేటాను ఇంకెవరూ చూసేందుకు వీలుండదన్నారు.ప్రజలు అపోహపడాల్సిన అవసరంలేదని చెప్పారు.ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.ఈ డేటాను ఎవరికీ పంపకూడదని సూచించారు.ప్రస్తుతం రేపల్లె మండలంలో 71 వేల మంది జనాభా ఉన్నారని తెలిపారు.రేపల్లె నియోజకవర్గంలో 2 లక్షల 28 వేల 14 మంది ఓటర్లు ఉంటే రేపల్లె రూరల్ మండలంలో 48,869 ఓటర్లు,రేపల్లె పట్టణంలో 37,022 ఓటర్లు, నగరం మండలంలో 42,530 ఓటర్లు, నిజాంపట్నం మండలంలో 50,400 ఓటర్లు, చెరుకుపల్లి మండలంలో 49,193 ఓటర్లు ఉన్నారని శ్రీనివాసరావు వివరించారు.కోర్టు పరిధిలో ఉన్న సమస్యలు మినహా ఎటువంటి సమస్యలైనా తమ దృష్టికి వస్తే పరిశీలించి గ్రీవెన్స్‌లో పరిష్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు.

మాజీ ముఖ్యమంత్రి నాదెండ్లకు నివాళి

రేపల్లె, మే 2, ప్రభాతవార్త:ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు మృతికి రేపల్లె చైతన్య వేదిక,తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారం నివాళులర్పించారు.హైద్రాబాద్‌లోని నాదెండ్ల నివాసానికి వెళ్ళి భాస్కరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి సంతాపం ప్రకటించారు.రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల

మనోహరరావును కలుసుకుని తండ్రి నాదెండ్ల భాస్కరరావు భౌతికంగా దూరమైనందుకు ప్రగాఢ సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో రేపల్లె చైతన్య వేదిక అధ్యక్షుడు కొండపల్లి వెంకటేశ్వరరావు,తెలుగుదేశం నాయకులు పాతూరి రాము,వెంకట్,ప్రభాకర్,వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇరాన్ అణ్వస్త్ర తయారీని ఆపాం

యుద్ధం చేయకపోతే ఇజ్రాయెల్, ఐరోపా దేశాలు పేలిపోయేవి

సైనిక చర్యతో ఇరాన్ నాశనమైంది: ట్రంప్

ఫ్లోరిడా, మే 2: యుద్ధం తర్వాత ఇరాన్ నాయకత్వం బలహీనపడిందని, ఆ దేశ సైనిక సామర్థ్యం గణనీయంగా క్షీణించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఫ్లోరిడాలో ఆయన మాట్లాడుతూ, ఇరాన్‌పై దాడి చేసి ఆ దేశం అణ్వాయుధాలను తయారు చేయకుండా అడ్డుకున్నామని తెలిపారు. ఒకవేళ తాను అలా చేయకపోయి ఉంటే పశ్చిమాసియా, యూరప్ దేశాలు ముక్కలైపోయేవని అన్నారు. ఇరాన్ అనే అందమైన దేశంలోకి వెళ్లి వారి వద్ద అణ్వాయుధాలు లేవని మనం నిర్ధారించుకోవాలని వ్యాఖ్యానించారు. బీ2 బాంబర్లతో వారిని అడ్డుకున్నట్లు చెప్పారు. అమెరికా అలా చేయకపోయి ఉంటే వారి వద్ద అణ్వాయుధాలు ఉండేవని, అప్పుడు ఇజ్రాయెల్, పశ్చిమాసియాతో సహా యూరప్ దేశాలు ముక్కలుగా పేలిపోయి ఉండేవని వ్యాఖ్యానించారు. తమ సైనిక చర్యతో ఇరాన్ నాశనమైందని అన్నారు. వారి వైమానిక, నౌకాదళాలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయని అన్నారు.

శాంతిచర్చలు తాను ఆశించినవిధంగా జరగడం లేదని అన్నారు. యుద్ధం కారణంగా చమురు ధరలు పెరిగాయని, యుద్ధం ఆగిపోతే తగ్గుతాయని పేర్కొన్నారు. ఇరాన్ తమతో ఒప్పందం చేసుకోవాలనుకుంటోందని అయితే వారి ప్రతిపాదన సంతృప్తికరంగా లేదని అన్నారు. ఇరాన్‌లో నాయకత్వం విచ్ఛిన్నం అయిందని, అక్కడ నాలుగైదు గ్రూపులు ఉన్నాయని, అందుకే ఒప్పందం విషయంలో గందరగోళం నెలకొందని అన్నారు.

ఇరాన్ అనే అందమైన దేశంలోకి వెళ్లి వారి వద్ద అణ్వాయుధాలు లేదని మనం నిర్ధారించుకోవాలని ట్రంప్ చెప్పారు. బీ2 బాంబర్లతో వారిని అడ్డుకున్నామని, ఒకవేళ తాము అలా చేయకపోయిఉంటే వారి వద్ద అణ్వాయుధం ఉండేదని, ఇజ్రాయెల్, పశ్చిమాసియాతో సహ ఐరోపా దేశాలు ముక్కలు ముక్కలుగా పేలిపోయి ఉండేవని అన్నారు.

ఇరాన్ నాయకత్వం బలహీనపడిందని, ఆ దేశ సైనిక సామర్థ్యం గణనీయంగా క్షీణించిందని తెలిపారు. తమ సైనిక చర్యతో ఇరాన్ నాశనమైందని, వారి వైమానిక, నౌకాదళాలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయని చెప్పారు. శాంతిచర్చలు తాను ఆశించినవిధంగా జరగకపోవడంపై ట్రంప్ అసహనం వ్యక్తంచేశారు. యుద్ధం కారణంగా అంతర్జాతీయంగా నెలకొన్న ఇంధన సంక్షోభంపై మాట్లాడారు. పెట్రోల్ ధరలు ఎక్కువగా ఉన్నాయని, యుద్ధం ముగిసిన వెంటనే పెట్రోల్ ధరలు తగ్గుతాయని అన్నారు.

ఇరాన్ తమతో ఒప్పందం చేసుకోవాలనుకుంటున్నా కానీ వారి ప్రతిపాదన సంతృప్తిగా లేదని చెప్పారు. హర్మూజ్ జలసంధి లో ఇరాన్ ఓడరేవులపై అమెరికా దిగ్బంధనం కొనసాగుతోంది. ఆ దేశానికి చెందిన నౌకలను యూఎస్ దళాలు స్వాధీనం చేసుకున్నాయని అన్నారు. ఇరాన్‌పై దిగ్బంధనాన్ని అమలు చేయడంలో యూఎస్ నౌకాదళాలు సముద్రపు దొంగల్లా పని చేస్తాయని అన్నారు. ఇరాన్‌పై కొనసాగుతున్న దిగ్బంధనం అమెరికాకు మంచి వ్యాపారమని ట్రంప్ అన్నారు.

తాము నౌకలను సీజ్ చేశామని, సరకు, చమురును స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఇది అత్యంత లాభదాయకమైన వ్యాపారమని, తాము పైరేట్స్ లాంటి వాళ్లమని వ్యాఖ్యానించారు. తాము ఇరాన్‌తో ఆటలు ఆడటం లేదని, ఈ విషయంలో చాలా సీరియస్‌గా ఉన్నామని అన్నారు. అమెరికా దిగ్బంధనంవల్ల ఇరాన్‌కు దాదాపు 4.8 బిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో రూ.45 వేల కోట్లకుపైగా) నష్టం వాటిల్లినట్లు పెంటగాన్ అంచనావేసిందన్నారు. దిగ్బంధనం అమల్లోకి వచ్చినప్పటి నుంచి చమురుతో సహా ఇతర నిషేధిత సరకులను రవాణా చేసేందుకు ప్రయత్నించిన 40 కిపైగా నౌకలను యూఎస్ దళాలు దారి మళ్లించాయన్నారు. దాంతో సుమారు 53 మిలియన్ బ్యారెళ్ల ఇరాన్ ముడి చమురు తీసుకెళ్తున్న 31 ట్యాంకర్లు గల్ఫ్‌లోనే నిలిచిపోయాయని పేర్కొన్నది.

మమతకు బిగ్ షాక్

ఇసి సర్క్యులర్‌కు సుప్రీం కోర్టు గ్రీన్ సిగ్నల్

న్యూఢిల్లీ, మే 2: పశ్చిమ బెంగాల్‌లో ఓట్ల లెక్కింపు ప్రక్రియపై తలెత్తిన వివాదంలో టిఎంసి అధినేత్రి, ముఖ్య మంత్రి మమతా బెనర్జీకి సుప్రీం కోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. ఓట్ల లెక్కింపునకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల (పిఎస్‌యు) ఉద్యోగులను మాత్రమే నియమిస్తూ ఎన్నికల సంఘం జారీచేసిన సర్క్యులర్ నిబంధనలకు విరుద్ధం కాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

లెక్కింపు సిబ్బందిని ఒకే వర్గం, అంటే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల నుంచే ఎంపిక చేసే స్వేచ్ఛ ఎన్నికల సంఘానికి ఉందని న్యాయస్థానం పేర్కొంది. అందువల్ల ఆ సర్క్యులర్‌ను తప్పు అని చెప్పలేమని తేల్చిచెప్పింది. అదే సమయంలో, ఏప్రిల్ 13న జారీ చేసిన సర్క్యులర్‌నే అమల్లో ఉంచాలని సుప్రీంకోర్టు వెల్లడించింది. ఓట్ల లెక్కింపు సమయంలో అక్కడ తృణమూల్ కాంగ్రెస్ ప్రతినిధులు కూడా ఉంటారని తెలిపింది. ఈ నేపథ్యంలో టిఎంసి దాఖలు చేసిన పిటిషన్‌పై ఇకపై అదనపు ఆదేశాలు అవసరం లేదని కోర్టు పేర్కొంది. ఓట్ల లెక్కింపులో కేవలం కేంద్ర ప్రభుత్వ సిబ్బందినే నియమించాలని ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ మమతా బెనర్జీ సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ తీర్పును ప్రతిపక్ష బిజెపి, అధికార టిఎంసి స్వాగతించింది. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతి అంశాన్ని రాజకీయం చేస్తూ, న్యాయస్థానాలకెక్కడం తృణమూల్ కాంగ్రెస్‌కు, ఆ పార్టీ అధినేత్రి మమతకు నిత్యకృత్యమైందని బిజెపి పశ్చిమబెంగాల్ అధ్యక్షుడు సమిక్ భట్టాచార్య దుయ్యబట్టారు. ప్రజాస్వామ్యంలో వ్యవస్థలపై నమ్మకం చాలా ముఖ్యమని అభిప్రాయపడ్డారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తారు తీర్పును భట్టాచార్య స్వాగతించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను తృణమూల్ కాంగ్రెస్ స్వాగతిస్తూ, కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌కు ఎదురుదెబ్బ అని ఒక ప్రకటనలో పేర్కొంది. తమ వాదనను సుప్రీంకోర్టు సమర్థించిందని తెలిపింది.

విద్రోహచర్యల అభియోగంపై ఇద్దరికి ఉరి శిక్ష అమలుచేసిన ఇరాన్

టెహ్రాన్,మే 2: యుద్ధ సమయంలోనూ ఇరాన్ తన దేశంలో విద్రోహచర్యలపై ఉక్కుపాదం మోపుతోంది. ఇజ్రాయెల్‌కు గూఢచర్యం చేస్తున్నా రనే ఆరోపణలపై ఇద్దరు వ్యక్తుల్ని ఇరాన్ ప్రభుత్వం ఉరితీసింది. శనివారం ఈ ఘటన జరిగింది. సెంట్రల్ ఇస్ఫాహాన్ ప్రావిన్స్ పరిధిలోని నటాంజ్ న్యూక్లియర్ సైట్ వద్ద యగౌబ్ కరింపోర్, నాజర్ బకర్జాదే అనే ఇద్దరు వ్యక్తుల్ని ఉరితీసినట్లు స్థానిక మీడియా తెలిపింది. ఈ ఇద్దరూ ఇజ్రాయెల్‌కు ఇరాన్‌కు సంబంధించిన రహస్య సమాచారం చేరవేశారని ఇరాన్ ఆరోపించింది. ఇజ్రాయెల్‌కు చెందిన గూఢచార సంస్థ మొసాద్. ఈ సంస్థకు ఈ ఇద్దరూ ఇరాన్ ప్రభుత్వానికి సంబంధించిన వివరాలు, కీలక ప్రదేశాలు, మత సంబంధమైన ప్రదేశాలతోపాటు న్యూక్లియర్ ప్లాంట్‌కు చెందిన సమాచారాన్ని చేరవేశారని ఇరాన్ ప్రభుత్వం ఆరోపించింది. ఈ సమాచారాన్ని వీరు సేకరించి, మొసాద్ అధికారులకు అందజేసినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఈ నేరానికి గాను ఇరాన్ కోర్టు ఇద్దరికి మరణశిక్ష విధించింది. దీంతో శనివారం ఇరువురిని ఉరితీసింది. రెండు వారాల వ్యవధి లోనే ఇలా స్థానికుల్ని ఉరితీయడం ఇది రెండో సారి. గత ఏప్రిల్ 20న కూడా మొహమ్మద్ మాసోమ్ షాహి, హమెద్ వాలిది అనే ఇద్దరు వ్యక్తుల్ని కూడా ఇదే గూఢచర్యం కింద ఇరాన్ ప్రభుత్వం ఉరితీసింది. వీరు ఇరాక్‌తోపాటు విదేశాల్లో శిక్షణ పొంది, ఇరాన్‌లో గూఢచర్యం చేస్తూ, మొసాద్‌కు సమాచారం అందిస్తున్నారని ఇరాన్ ఆరోపించింది. వీరిపై వచ్చిన ఆరోపణల్ని వీరు పని చేసే మొజాహెదిన్ సంస్థ ఖండించింది. మరోవైపు ఇరాన్‌లో అమలవుతున్న మరణ శిక్షలపై ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. గత ఫిబ్రవరి 28న యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు ఇరాన్ ప్రభుత్వం కనీసం 21 మందిని ఉరితీసిందని పేర్కొంది. అలాగే, భద్రతా కారణాలతో నాలుగు వేల మందికిపైగా అరెస్టు చేసినట్లు తెలిపింది. కానీ ఇరాన్ నుంచి అధికారిక ప్రకటన మాత్రం రాలేదు.

హత్యకేసు ఎమ్మెల్యేపై అనర్హత వేటు!

బెంగళూరు, మే 2: హత్య కేసులో దోషిగా నిర్ధారణ అయిన కాంగ్రెస్ ఎమ్మెల్యే వినయ్ కులకర్ణికి ఇటీవల బెంగళూరులోని ప్రజా ప్రతినిధుల కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. దాంతో కర్ణాటక అసెంబ్లీ సెక్రెటరీ వినయ్ కులకర్ణిపై అనర్హత వేటువేశారు. క్రిమినల్ కేసులో శిక్షపడినందుకు వినయ్ కులకర్ణి శాసన సభ సభ్యత్వాన్ని రద్దు చేస్తున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. శిక్ష ఖరారైన ఏప్రిల్ 15 నుంచి ఆరేళ్లపాటు ఆయనపై అనర్హత వేటు అమల్లో ఉంటుందని తెలిపారు. ఒకవేళ హైకోర్టు శిక్షపై స్టే విధించినా, లేదంటే శిక్షను రద్దుచేసినా అతనిపై ఆరేళ్ల తర్వాత నిషేధం తొలగిపోతుందని అసెంబ్లీ సెక్రెటరీ తన ప్రకటనలో స్పష్టంచేశారు. లేదంటే శిక్షాకాలం పూర్తయ్యేవరకు, ఆపైన ఆరేళ్లపాటు ఆయనపై అనర్హత వేటు కొనసాగుతుందని పేర్కొన్నారు. అంటే ఆయన శిక్ష పూర్తిచేసుకుని జైలు నుంచి విడుదలైన తర్వాత కూడా ఆరేళ్లపాటు ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి అనర్హుడని కోర్టు స్పష్టం చేసింది. ధార్వాడ్ అసెంబ్లీ నియోజక వర్గం నుంచి కర్ణాటక అసెంబ్లీ ప్రాతినిధ్యం వహిస్తున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే వినయ్ కులకర్ణికి బీజేపీ నేత యోగేష్ గౌడ హత్య కేసులో యావజ్జీవ కారాగార శిక్షపడింది. యోగేష్ గౌడ 2016లో హత్యకు గురయ్యారు. ఈ హత్య కేసులో దోషులుగా తేలిన అందరికీ బెంగళూరు లోని ప్రజాప్రతినిధుల కోర్టు ఏప్రిల్ 15న శిక్షలు ఖరారు చేసింది. వినయ్ కులకర్ణికి యావజ్జీవ కారాగార శిక్ష విధించింది.

కులం పేరుతో విభజన వద్దు

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సంచలన వ్యాఖ్యలు

నాగ్‌పూర్, మే 2: "ఎవరు కులం గురించి మాట్లాడినా తన్నులు పడతాయని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఘాటుగా స్పందించారు. నాగ్‌పూర్‌లో నిర్వహించిన అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న గడ్కరీ, మరోసారి తనదైన శైలిలో కుల రాజకీయాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. సమాజాన్ని కుల, మతాల పేరుతో విభజించే నాయకులకు హెచ్చరిక జారీ చేస్తూ, ఇలాంటి వ్యాఖ్యలను సహించమని స్పష్టం చేశారు. అభివృద్ధికి కులమతాల అడ్డుగోడలు ఉండవని గడ్కరీ పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే గ్యాస్, పెట్రోల్, డీజిల్ వంటి సౌకర్యాలు హిందువులకు ఏ ధరకు అందుతాయో, ముస్లిములకూ అదే ధరకు అందుతాయని గుర్తుచేశారు.

అభివృద్ధి ఫలాలు అందరికీ సమానంగా లభిస్తున్న వేళ కుల రాజకీయాలకు స్థానం లేదని తేల్చిచెప్పారు. ఈ సందర్భంగా రాజకీయాల్లో కనిపిస్తున్న ద్వంద్వ వైఖరిని కూడా ఆయన ఎండగట్టారు. బహిరంగ వేదికలపై కులాల గురించి మాట్లాడే కొందరు నేతలు, వ్యక్తిగతంగా తనను కలిసినప్పుడు మాత్రం తమ కుటుంబ సభ్యులకు టిక్కెట్లు ఇప్పించమని అడుగుతారని విమర్శించారు. ఇలాంటి ద్వంద్వ ప్రవర్తన గల నాయకులను ప్రజలు ఇప్పటికే గుర్తించారని వ్యాఖ్యానించారు. తాను ఎప్పుడూ నిజాయితీగా, నేరుగా మాట్లాడతానని గడ్కరీ తెలిపారు. తాను చెప్పిన పనిని చేయలేదని ప్రశ్నించే ధైర్యం ఎవరికీ లేదని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇక దేశ నిర్మాణంలో కార్మికుల పాత్రను కూడా ఆయన ప్రశంసించారు. దేశ ప్రగతి కేవలం యంత్రాల వల్ల కాకుండా, లక్షలాది కార్మికుల శ్రమ ఫలితమేనని అన్నారు. రహదారులు, భవనాలు, నీటిపారుదల ప్రాజెక్టులు కార్మికుల కష్టం వల్లే సాధ్యమయ్యాయని కొనియాడారు. దేశాభివృద్ధికి వెన్నెముకలైన కార్మికులకు తగిన గౌరవం, అవకాశాలు కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని గడ్కరీ స్పష్టం చేశారు.

బాంబులు తొలగిస్తుండగా పేలుడు 14 మంది ఐఆర్జీసి గార్డులు మృతి

టెహ్రాన్,మే 2: ఇరాన్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. దేశ వాయవ్య ప్రాంతంలోని జాంజన్ ప్రావిన్స్‌లో సంభవించిన ఓ పేలుడులో 14 మంది ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ సభ్యులు మరణించగా, మరో ఇద్దరు గాయపడ్డారు. ఇటీవలి యుద్ధంలో పేలకుండా మిగిలిపోయిన బాంబులను తొలగిస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది.

జాంజన్ నగర సమీపంలో ఐఆర్‌జీసీకి చెందిన బాంబు నిర్వీర్య బృందాలు క్లియరెన్స్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ ఏడాది జరిగిన యుద్ధంలో అమెరికా, ఇజ్రాయెల్ దళాలు జారవిడిచిన క్లస్టర్ బాంబులు, ఇతర పేలుడు పదార్థాలను గుర్తించి, నిర్వీర్యం చేసే పనిలో ఉండగా ప్రమాదవశాత్తు ఓ బాంబు పేలింది. మరణించిన వారిలో అత్యంత అనుభవజ్ఞులైన, ప్రత్యేక శిక్షణ పొందిన సిబ్బంది ఉన్నారని ఐఆర్‌జీసీ అన్సార్ అల్‌మహదీ యూనిట్ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ యేడాది ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై వైమానిక దాడులు ప్రారంభించడంతో యుద్ధం మొదలైంది. దీనికి ప్రతిగా ఇరాన్ కూడా ఇజ్రాయెల్, ఇతర ప్రాంతాల్లోని అమెరికా స్థావరాలపై దాడులు చేసింది. అనంతరం ఏప్రిల్ 8న కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చింది.

యుద్ధం ముగిసినప్పటికీ, పేలని బాంబుల ముప్పు ఇంకా తొలగిపోలేదని ఈ ఘటన స్పష్టం చేస్తోంది. కాల్పుల విరమణ తర్వాత ఐఆర్‌జీసీకి ఇదే అతిపెద్ద నష్టం. ఇప్పటివరకు దాదాపు 15,000కు పైగా పేలని బాంబులను నిర్వీర్యం చేసినట్లు ఐఆర్‌జీసీ తెలిపింది. జాంజన్ ప్రావిన్స్‌లోనే సుమారు 1,200 హెక్టార్ల వ్యవసాయ భూములు ఈ బాంబుల కారణంగా ప్రమాదకరంగా మారాయని అధికారులు వెల్లడించారు.

తమిళనాట నిలిచిన చిత్రాల షూటింగ్

రెవెన్యూ షేరింగ్ అస్త్రం తెచ్చిన నిర్మాతల సంఘం

అబ్బెబ్బే.. వీలుకాదంటున్న నడిగర్ సంఘం

చెన్నై,మే 2: కోలీవుడ్‌లో మొదలైన ఈ రెవెన్యూ షేరింగ్ చిచ్చు ఇప్పుడు టాలీవుడ్‌లో కూడా హాట్ టాపిక్ అయ్యేలా ఉంది. సినిమా హిట్ అయినా, ఫ్లాప్ అయినా నిర్మాత మాత్రం నష్టపోకూడదనే ఉద్దేశంతో తమిళ నిర్మాతలు తీసుకున్న ఈ నిర్ణయం నిజంగా సాహసోపేతమే. తమిళ చిత్ర పరిశ్రమలో (కోలీవుడ్) షూటింగ్స్ నిలిచిపోయాయి. నిర్మాతలు ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో తమిళ ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ (టిఎఫ్‌పిఎ) సంచలన నిర్ణయం తీసుకుంది. భారీ పారితోషికాల భారం నుంచి నిర్మాతలను గట్టెక్కించేందుకు "రెవెన్యూ షేరింగ్" అనే కొత్త అస్త్రాన్ని తెచ్చారు. ప్రస్తుతం ఉన్న పద్ధతి ప్రకారం సినిమా ఫలితంతో సంబంధం లేకుండా నటులు, దర్శకులు కోట్లలో పారితోషికం తీసుకుంటున్నారు. సినిమా ఫ్లాప్ అయితే నిర్మాత నిండా మునిగిపోతున్నాడు. దీనికి చెక్ పెట్టేందుకు నిర్మాతలు కొత్త డిమాండ్ చేస్తున్నారు. నటులు, దర్శకులకు ముందుగా పారితోషికం ఇవ్వకుండా, సినిమా విడుదల య్యాక వచ్చిన లాభాల్లో వాటాలు మాత్రమే ఇవ్వాలనేది వాళ్ల డిమాండ్. సినిమా విజయం సాధిస్తే అందరికీ లాభాలు వస్తాయి, ఒకవేళ పరాజయం పాలైతే కేవలం నిర్మాత మాత్రమే కాకుండా అందరూ ఆ నష్టాన్ని పంచుకోవాలి. నిర్మాతల ఈ నిర్ణయంతో సుమారు 30కి పైగా చిత్రాల షూటింగ్స్ నిలిచిపోయాయి. పారితోషికాల నియంత్రణ ఉంటేనే కోలీవుడ్ మనుగడ సాధ్యమని టిఎఫ్‌పిఎ బలంగా నమ్ముతోంది. అయితే, ఈ ప్రతిపాదనపై నటుల సంఘం (నడిగర్ సంగం) అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. పారితోషికం కాకుండా కేవలం లాభాల్లో వాటా అంటే నటులపై ఒత్తిడి పెరుగుతుందని వారు వాదిస్తున్నారు.

ఒకవేళ తమిళనాట ఈ రెవెన్యూ షేరింగ్ మోడల్ సక్సెస్ అయితే, ఇది కేవలం కోలీవుడ్‌కే పరిమితం కాకపోవచ్చు. మన టాలీవుడ్ మరియు బాలీవుడ్‌లో కూడా నిర్మాతలు ఇదే బాటలో నడిచే అవకాశం ఉందని చిత్రరంగ నిపుణులుభావిస్తున్నారు. పారితోషికం రూపంలో కాకుండా వాటా రూపంలో ఆదాయం తీసుకోవడం అనేది ఇండియన్ సినిమా భవిష్యత్తును మార్చే అంశంగా కనిపిస్తోంది.

పశ్చిమాసియా దేశాలతో అమెరికా ఆయుధ వ్యాపారం

రూ.81 వేల కోట్లకుపైగా ఆయుధాల సరఫరా

వాషింగ్టన్, మే 2: అమెరికా, ఇజ్రాయెల్ దేశాలకు ఇరాన్‌తో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ అమెరికా ఆయుధ వ్యాపారం ముమ్మరం చేసింది. ఇజ్రాయెల్ సహా పశ్చిమాసియా దేశాలకు భారీగా ఆయుధాలను విక్రయించేందుకు అమెరికా సిద్ధమైంది. ఒకవైపు కాల్పుల విరమణ ఒప్పందం అమలవుతుండగానే ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. ఇజ్రాయెల్, కువైట్, ఖతార్, యుఎఇ లాంటి మిత్ర దేశాలకు దాదాపు 8.6 బిలియన్ డాలర్లకుపైగా (భారత కరెన్సీలో రూ.81 వేల కోట్లకుపైగా) విలువైన ఆయుధాల విక్రయానికి యూఎస్ విదేశాంగశాఖ ఆమోదం తెలిపింది. ఈ ప్యాకేజీలో అనేక అధునాతన సైనిక పరికరాలు ఉన్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ ప్యాకేజీ నుంచి ఖతార్ నాలుగు బిలియన్ డాలర్ల విలువైన పేట్రియాట్ వాయు, క్షిపణి రక్షణ వ్యవస్థలతో పాటు అత్యంత కచ్చితత్వంతో కూడిన లక్ష్యాలను ఛేదించగల ఆయుధ వ్యవస్థలను అందుకో నుంది. కువైట్‌కు సుమారు 2.5 బిలియన్ డాలర్ల ఆయుధాలు వెళ్లనున్నాయి. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్, యూఏఈలకు గైడెడ్ రాకెట్ లాంఛర్లను యూఎస్ విక్రయించనుంది. సాధారణంగా ఆయుధ విక్రయాలను అమెరికా కాంగ్రెస్ రివ్యూ చేస్తుంది. అయితే ట్రంప్ యంత్రాంగం అత్యవసర అధికారాలను ఉపయోగించి త్వరగా ఈ విక్రయాలు జరపాలని నిర్ణయించింది. ఈ చర్యను యూఎస్ విదేశాంగ మంత్రి మార్కో రూబియో సమర్థించుకున్నారు.

మా అధినేత విజయ్‌దే తమిళనాడు సిఎం పీఠం!

పార్టీ చీఫ్ కోఆర్డినేటర్ సెంగొట్టియన్

చెన్నై, మే 2: తమిళనాడు రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రి టివికె అధ్యక్షుడు విజయేనని ఆ పార్టీ ఎగ్జిక్యూటివ్ చీఫ్ కోఆర్డినేటర్ కెఎ సెంగొట్టయ్యన్ చెప్పారు. ఈ ఎన్నికల్లో విజయ్ నేతృత్వంలోని తమ టివికె పార్టీ 234 స్థానాలకుగాను 180 నుంచి 200 నియోజకవర్గాల్లో గెలువబోతున్నదని ఆయన ధీమా వ్యక్తంచేశారు. రాష్ట్రంలో ఏ పార్టీ కూడా మెజారిటీ సాధించదనే పరిస్థితి ఉండదని, తాము మెజారిటీ స్థానాలు గెలిచి సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. ఎన్నికల ఫలితాల అనంతరం కూడా ఏ పార్టీతోనూ పొత్తులు ఉండవని ఆయన అన్నారు. తమ నాయకుడు విజయ్ దూరదృష్టితో పాలన అందిస్తారని సెంగొట్టయ్యన్ చెప్పారు. 2026 ఎన్నికల విజయం తమకు చారిత్రాత్మకమైనదని అన్నారు. విజయ్ రాత్రనక, పగలనక కష్టపడ్డారని, ఎన్నో పరీక్షలను ఎదుర్కొన్నారని, మే 4న విడుదలయ్యే ఎన్నికల ఫలితాల్లో విజయ్ శ్రమకు ఫలితం దక్కబోతోందని వ్యాఖ్యానించారు. ఎన్నికల అనంతరం పొత్తు వార్తలను ఆయన కొట్టిపారేశారు. తమకు స్పష్టమైన మెజారిటీ వస్తుందని, ఏ పార్టీతో పొత్తు పెట్టుకోబోమని అన్నారు. ముఖ్యమంత్రి స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని మెజారిటీ ఎగ్జిట్ పోల్ సర్వేలు తెలిపాయి. అయితే విజయ్ ఈ ఫలితాల అనంతరం కింగ్ మేకర్‌గా నిలుస్తారని టుడేస్ చాణక్య, యాక్సిస్ మై ఇండియా అంచనా వేశాయి. అన్నాడీఎంకే నేతృత్వంలోని ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చే అవకాశం లేదని దాదాపు అన్ని ఎగ్జిట్ పోల్స్ తెలిపాయి. ఈ క్రమంలో సెంగొట్టయన్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

బెంగాల్ ఫలితాలు దుర్గామాత కూడా అంచనా వేయలేరు!

ఎన్నికల ఫలితాలపై సౌరభ్ గంగూలీ

కోల్‌కత్తా, మే 2: పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, చివరికి బెంగాల్ ఆరాధ్య దైవం దుర్గామాత కూడా అంచనా వేయలేరని భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఎన్నికల ఫలితాలపై నెలకొన్న తీవ్ర ఉత్కంఠను గంగూలీ తనదైన శైలిలో అభివర్ణించాడు. గంగూలీ విలేకరులతో మాట్లాడుతూ 2026 బెంగాల్ ఎన్నికల్లో ఎవరు గెలుస్తారని అడిగిన ప్రశ్నకు స్పందించాడు. ఇంతటి క్లిష్టమైన ప్రశ్నకు నేను ఎలా సమాధానం చెప్పగలను సోమవారం బ్యాలెట్ బాక్సులు తెరిచినప్పుడే మనందరికీ సమాధానం తెలుస్తుందని అన్నాడు. ఎన్నికల ఫలితాలు ఎంత అనూహ్యంగా ఉంటాయో చెబుతూ, మమతా దీదీ, మోడీజీ, చివరికి దుర్గామాత కూడా ఫలితాలను అంచనా వేయలేరని చమత్కరించాడు. పశ్చిమ బెంగాల్‌లోని 294 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు విడతల్లో పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. కాగా, దక్షిణ 24 పరగణాల జిల్లాలోని రెండు నియోజకవర్గాల పరిధిలో 15 పోలింగ్ బూత్‌లలో ఎన్నికల సంఘం నేడు రీపోలింగ్ నిర్వహిస్తోంది. ఎల్లుండి ఓట్ల లెక్కింపు జరగనుంది.

అమెరికా మళ్లీ యుద్ధానికి రావొచ్చు...

మేం అన్నింటికీ సిద్ధమే: ఇరాన్

టెహ్రాన్, మే 2: అమెరికా, ఇజ్రాయెల్ తమ దేశంపై మరోసారి దాడులకు దిగే అవకాశం ఉందని ఇరాన్ సైనిక ప్రధాన కార్యాలయ డిప్యూటీ అధికారి మహమ్మద్ జాఫర్ అసదీ ఆరోపించారు. అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు ఏమాత్రం తగ్గడంలేదు. శాంతి ఒప్పందం కోసం ఇరాన్ తాజాగా పంపిన ప్రతిపాదనపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో అసదీ వ్యాఖ్యలు ప్రాముఖ్యత సంతరించు కున్నాయి. అమెరికాతో మళ్లీ యుద్ధం జరిగే అవకాశం ఉందని అన్నారు. అమెరికా మాట మీద నిలబడటం లేదని విమర్శించారు. ఏ ఒప్పందాలకు, వాగ్దానాలకు కట్టుబడి ఉండటం లేదని అన్నారు. చమురు ధరలు తగ్గించడం, తాము సృష్టించుకున్న గందరగోళం నుంచి బయటపడేలా అమెరికా అధికారుల ప్రకటనలు ఉన్నాయని విమర్శించారు. ఈ క్రమంలో తమ దేశంపై మరోసారి దాడులకుదిగే అవకాశం ఉందని ఆయన ఆరోపించారు. శత్రుదేశాలు చేసే ఎలాంటి దాడినైనా తాము ఎదుర్కొంటామని స్పష్టం చేశారు.

షిప్పింగ్ సంస్థలకు అమెరికా హెచ్చరిక

హర్మూజ్ జలసంధి వద్ద ఇరాన్ టోల్ ఫీజు వసూలు చేస్తున్నట్లు వార్తలు రావడంతో అమెరికా స్పందించింది. ఇరాన్ విధించే టోల్ చెల్లిస్తే ఆయా షిప్పింగ్ సంస్థలు తమ ఆంక్షలను ఎదుర్కోవాల్సి వస్తుందని యూఎస్ ట్రెజరీ శాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. ఇరాన్–అమెరికా మధ్య కాల్పులు విరమణ ఒప్పందం కూడా రద్దు కావొచ్చు. ఇదే జరిగితే, ఇరాన్–అమెరికా మధ్య మళ్లీ యుద్ధం ప్రారంభం కావొచ్చన్నారు. ఇరు దేశాల మధ్య ఒప్పందం విషయంలో అమెరికా అంత ఆసక్తిగా లేదని, దీంతో యుద్ధం తప్పక పోవచ్చని ఆయన అన్నారు. అమెరికా ఇటీవల తీసుకుంటున్న చర్యలు, ప్రకటనలు చూస్తే ద్వైపాక్షిక అంశాలపై అమెరికాకు చిత్తశుద్ధి లేదనే విషయం స్పష్టమవుతోందన్నారు. అమెరికా చేసిన ప్రకటనలు ముందుగా చమురు ధరలు తగ్గించేందుకేనని, అలాగే వాళ్లు సృష్టించిన గందరగోళాన్ని తగ్గించేందుకే అని అసాది అన్నారు. చర్చల విషయంలో అమెరికాకు చిత్తశుద్ధి లేకపోవడంతో అమెరికాతో తమ దేశానికి మళ్లీ యుద్ధం తప్పకపోవచ్చని వ్యాఖ్యానించారు. అందుకే యుద్ధం వచ్చినా ఎదుర్కొనేందుకు తమ సైనిక దళాలు పూర్తి సిద్ధంగా, హై అలర్ట్‌తో ఉన్నాయని తెలిపారు.

హిందూ ఇంజనీరింగ్ కళాశాలలో సాఫ్ట్ స్కిల్స్ పై ప్రత్యేక వర్క్ షాప్

గుంటూరు విద్య మే 2 (ప్రభాతవార్త) : హిందూ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం మరియు ఉద్యోగ సిద్ధతను పెంపొందించేందుకు "సాఫ్ట్ స్కిల్స్" పై ఒక ప్రత్యేక వర్క్‌షాప్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ఇన్నోవేషన్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌కు ముఖ్య అతిథిగా శ్రీ. అంబుజాక్షన్ నాయర్ హాజరై విద్యార్థులకు విలువైన మార్గదర్శకత్వం అందించారు. ఆయన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ లో డెలివరీ

మేనేజర్‌గా పనిచేస్తు, పరిశ్రమలో అవసరమైన నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసం, మరియు కెరీర్ పురోగతి గురించి తన అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, డైరెక్టర్, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ అధికారి యశ్వంత్ కాలే, అలాగే వివిధ విభాగాల అధిపతులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం మాత్రమే కాకుండా, సాఫ్ట్ స్కిల్స్ కూడా సమానంగా అవసరమని వారు పేర్కొన్నారు. వర్క్‌షాప్‌లో కమ్యూనికేషన్ నైపుణ్యాలు, టీమ్‌వర్క్, భావోద్వేగ మేధస్సు, ఆత్మవిశ్వాసం మరియు వ్యక్తిగత అభివృద్ధి వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. విద్యార్థులకు ప్రాక్టికల్ సూచనలు ఇవ్వడంతో పాటు, రియల్ టైమ్ ఉదాహరణల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు వర్క్‌షాప్ ద్వారా కొత్త ఆలోచనలు, ప్రేరణ పొందామని తెలిపారు. ముఖ్యంగా కమ్యూనికేషన్ మరియు వ్యక్తిగత అభివృద్ధి అంశాలు తమ భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా కళాశాల నిర్వాహకులు ముఖ్య అతిథిని సత్కరించి, ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. ఈ వర్క్‌షాప్ విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు, వారి కెరీర్ ఎదుగుదలకు పునాది వేస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

హిందూ ఫార్మసీ కళాశాలలో అంతర్జాతీయ నృత్య దినోత్సవ వేడుకలు

గుంటూరు విద్య మే 2 (ప్రభాతవార్త) : స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో అంతర్జాతీయ నృత్య వారోత్సవాల సందర్భంగా నృత్య ప్రదర్శన నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు

మాట్లాడుతూ కళాశాల లోని విద్యార్థులు ఫార్మసి విద్యతో పాటు కల్చరల్ యాక్టివిటీస్ లోనూ నైపుణ్యం సాధించటం సంతోషంగా ఉన్నదన్నారు. నృత్య ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు ప్రోత్సాహక పారితోషికంగా రూ.5,500/ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన అధ్యాపకులు డాక్టర్ జి.ఇందిరాప్రియదర్శిని, డాక్టర్ వి. మోనిక లకు అభినందనలను తెలియచేశారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పొన్నూరు మే 2, ప్రభాతవార్త : ఐడియల్ కాన్వెంట్ 2000 సంవత్సరం 10వ తరగతి విద్యార్థుల ప్రథమ వార్షిక ఆత్మీయ సమ్మేళనం స్థానిక శుభప్రదం ఫంక్షన్ నందు శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐడియల్ కాన్వెంట్ ప్రారంభమైన ఈ సమ్మేళనం నందు విద్యార్థులు కలిసి ఉత్సాహంగా ఉల్లాసంగా సరదాగా ఒకరికొకరు వారి ఈ 26 ఏళ్ల ప్రస్థానంలో వారు సాధించిన పురోగతి పంచుకోవడంతో పాటు చదువుకున్న సమయంలో వారి జ్ఞాపకాలను గుర్తు

నిర్వాహకులు రావులపల్లి సాంబశివరావు , రావులపల్లిఉషారాణిల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఐడియల్ కాన్వెంట్ నడపటం లో వారు చేసిన కృషిని కొనియాడారు. తమ భవిష్యత్తుకు బాటలు వేసిన రావులపల్లి ఉషారాణి ను విద్యార్థులు స్మరించుకున్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకు వెళ్ళటంలో తమ వంతు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐడియల్ కాన్వెంట్ ఉపాధ్యాయులను దృశ్యాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు తమ తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. సుమారు 26 ఏళ్ల తర్వాత చేసుకున్నారు. ఇదే విధంగా అందరూ ఒకరికొకరు సహకరించుకోవటంతో పాటు సమాజసేవ కు తమ వంతు కృషి చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ విధంగా కలుసుకోవటం ఎంతో ఆనందాన్ని కలిగించిందని దీన్ని కొనసాగించుకుందామని నిర్ణయించుకున్నారు. ఇంకా మిగిలిన సభ్యులను కూడా చేర్చే విధంగా ఈచ్ వన్ క్యాచ్ వన్ విధానం ద్వారా సభ్యులను చేర్చుకోవాలని నిర్ణయించారు. 2026 27 ఐడియల్ కాన్వెంట్ విద్యార్థులకు వెల్కమ్ కిట్టు ఇచ్చేందుకు నిర్ణయించడమైంది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేడతాటి సునీల్, మెరిందా, తాళ్లూరి ప్రమీల రాణి, విజేత సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మహోత్తర పోరాటానికి త్యాగానికి చిహ్నం "మేడే"

గుంటూరు కల్చరల్,మే 2,ప్రభాతవార్త : మే డే ఒక మహోత్తర పోరాటానికి, త్యాగానికి చిహ్నామని రోజుకి 8గంటల పని విధానం సాధించుకోవడానికి కార్మికులు చేసిన ఉమ్మడి పోరాట జ్ఞాపకమని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో "మేడే" కార్యక్రమంలో పాల్గొన్న

వక్తలు మాట్లాడుతూ అన్నారు. సంస్థ కార్యాలయంలో మేడే ప్రాధాన్యత-చరిత్ర అన్న అంశంపై జరిగిన కార్యక్రమంలో పలువురు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో విశ్రాంత ఇంజనీర్, విశ్లేషకులు ఎన్. సదాశివం మాట్లాడుతూ శ్రమదోపిడి నుండి బయట పడేందుకు కార్మికులు తమహక్కుల కోసం రక్తం చిందించి పోరాడి సాధించుకున్న రోజే మేడే అన్నారు. 1923నుండి ప్రతి ఏడాది కార్మికులు ఐక్యంగా మేడే ను పాటిస్తున్నారన్నారు. అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ మానవజాతి చరిత్రలో కష్టజీవుల గతిని మేడే మార్చివేసిందన్నారు. మేడే సందర్భంగా తక్షణ డిమాండ్లకు పరిమితం కాకుండా అంతిమ సోషలిస్టు లక్ష్యం గురించి కార్మిక వర్గానికి వివరించాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ నాయకులు ఆర్. వెంకటరత్నం, అవగాహన సంస్థ సీనియర్ సభ్యులు పి. మల్లికార్జునరావు, డేనియేల్ మేడే గీతాలను ఆలాపించారు.

ఎండ తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలి

డాక్టర్ మానస ప్రియదర్శిని.

వట్టిచెరుకూరు, మే 2, (ప్రభాతవార్త) : ఎండ తీవ్రత పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముట్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మానస ప్రియదర్శిని పేర్కొన్నారు. శనివారం వైద్యురాలు ప్రభాతవార్త ప్రతినిధితో మాట్లాడుతూ.. రానున్న మూడు రోజుల్లో 41డిగ్రీల సెల్సియస్ నుండి 54 డిగ్రీల సెల్సియస్

వరకు ఎండ వేడిమి ఉంటుందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ నుండి సంకేతాలు అందినట్లు తెలియజేశారు. ప్రజలు తమ అవసరాల కోసం ఉదయం 11 గంటల లోపే పనులు ముగించుకొని తమ గృహాలకు చేరుకోవాలని సూచించారు.

గుంటూరు తూర్పు, మేడికొండూరు, కొల్లిపర, మంగళగిరి, పొన్నూరు ఫిరంగిపురం, చేబ్రోలు, పెదనందిపాడు, తాడేపల్లి, తాడికొండ, గుంటూరు పశ్చిమ, పెదకాకాని, కాకుమాను, తెనాలి, తుళ్ళూరు, దుగ్గిరాల, ప్రత్తిపాడు మండలాలతో పాటు వట్టి చెరుకూరు మండలంలో కూడా ఈ ప్రభావానికి లోనయ్యే అవకాశం ఉన్నాయని చెప్పారు. అత్యవసర పనులు ఉంటే మినహా ప్రజలు ఎవరు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు తమ గృహాల నుండి బయటకు రావద్దని సూచించారు. అత్యవసర పనులకు బయటకు వస్తే గొడుగు ఉపయోగించాలని, లూజు కాటన్ దుస్తులు ధరించాలని, తగినంత నీటిని తాగాలని సూచించారు. రోజుకు మూడు నుండి నాలుగు లీటర్లు నీరు, ఓఆర్ఎస్, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, పండ్ల రసాలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. ఆహారంలో పచ్చి ఉల్లిపాయ, నిమ్మరసం, పుచ్చకాయ వంటి పండ్లను చేర్చుకోవడం మంచిది. ఆల్కహాల్, కెఫిన్, కూల్ డ్రింక్స్ తీసుకోవద్దని, ఇవి నిర్జలీకరణానికి దారితీస్తాయన్నారు. చిన్నారులు, వయస్సు పైబడిన వారు బయటకు వెళ్లకుండా కుటుంబ సభ్యులు చూడాలని చెప్పారు. డీ హైడ్రేషన్ కు గురికాకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎండలో బయటకు వెళ్లేటప్పుడు టోపి, తలపాగా వంటివి ధరించాలని, చెవుల్లోకి వేడిగాలి వెళ్ళకుండా జాగ్రత్త పడాలని, కళ్ళ రక్షణ కోసం సన్ గ్లాసెస్ ఉపయోగించాలన్నారు. గుండె సంబంధిత వ్యాధులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగవద్దని పేర్కొన్నారు. తీవ్రమైన తలనొప్పి, వాంతులు, కళ్ళు తిరగటం, చర్మము ఎర్రబడటం, చెమట పట్టకపోవడం వంటివి వడదెబ్బ లక్షణాలని తెలియజేశారు. ఈ లక్షణాలు కనిపించిన వెంటనే బాధితుడుని చల్లని ప్రదేశానికి చేర్చి వంటిపై తడిగుడ్డ కప్పి, ఫ్యాన్ కింద పడుకోబెట్టాలన్నారు. బాధితులు స్పృహ కోల్పోతే, పరిస్థితి తీవ్రతగా ఉంటే, ఆలస్యం చేయకుండా దగ్గర్లోని వైద్యులను సంప్రదించాలని సూచించారు. పంచాయతీలు తమ గ్రామాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, అధికారులు ఎండ తీవ్రత పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని కోరారు.

పెదనందిపాడు ప్రాంతంలో విద్యాభివృద్ధికి పిఈడి సొసైటీ కృషి : డాక్టర్ లావు రత్తయ్య

పెదనందిపాడు మే 2, (ప్రభాతవార్త): పెదనందిపాడు ప్రాంతంలో విద్యా రంగానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన పి.ఈ.డి సొసైటీ విద్యాసంస్థలు ఆరు దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ విశేష ఫలితాలను సాధిస్తున్నాయి. విద్యార్థులలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు మరింత పెంచారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో 550 పైగా మార్కులు సాధించిన విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను పాలకవర్గ అధ్యక్షులు విశ్రాంత విజిలెన్స్ ఎస్పి కాళహస్తి సత్యనారాయణ. పాలకవర్గ సెక్రటరీ కరెస్పాండెంట్ విజ్ఞాన సంస్థల అధినేత డాక్టర్. లావు రత్తయ్య చేతుల మీదుగా ఘనంగా

పెంపొందించడంతో పాటు, ఉత్తమ విద్యా ప్రమాణాలను అందించడం సంస్థ ప్రధాన లక్ష్యంగా కొనసాగుతోంది. ఈ విద్యాసంస్థలు ఆధ్వర్యంలో 2011లో స్థాపించబడిన నంది పాఠశాల విద్యార్థులు 10వ తరగతిలో నాటి నుండి నీటి వరకు 100 ఫలితాలు సాధిస్తూ విజయ డంకా మోగిస్తున్నారు. ఈ విద్యా సంస్థ విద్యా సేవలతో పాటు విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తూ, సమాజంలో మంచి గుర్తింపును సంపాదించింది. 202526 విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఫలితాలలో సంస్థ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. మొత్తం 600 మార్కులకు గాను 590 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థి, 582 మార్కులతో ద్వితీయ స్థానం, 578 మార్కులతో తృతీయ స్థానం సాధించడం సంస్థకు గర్వకారణంగా నిలిచింది. అదేవిధంగా అనేక మంది విద్యార్థులు 550 పైగా మార్కులు సాధించి సంస్థ ప్రతిష్ఠను సత్కరించారు. విద్యార్థుల కృషిని అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు నర్రా వీరయ్య, దాసరి సత్యనారాయణ , పి.ఎ.ఎస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. గుర్రం వీర రాఘవయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లూరి సత్యనారాయణ . నంది పాఠశాల ఉపాధ్యాయులు, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థుల విజయాలకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు మరియు యాజమాన్యాన్ని ఈ సందర్భంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించి సంస్థ ఖ్యాతిని మరింత పెంచేందుకు కృషి చేస్తామని యాజమాన్యం వెల్లడించింది.

డయాలసిస్ పేషెంట్‌కు ఫించన్ అందజేత

పొన్నూరు, మే 2,ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం అభివృద్ధి-సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని మునిసిపల్ కమిషనర్ పి.పోతురాజు అన్నారు. పట్టణంలోని 28వ వార్డులో కిడ్నీ సంబంధిత వ్యాధితో

బాధపడుతున్న అమరా నాగ గణేష్ కుమార్‌కు నూతనంగా మంజూరైన పించన్ రూ.10వేలను అందజేశారు. డయాలసిస్ బాధితులకు అండగా ఉండేందుకే ప్రభుత్వం పెద్ద మొత్తంలో పెన్షన్ అందజేస్తుందన్నారు. ఈ సందర్భంగా లబ్దిదారులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ షేక్ మహమ్మద్ గౌస్, ఆర్యవైశ్య నాయకుడు కోట హేమ సుందరగుప్తా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కూటమి ధ్యేయం

-టిడిపి నాయకుడు బొప్పన బాపనయ్య

పొన్నూరు, మే 2,ప్రభాతవార్త: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని టిడిపి నాయకుడు బొప్పన బాపనయ్య అన్నారు. మండల పరిధిలోని కసుకర్రు గ్రామంలో నూతనంగా మంజూరైన పించన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాపనయ్య మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు పించన్లను పెంచి అందజేస్తున్న ఘనత టిడిపిదేనన్నారు. అదేవిధంగా భర్త మరణిస్తే ఆ ఫించన్ భార్యకు అందజేస్తున్న ఘనత కూడా కూటమిదేనన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి, గ్రామ పెద్దలున్నారు.

మాజీ సీఎం,స్వర్గీయ నాదెండ్ల భాస్కరరావు సంస్మరణ సందర్భంగా అన్నదానం

తెనాలి మే2(ప్రభాతవార్త): ఇటీవల మరణించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,తెనాలి మాజీ శాసనసభ్యులు, స్వర్గీయ నాదెండ్ల భాస్కరరావు సంస్మరణ సందర్భంగా, తెనాలి వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ జెట్టి వెంకటేశ్వరరావు(గుణ)పెదరావురు గ్రామానికి చెందిన జాస్తి బ్రదర్స్ మరియు వాసవి మీల్స్ అండ్ క్యాటరింగ్ అధినేత బివి. గురునాథం పర్యవేక్షణలో, శ్రీ శివలింగేశ్వర

స్వామి భక్త బృంద సేవా సమితి అధ్యక్షులు కుర్రా శ్రీను సహకారంతో,పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద నిరాశ్రయులు,పేదలు, వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా దివంగత మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెనాలి వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ జెట్టి వెంకటేశ్వరరావు(గుణ) మాట్లాడుతూ,స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విలువైన సేవలు అందించారని,ప్రజాసేవలో సుదీర్ఘకాలం తన వంతు కర్తవ్యాన్ని బాధ్యతగా నిర్వర్తించిన మహా నాయకుడని,ప్రత్యేకంగా తెనాలి నియోజకవర్గ శాసనసభ్యులుగా,తెనాలి ప్రజల్లో చెరగని ముద్రవేశారని, నేటికీ ఈ ప్రాంతంలో ఆయన సేవలను ప్రజలు గుర్తు చేసుకుంటారన్నారు. ఈ సందర్భంగా ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ శివలింగేశ్వర స్వామి భక్త బృంద సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

పకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించిన అధికారులు

కొల్లూరు ,మే2(ప్రభాత వార్త): కొల్లూరు గ్రామంలో పకృతి వ్యవసాయంపై ఎంపీడీవో కార్యాలయంలో ఏపీ సీ ఎన్ ఎఫ్ మరియు అగ్రికల్చర్ శాఖ సంయుక్తంగా ప్రకృతి వ్యవసాయంపై ఏపీ సీ ఎన్ ఎఫ్ మరియు అగ్రికల్చర్ సిబ్బందికి శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించిన అగ్రికల్చర్ అధికారులు ఈ సందర్భంగా కొల్లూరు ఎంపీడీవో ఏ స్పందన మాట్లాడుతూ పకృతి వ్యవసాయం ద్వారా

ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుందని అధికముగా పురుగుమందులు మరియు రసాయని ఎరువులు వినియోగించడం వలన వాతావరణము మరియు నేల కాలుష్యం చెందుతుందని ఆమె తెలిపారు కొల్లూరు మండల వ్యవసాయ అధికారి వి బుష్ మాట్లాడుతూ పకృతి వ్యవసాయం వల్ల నేల ఆరోగ్య మెరుగుపడుతుందని నేల సారవంతం పెరుగుతుందని ఆయనకు వివరించారు పి ఎం డి ఎస్ కిడ్స్ ఉన్న 20 రకాల విత్తనాలను వినియోగించడం వల్ల ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని కాబట్టి రైతులు పకృతి వ్యవసాయాన్ని అవలంబిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చునని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం ఎఫ్. ఎం టి ప్రసాద్ డి ఎం ఎం టి బాలాజీ భీమరాజు కృష్ణ వి ఏ ఏ లు మరియు ఏ ఈ ఓ వంశీ మరియు సిబ్బంది పాల్గొన్నారు

గర్భిణీ స్త్రీలు ఆరోగ్య సూత్రాలను పాటించాలి

- మండల వైద్యాధికారి నేహ

కొల్లిపర మే 2 ప్రభాతవార్త: గర్భిణీ స్త్రీలు ఆరోగ్య సూత్రాలను తప్పనిసరిగా పాటించాలని మండల వైద్యాధికారి నేహ అన్నారు. శనివారం మండల పరిధిలోని దావులూరులో వైద్యాధికారులు సంచార చికిత్స కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నేహ మాట్లాడుతూ గర్భిణీలు పోషక విలువలు గలిగిన ఆహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే డీలర్ల లైసెన్స్ రద్దు

వట్టిచెరుకూరు, మే2, ప్రభాతవార్త: ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి విక్రయాలు జరిపితే దుకాణా ధారుల లైసెన్సులు రద్దు చేస్తామని గుంటూరు వ్యవసాయ శాఖ ఏడిఏ ఎన్.మోహన్రావు పేర్కొన్నారు. మండలంలో సహాయ వ్యవసాయ సంచాలకులు మరియు మండల వ్యవసాయాధికారి షేక్.సుగుణ బేగం ప్రత్తిపాడులోని మోహన్ ట్రేడర్స్ ను శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏడిఏ

మోహన్రావు మాట్లాడుతూ..రైతులకు ఎరువులు, విత్తనాలు విక్రయించే విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను ఉల్లంఘిస్తే డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువుల డీలర్లం దరూ తమ దుకాణం వద్ద నిత్యం స్టాక్ వివరాలు, ధరల పట్టికను రైతులకు తెలిసేలా బోర్డు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి విక్రయం తప్పనిసరిగా ఈపాస్ మిషన్ ద్వారా ఆధార్ ప్రామాణికరణతోనే జరగాలని వివరించారు. రైతులకు ఒరిజినల్ బిల్లులు అందజేసి వారి సంతకం లేదా వేలిముద్ర తీసుకోవాలని సూచించారు. ఖరీఫ్ సీజన్లో యూరియా, డిఏపి ఎరువుల పంపిణీలో ఎటువంటి కొరత లేదని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలియజేశారు. రైతుల పట్టాదారు పాస్ పుస్తకం మరియు ఆధార్ నెంబర్ పరిశీలించి, నకలు కాపీని సేకరించిన తరువాతే సాగు విస్తీర్ణం, పంట, విడతల వారీగా ఎరువులను పంపిణీ చేయాలని తెలిపారు. మండల వ్యవసాయాధికారి షేక్.సుగుణ బేగం మాట్లాడుతూ లైసెన్స్ లో పేర్కొన్న అధికారిక గోదాముల్లో మాత్రమే స్టాక్ నిల్వ చేయాలని చెప్పారు. తనిఖీ సమయంలో భౌతిక నిల్వ, ఈ పాస్ స్టాక్ మరియు రిజిస్టర్ నిల్వలు సమానంగా ఉండాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించే అలాంటి డీలర్లపై ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ 1955 మరియు ఫెర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ 1985 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమిస్తే లైసెన్స్ ల సస్పెన్షన్ లేదా రద్దుతో పాటు స్టాక్ ను సీజ్ చేస్తామని ఉద్ఘాటించారు.

అశోక పాఠశాల విద్యార్థులను అభినందించిన సీఐ శ్రీనివాసరావు

పెదనందిపాడు మే 2 (ప్రభాతవార్త) అశోక పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు ఫలితాల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి విజయ డంకా మోగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ముఖ్యఅతిథిగా పత్తిపాడు సిఐ శ్రీనివాసరావు. పారిశ్రామికవేత్త జిల్లా టిడిపి నాయకులు చెన్నుపాటి శివ నాగేశ్వరరావు హాజరై ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను. పాఠశాల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న ఎండి పోపూరి లక్ష్మీనారాయణ నాగేశ్వరమ్మ దంపతులను ఘనంగా సత్కరించారు. అత్యధిక మార్కులు సాధించిన తోట ప్రణీత. అడ పాల హర్షిత లను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆధితులు మాట్లాడుతూ విద్యార్థులకు చదివే ఉన్నత మార్గం చూపిస్తుందని వారు మంచి భవిష్యత్తును ఎన్నుకొని క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

MN 11 Final:MN 11 Final 01/01/2001 11:41 Page 1

ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్థిక సంక్షోభాన్ని అధిగమిస్తూ పేదలకు ఆర్థిక భద్రత కల్పిస్తున్నారు : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, మే 2, ప్రభాతవార్త: పేదల సేవలో పేరిట ప్రత్యేక కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ప్రతినెలా 1వ తేదీన పేదల ఇళ్లకు వెళ్లిమరీ సామాజిక పింఛన్లు పంపిణీ చేస్తున్నామని, ఈ విధంగా గొప్పగా అమలవుతున్న ప్రజాకర్షక పథకం ఏపీలో తప్ప దేశంలో మరెక్కడా లేదని పేట ఎమ్మెల్యే టీడీపీ జోనల్ కోఆర్డినేటర్

ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పేదల సేవలో భాగంగా శుక్రవారం ఆయన పట్టణంలోని 13వ వార్డు (మద్దినగర్), 14వ వార్డు (రహమత్ నగర్) లతో పాటు చిలకలూరిపేట మండలం పసుమర్రు, నాదెండ్ల మండలం గణపవరం, యడ్లపాడు మండల కేంద్రంలో లబ్ధిదారులకు స్వయంగా సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా ప్రదేశాల్లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆర్థిక సంక్షోభాన్ని అధిగమిస్తూ పేదలకు ఆర్థిక భద్రత కల్పిస్తున్నారు. రాష్ట్రం ఎంత ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నప్పటికీ పేదల జీవితాలకు ఆర్థిక భద్రత కల్పించాలన్న ఏకైక లక్ష్యంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి నెలా రూ.3,500 కోట్లకు పైగా సాయాన్ని సామాజిక పింఛన్ల రూపంలో అందిస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. జగన్ ఆర్థిక విధ్వంసం వల్లే ఇప్పటికీ అర్హులైన వారికి ప్రభుత్వం పింఛన్లు అందించలేకపోయిందని, జూన్ నెల నుంచి కొత్త పింఛన్ల మంజూరుకు సిద్ధమైందని ఆయన తెలియచేశారు. జనగణనలో ప్రజలు విధిగా భాగస్వాములు కావాలని, ప్రతి ఒక్కరూ తమ కుటుంబ, వ్యక్తిగత వివరాలు అందిస్తేనే వారికి ప్రభుత్వ పథకాలు సక్రమంగా , సకాలంలో అందుతాయని ప్రత్తిపాటి తెలిపారు. గత పాలకులు ప్రజలతో ఓట్లు వేయించుకొని, వారిని అభివృద్ధి, సంక్షేమానికి దూరం చేశారని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ అవినీతి మంత్రిని నమ్మిఓట్లేసినందుకు తామెంత నష్టపోయామో ప్రజలకు ఇప్పటికి అర్థమైందన్నారు. పట్టణ శివారు ప్రాంతాల ప్రజలు గత ప్రభుత్వ అనాలోచిత, దోపిడీ విధానాలతో తామెంత నష్టపోయింది స్వయంగా తమతో చెప్పుకొని బాధపడుతున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. వైసీపీ ఎన్ని కుట్రలు పన్నినా.. చంద్రబాబు, పవన్ కల్యాణ్ లు ప్రజా సంక్షేమంలో వెనకడుగు వేయరని, అనుకున్న విధంగా అభివృద్ధిలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెడతారని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తెళ్ల సుబ్బారావు, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ నాయకులు మద్దినేని సుబ్బారావు , కందిమల్ల రఘురామారావు, మద్దిబోయిన శివ, మురకొండ మల్లిబాబు, ముల్లా కరీముల్లా, కొత్త కోటేశ్వరరావు, గంగా శ్రీనివాసరావు, బేరింగ్ మోలాలి, జాకోబు రాజు, కొడవలి శ్రీను, జాలాది సుబ్బారావు, చౌదరి, సుదర్శన్, పెంట్యాల శేషయ్య, కెల్లంపల్లి అచ్చయ్య, పోపూరి రాఘవయ్య, పోపూరి వెంకయ్య, కాకుమాను చంటి, నాగేశ్వరరావు , సీతారామయ్య, పోతురాజు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, ఎంపీడీవోలు, వార్డు ప్రెసిడెంట్ లు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దేశ ఆర్థికాభివృద్ధిలో కార్మికులు,కర్షకులే ప్రధాన పాత్రధారులు : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, మే 2, ప్రభాతవార్త: దేశ పురోగతికి శ్రమజీవుల కష్టమే ఇందనమని, ఆర్థికాభివృద్ధి, సామాజిక ప్రగతిలో కార్మికులు, కర్షకులే ప్రధాన పాత్రధారులని, వారు స్వేదం చిందించడం మానేస్తే వ్యవస్థలే కుప్పకూలుతాయని శాసనసభ్యులు, టీడీపీ జోనల్ కో ఆర్డినేటర్ ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ప్రపంచ కార్మిక దినోత్సవం (మేడే)

సందర్భంగా శుక్రవారం ఆయన టీడీపీ అనుబంధ విభాగమైన టీ.ఎన్.టీ.యూ.సీ ఆధ్వర్యంలో చిలకలూరిపేట కళామందిర్ కూడలిలో నిర్వహించిన మేడే వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీ.ఎన్.టీ.యూ.సీ జెండాను ఆవిష్కరించిన అనంతరం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు. కార్మికుల సంతోషం. సంక్షేమం కోసం చంద్రబాబు 4 ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టారు కర్షకులు, కార్మికులు పనిచేయడం మానేస్తే దేశ ప్రగతే కుంటుపడుతుందని, ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమవుతుందని ప్రత్తిపాటి చెప్పారు. చంద్రబాబు అమలుచేసిన ఉచిత ఇసుక విధానానికి స్వస్తిచెప్పిన జగన్ దోపిడీ నిర్వాకంతో భవన నిర్మాణ కార్మికులు బలవన్మరణాలక పాల్పడాల్సిన దుస్థితి దాపురించిందన్నారు. గత ప్రభుత్వం కార్మికుల నోట్లో మట్టికొట్టి, వారి సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాకే కార్మికుల భవిష్యత్ కు నిజమైన భద్రత, వారి జీవితాల్లో వెలుగులు నిండాయన్నారు. కార్మికుల సంక్షేమం, ఆర్థిక భద్రతే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు 4 ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. కార్మికుల మరణానంతరం వారి మట్టిఖర్చులకు రూ.20వేల ఆర్థిక సాయం అందించడంతో పాటు, కార్మికుల వివాహ సమయంలో రూ.20వేలు, ప్రసూతి ఖర్చులకు రూ.20వేలు, అందించే పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. మరణానంతరం కార్మికుల కుటుంబాలకు అక్కరకొచ్చే బీమా సొమ్ము, ప్రభుత్వాల సాయం సకాలంలో అందించే విధానానికి శ్రీకారం చుట్టారన్నారు. అదేవిధంగా కార్మికుల నైపుణ్య శిక్షణ కోసం ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. కార్మికుల శ్రేయస్సే తన ప్రధాన లక్ష్యంగా చంద్రబాబు వారికి అన్నివిధాల అండగా నిలుస్తూ, కార్మిక పక్షపాతిగా నిలిచారని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా,పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, టీడీపీ నాయకులు బేరింగ్ మోలాలి, ముల్లా కరీముల్లా, అరెకట్ల కోటేశ్వరరావు, టీ.ఎన్.టీ.యూ.సీ నాయకులు బొన్నం శ్రీనివాసరావు, చెల్లి బాబు, పల్లవు వీరయ్య, వీరాంజనేయులు, కుంచాల నాగేశ్వరరావు, కుంట కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛ ఫౌండేషన్ తో ఈశ్వర్ కళాశాల పరస్పర ఒప్పందం

నరసరావుపేట టౌన్, మే 2 ప్రభాతవార్త : స్థానిక కేసానుపల్లి లోని ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఎమర్జింగ్ టెక్నాలజీ అయిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్సెస్ మొదలైన వాటి పై విద్యార్థులకు శిక్షణ కొరకు (స్వేచ్ఛ ఫౌండేషన్) వారిచే పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. వివరాలను కళాశాల కార్యదర్శి కరీం,డైరెక్టర్ షరీఫ్ లు తెలియజేశారు. ఈ సందర్భంగా స్వేచ్ఛ ఫౌండేషన్ ప్రతినిధి కోగంటి శ్రీపతి రాయ్ మాట్లాడుతూ ఈ పరస్పర ఒప్పందం వలన బి.టెక్ చదివే ప్రతి విద్యార్థికి ఎమర్జింగ్ టెక్నాలజీ పై పూర్తి స్థాయి నైపుణ్యం కలిగే విధముగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో అన్ని కంపెనీలు ఈ టెక్నాలజీ పై మంచి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయని విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్ షేక్ కరీం

మోహిద్దీన్ మాట్లాడుతూ ఈ ఒప్పందం వల్ల విద్యార్థులకి అడ్వాన్స్ కోర్సులలో శిక్షణతో పాటు ఉద్యోగాలు కూడా కల్పించడం జరుగుతుందని తెలిపారు. పల్నాడు జిల్లాలోనే మొట్ట మొదటిగా ఇటువంటి ఒప్పందం కుదుర్చుకునే అవకాశం తమ కళాశాల కి కలగడం ఎంతో ఆనందంగా ఉందని కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్ తెలియజేశారు. ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి నాగమల్లేశ్వరరావు, స్వేచ్ఛ ఫౌండేషన్ ప్రతినిధి కోగంటి శ్రీపతి రాయ్, సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్ షేక్ కరీం మోహిద్దీన్, మేనేజింగ్ డైరెక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్. నజీమా, ప్లేస్ మెంట్ ఆఫీసర్ షేక్. ముజీర్ పాల్గొన్నారు.

సత్తెనపల్లిలో ఘనంగా డాక్టర్'కోడెల'జయంతి వేడుక

సత్తెనపల్లి, మే 2, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు, సత్తెనపల్లిఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆదేశానుసారం డాక్టర్ కోడెల శివప్రసాదరావు 78వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే కార్యాలయం వద్ద గల ప్రజా వేదికలో డాక్టర్ కోడెల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అదేవిధంగా

తాలూకా సెంటర్‌లో డాక్టర్ కోడెల శివ ప్రసాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు దరువూరి నాగేశ్వరావు , తెలుగు దేశం రాష్ట్ర మాజీ కార్యదర్శి చౌటా శ్రీనివాసరావు, సత్తెనపల్లి పట్టణ అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి,, తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా కార్యదర్శి సయ్యద్ మాబు , పల్నాడు జిల్లా

అధికార ప్రతినిధి పూజల వెంకట కోటయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి నూర్ భాషా జానీ బాబు . నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు తోట అంబికా పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి జొరిగె శ్రీనివాస్. సత్తెనపల్లి పట్టణ క్లస్టర్ నెంబర్ 2 చుక్కపల్లి శ్రీనివాసరావు 4వ వార్డు అధ్యక్షుడు జానకిరామయ్య, 11వ వార్డు అధ్యక్షుడు చుక్కపల్లి కొండలరావు ,12వ వార్డు అధ్యక్షుడు చొప్పవరపు శ్రీనివాసరావు , 14వ వార్డు అధ్యక్షుడు రమేష్ , 31వ వార్డు అధ్యక్షుడు షేక్ నాగులు మీరా, 26వ వార్డు అధ్యక్షుడు అడుసు మల్లి వీరేంద్ర, ఏరియా ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ మారెళ్ళ స్వామి ,తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్దింటి వెంకటేశ్వర్లు, సర్వేపల్లి వెంకట్రావు బత్తుల వెంకటరామయ్య, తెలుగు మహిళా నాయకురాలు పగడాల విజయ , తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి... ప్రజలకు గొప్ప ఆరోగ్య రక్షణ నిధి

చిలకలూరిపేట, మే 2, ప్రభాతవార్త: ఆపదలో ఉన్న పేద, మధ్య తరగతి కుటుంబాలవారు ఎదుర్కొనే అనారోగ్య సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి తగిన సాయం అందిస్తోందని శాసనసభ్యులు, టీడీపీ జోనల్ కోఆర్డినేటర్ ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. గురువారం సాయంత్రం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్‌ఎఫ్ నగదు చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని 23 మంది లబ్ధిదారులకు రూ.14.70 లక్షల విలువైన చెక్కుల్ని స్వయంగా అందచేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడిన ప్రత్తిపాటి, ప్రభుత్వ పథకాలు, ఇతర సంక్షేమ కార్యక్రమాలు వారికి అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపత్కాలంలో ప్రజలకు అండగా నిలిచే, వారి ఆరోగ్యాన్ని రక్షించే గొప్ప నిధి అని, వారికి ఎంతగానో

ఉపయోగపడే గొప్ప సాయమని ప్రత్తిపాటి చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద రోగులకు ఉచితంగా భోజన ప్యాకెట్లను పంపిణీ

సత్తెనపల్లి, మే 2, ప్రభాతవార్త: సత్తెనపల్లి పట్టణంలోని శనివారం మధ్యాహ్నం భరతమాత అన్నప్రసాద వితరణ పథకం 793 వ రోజు కీర్తిశేషులు బుడగాల మాణిక్యరావు 15వ ఆబ్దికం సందర్భంగా ఆయన అన్నయ్య కుమారుడు పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ ఉపాధ్యక్షులు బుడగాల

సుబ్బారావు ఆర్థిక సహాయంతో సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాలలో నిరుపేద రోగులకు ఉచితంగా భోజనం ప్యాకెట్లను పిజియో థెరపి డాక్టర్ జీవన జ్యోతి గారి చేతులమీదుగా పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా దివ్వెల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనాటి దాతలకు మరియు వారి కుటుంబ సభ్యులకు కార్యక్రమంలో సేవలు అందించిన కుంచనపల్లి శ్రీనివాసరావు కు హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు.

ఆత్మీయ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, మే 2, ప్రభాతవార్త: గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఏర్పాటుచేసిన పల్నాడు జిల్లా శాసనసభ్యుల ఆత్మీయ విందులో పేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు , పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ జానీ సైదా , మరియు పల్నాడు జిల్లా ఏడుగురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. పల్నాడు జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు మరింత కృషి చేసేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.

టెన్త్‌లో వికాస్ స్కూల్, విఐఐటి క్యాంపస్ టౌన్ ఫస్ట్, సెకండ్ ర్యాంకులు సాధించిన విద్యార్థులు

చిలకలూరిపేట, మే 2, ప్రభాతవార్త: టెన్త్ ఫలితాల్లో స్థానిక వికాస్ విద్యా సంస్థల విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనబర్చారు. ఈసందర్భంగా డైరెక్టర్ దండా పవన్ కుమార్ మాట్లాడుతూ గత 3 సంవత్సరాలుగా టౌన్ 1,2,3 స్థానాలు సాధిస్తూ ప్రతి నలుగురు విద్యార్థులలో ముగ్గురుకి 500 పైన మార్కులు సాధించి సక్సెస్‌కి కేరాఫ్ అడ్రస్ గా నిలిచిందని తెలిపారు. రాష్ట్ర స్థాయి ఫలితాలలోనే కాకుండా ఐఐటి ఫౌండేషన్ లో కూడా బెస్ట్ ప్రోగ్రామ్ ఇస్తూ కోఆపరేటివ్ ఎగ్జామ్స్ లో కూడా

కొన్ని కోట్ల ఫీజ్ కన్సెషన్ విఐఐటి ది స్కూల్ (సుబ్బయ్య తోట) వికాస్ స్కూల్ (పెదనందిపాడు రోడ్ క్యాంపస్లు) విద్యార్థులు సాధిస్తున్నారని తెలిపారు.ఇంతటి విజయానికి కారణమైన విద్యార్థులకు ఉపాధ్యాయులకు మరియు తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేసారు.

పాఠశాల చరిత్రలో అగ్రగామిగా నిలిచిన విప్పర్ల షాలిని

నాదెండ్ల, మే 2, ప్రభాతవార్త: నాదెండ్ల గ్రామానికి చెందిన విప్పర్ల షాలిని పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 574 మార్కులు సాధించి పాఠశాలలో ప్రథమ స్థానం, మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విభాగంలో మూడో స్థానం సాధించి తన ప్రతిభను చాటుకుంది. షాలిని తల్లిదండ్రులు దినసరి కూలీలు. అయినప్పటికీ షాలిని పట్టుదలతో చదివి అత్యధిక మార్కులు సాధించింది. అంతేకాకుండా, పాఠశాల

ఆవిర్భావం నుండి ఇప్పటి వరకు అత్యధిక మార్కులు సాధించిన ఘనత కూడా షాలినికి దక్కింది. విద్యార్థిని విప్పర్ల షాలినిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. నిర్మల, ఇతర అధ్యాపక సిబ్బంది ఏ సందర్భంగా అభినందించారు. కాగా, గ్రామ పెద్దలు, నాదెండ్ల సొసైటీ అధ్యక్షులు నల్లమోతు హరిబాబు షాలిని ని అభినందించారు. గతంలో పాఠశాలలో జరిగిన ఓ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న హరిబాబు పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థికి 10 వేల రూపాయల పారితోషకాన్ని వ్యక్తిగతంగా అందిస్తానని ప్రకటించారు. దీంతో 10 వేల రూపాయల పారితోషకం షాలినికి దక్కనుంది.

ప్రాంగణ ఎంపికలలో పివిపి సిద్దార్థ విద్యార్థులు ప్రతిభ

పెనమలూరు మే02,ప్రభాతవార్త :

ప్రాంగణ ఎంపికలలో కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరచారని పలు బహుళజాతి కంపెనీలలో ఉత్తమ ప్యాకేజీలతో ఉద్యోగాలు సాధించడం గర్వకారణమని ప్రసాద్ వి.పొట్లూరి సిద్దార్థ

ఇంజనీరింగు కళాశాల ప్రిన్సిపల్ కొండపల్లి శివాజీబాబు తెలిపారు.ఈ సందర్భంగా శనివారం కళాశాలలో ప్రాంగణ ఎంపికలలో విజేతలైన విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 87కంపెనీలలో 1054 ఉద్యోగాలు సాధించగా అమెజాన్‌లో 48లక్షలు,22లక్షలు వేతనంతో విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు.సెక్రటరీ పాలడుగు లక్ష్మణరావు,కన్వీనర్ వెల్లంకి నాగభూషణం,ప్రాంగణ ఎంపికల విభాగాధిపతి రమేష్‌బాబులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉద్యోగ భారత్ చేయూత

విజయవాడ, మే 2, ప్రభాతవార్త : ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు, ఉపాధి లేని నిరుద్యోగులకు అండగా నిలిచేందుకు ఉద్యోగ భారత్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ మిషన్ కృషి చేస్తోందని ఆంధ్రప్రదేశ్ చైర్మన్ చాగింటి పాటీ జాన్ వెస్లీ తెలిపారు. శనివారం విజయవాడ ప్రెస్ క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గనిర్దేశంలో నిరుద్యోగ యువతకు ఈ మిషన్ ద్వారా

నైపుణ్య శిక్షణ, ఆర్థిక చేయూతనిస్తామన్నారు. ఈ ప్రాజెక్టును ప్రతి గ్రామం, నియోజకవర్గం, జిల్లా స్థాయికి తీసుకెళ్లడమే తమ లక్ష్యమని ముఖ్యంగా ఆహార శుద్ధి, చాక్లెట్లు, బిస్కెట్ల తయారీ వంటి చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే వారికి శిక్షణతో పాటు లోన్లు అందజేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర చైర్మన్‌గా అద్దంకి రంజిత్ తోరి బాధ్యతలు స్వీకరించారని ఏపిలో కూడా ప్రతి జిల్లాకు ఒక చైర్మన్‌ను కోర్ కమిటీని నియమిస్తామన్నారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రాసెసింగ్ కౌన్సిల్ నేషనల్ జనరల్ సెక్రటరీ ఎం. తారస్రవంతి, రాష్ట్రీయ ఉద్యోగ భారత్ నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సునీల్ కుమార్ మద్వా, తెలంగాణ చైర్మన్ అద్దంకి రంజిత్ ఓఫిర్ తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్‌తో పాటు దాని కున్న క్లిప్‌ను కూడ పెట్టుకోవాలి : ట్రాఫిక్ ఇనస్పెక్టర్

విజయవాడ కార్పొరేషన్,మే2, ప్రభాతవార్త వాహనదారులకు స్లిక్ యువర్ హెల్మెట్ ఫర్ సేఫ్ జర్నీ అనే నినాదంతో హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించారు ఎన్టీఆర్ పోలీసులు. రోడ్డు ప్రమాదాల బారిన పడిన వారిని సత్వరమే

స్పందించి అస్పత్రిలో చేర్పించిన వారికి పిఎం రాహత్ క్రింద రూ.25వేల బహుమతి ప్రదానం ఇస్తారని ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. సిపి రాజశేఖరబాబు ఆదేశాల మేరకు ట్రాఫిక్ డిసిపి షేక్ షిరీన్ బేగం సూచనల మేరకు ఒన్ ట్రాఫిక్ ఎసిపి రామచంద్రరావు,పశ్చిమ ఏసిపి దుర్గారావుల పర్యవేక్షణలో ఒకటవ ట్రాఫిక్ సిఐ ఉమామహేశ్వరరావు,ఒన్‌టౌన్ సిఐ గుణరాంలు వారి వారి సిబ్బందితో కలిసి ఒన్‌టౌన్ పోలీసు స్టేషన్ పరిధి లోని కాళేశ్వరరావు మార్కెట్ సమీపంలో వాహనదారులను తనిఖీ చేసి హెల్మెట్,దానికి ఉండే క్లిప్ యొక్క ఆవశ్యకతలను తెలుపుతూ అవగాహన కల్పించారు. అదే విధంగా రోడ్డు ప్రమాదాల బారిన పడిన వారిని సత్వరమే స్పందించి ఆస్పత్రిలో చేర్పించిన వారికి పిఎం రాహత్ క్రింద రూ.25వేల బహుమతిని అందిస్తామని, గాయపడిన భాధితులకు లక్షా 50 వేల వరకు ఉచితంగా చికిత్స లేదా వారం రోజుల పాటు ఏ ఆస్పత్రిలో నైనా డబ్బులు లేకుండా చికిత్స పొందవచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెల్మెట్ పెట్టుకుని దానికి సంబంధించిన క్లిప్ పెట్టుకోకపోతే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు హెల్మెట్ కిందకు జారి పడిపోతుందని, దాని వలన హెల్మెట్ పెట్టుకున్న గాని ప్రమాదాల బారిన పడుతున్నారని ద్విచక్ర వాహనదారులకు కౌన్సిలింగ్‌ను నిర్వహించారు. హెల్మెట్ పెట్టుకుని వాహనాలు నడుపుతున్నప్పుడు,హెల్మెట్ క్లిప్ ధరించి పూర్తిగా పెట్టుకోవాలని తద్వారా ప్రమాదాల బారిన పడకుండా ఉంటామని, దీని ద్వారా మన కుటుంబాలకు ఎటువంటి శోకం కల్గించకుండా గమ్యస్థానాలకు చేరుతామని తెలిపారు. హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపి వారిపై మోటారు వాహనాల చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. ప్రజల భద్రతే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ప్రతి రెండు చక్రాల వాహనదారులు తన భద్రతతో పాటు తన కుటుంబ సభ్యుల కోసం కూడా హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని విజ్ఞప్తి చేశారు.

కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు జారీ

వత్సవాయి, మే 2, ప్రభాతవార్త : వత్సవాయి గ్రామంలో ఉన్న బొగ్గవరపు వెంకటేశ్వర్లు విజ్ఞాన కేంద్రం నందు గత మూడు నెలలుగా కుట్టు శిక్షణలో పాల్గొని శిక్షణ పొందిన మహిళలకు శనివారం సర్టిఫికెట్లను మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్.రాంబాబు అందజేశారు. ఈ విజ్ఞాన కేంద్రం



నందు ఫిబ్రవరి 2న మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ముందుగా మహిళలకు కృష్ణాజిల్లా పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం మాజీ డైరెక్టర్ కళ్యాణ కోటేశ్వరావు మహిళలకు శిక్షణలో భాగంగా 6 కుట్టుమిషన్లను అందజేశారు. అనంతరం చేతన ఫౌండేషన్ వారు మరో ఐదు కుట్టుమిషన్లు అందించారు. ఈ శిక్షణలో పాల్గొన్న మహిళలకు గ్రామానికి చెందిన ఒక్కంతుల బేబీ, చిట్టూరి కిరణ్మయిలు శిక్షణ అందించారు. కుట్టు శిక్షణలో పాల్గొని మూడు నెలల పాటు శిక్షణ పొందిన మహిళలు సర్టిఫికెట్లు తీసుకున్న అనంతరం ఈ కేంద్రం ద్వారా తమకు ఉచితంగా కుట్టు శిక్షణ ఇచ్చినందుకు తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన కేంద్ర అధ్యక్షులు చిరుమామిళ్ల హనుమంతరావు, ట్రస్ట్ కమిటీ సభ్యులు బొగ్గవరపు రాజ, బి.రాము, నిర్వహణ కమిటీ సభ్యులు చిట్టూరి జనార్దన్‌రావు, నరమనేని సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

అత్యధిక మార్కుల సాధించిన విఐఐటి క్యాంపస్ విద్యార్థులను అభినందించిన ప్రత్తిపాటి

చిలకలూరిపేట, మే 2, ప్రభాతవార్త: 10వ తరగతి పరీక్షలకు ప్రకటించిన ఫలితాలలో 595 అత్యధిక మార్కులు సాధించి టౌన్ 1స్ట సాధించి టాపర్ గా నిలిచిన వికాస్ స్కూల్ విఐఐటి క్యాంపస్ విద్యార్థులు సుహానా అసిఫాను మరియు వరుసగా 593, 590 మార్కులతో టౌన్ 2,4 ర్యాంకులు సాధించిన రేణు నాగ సాయి, నిత్య చైతన్య, యుక్త షాలిని ని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అభినందించారు. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ అధ్యాపకులు పిల్లలకు మంచి విద్యాబుద్ధులను నేర్పిస్తూ, విద్యార్థులను ఉన్నత స్థాయి కి ఎదిగేలా, ప్రయోజకులుగా తీర్చిదిద్దడంలో ఎంతో కృషి చేస్తున్నారని, ప్రతి ఒక్కరు కష్టపడి చదివితే మంచి విజయాలు సాధిస్తారు అనేదానికి ఇదొక నిదర్శనం అని అన్నారు, మంచి మార్కులతో టాపర్లు గా నిలిచిన విద్యార్థులు,స్కూల్ యాజమాన్యాన్ని ప్రత్తిపాటి అభినందించారు.

హైదరాబాద్ ఆరేస్తుందా?

నేడు ఉప్పల్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో మ్యాచ్

హైదరాబాద్, మే 2(వార్త క్రీడా ప్రతినిధి): ఉప్పల్ ఇచ్చిన విజయాల బూస్టింగ్‌తో జోరు మీదికొచ్చిన సన్‌రైజర్స్ హైదరాబాద్...జైపూర్, వాంఖడేలోనూ విజయాలు అందుకుంది. వరుస అయిదు విజయాలతో ఊపు మీదున్న ఆరేంజ్ టీమ్... సొంతగడ్డపై మరో మ్యాచ్‌కు సిద్ధమైంది. ఫామ్‌తో సతమతమవుతున్న కోల్‌కతాతో మధ్యాహ్నం మూడున్నర గంటలకు మ్యాచ్ ఆడనుంది. ఈ సీజన్‌ను నెమ్మదిగా ప్రారంభించిన సన్‌రైజర్స్.. తమ తొలి 4 మ్యాచ్‌లలో మూడింటిలో ఓడింది. అయితే బౌలింగ్ విభాగంలో సమూల మార్పులు చేసి గాడిలో పడ్డారు. పాట్ కమిన్స్ సారథ్యంలోని ఈ జట్టు వరుసగా ఐదు మ్యాచ్‌ల విజయ పరంపరలో ఉంది. కోల్‌కతాపై నెగ్గి పతకాల పట్టికలో అగ్రస్థానానికి చేరుకోవడంపై ఫోకస్ పెట్టింది.

సన్‌రైజర్స్ బ్యాటింగ్ భీకరంగా ఉంది.టాప్‌ఆర్డర్ పరుగుల వరద పారిస్తోంది. ముంబై ఇండియన్స్ నిర్దేశించిన 244 రన్స్ టార్గెట్‌ను కూడా ఉఫ్ మనేసింది. అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్ ఫ్లయింగ్ స్టార్ట్ అందిస్తున్నారు. ఇక ఇషాన్ కిషన్ గత మ్యాచ్‌లో గోల్డెన్ డక్‌తో నిరాశపరిచినా ఓవరాల్‌గా చక్కగా ఆడుతున్నాడు. హెన్రిచ్ క్లాసెన్ మ్యాచ్ ఫినిషింగ్‌లతో అదరగొడుతున్నాడు. నితీష్, సలీల్ అరోరా వరకు బ్యాటింగ్ ఆర్డర్ పటిష్టంగా ఉంది. కమిన్స్ నేతృత్వంలోని బౌలింగ్ డిపార్ట్‌మెంట్ కూడా ప్రత్యర్థి జట్లను చక్కగా కట్టడి చేస్తోంది. యంగ్ పేస్ గన్స్ ప్రఫుల్, షాకిబ్, మలింగ వికెట్ల వేటలో ఉన్నారు.

మరో వైపు వరుస పరాజయాలకు ఫుల్‌స్టాప్ పెడుతూ కోల్‌కతా నైట్ రైడర్... గత రెండు మ్యాచ్‌ల్లో పుంజుకుంది. మూడుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ఈ జట్టు, తమ తొలి ఆరు మ్యాచ్‌లలో ఐదింటిలో ఓడిపోయినప్పటికీ, ఆ తర్వాత వరుసగా రెండు విజయాలు నమోదు చేసింది. లక్నో సూపర్ జెయింట్స్‌ను సూపర్ ఓవర్‌లో ఓడించారు. అయితే బ్యాటింగ్ వైఫల్యం వెంటాడుతోంది. రింకూ సింగ్ తప్పిస్తే మిగతా బ్యాట్స్‌మెన్ అంతా తమ స్థాయికి తగ్గ ఆటతీరు కనబడరచడం లేదు. మతీషా పతిరన తుది జట్టులోకి రానుండటం పెద్ద ఊరటగా నిలవనుంది.

హెడ్ టు హెడ్ : సన్‌రైజర్స్‌పై కోల్‌కతాదే ఆధిక్యం. ఇరు జట్లు 31 మ్యాచ్‌ల్లో తలపడగా... సన్‌రైజర్స్ 11 మ్యాచ్‌ల్లో, కోల్‌కతా నైట్ రైడర్స్ 19 మ్యాచ్‌ల్లో గెలుపొందాయి. ఒక మ్యాచ్‌లో ఫలితం రాలేదు. ఈ సీజన్‌లో ఇరుజట్లు తలపడినపుడు సన్‌రైజర్స్ గెలుపొందింది. ఉప్పల్‌లో వరుసగా మూడు మ్యాచ్‌లు నెగ్గిన సన్‌రైజర్స్‌కే హోమ్ అడ్వాంటేజ్ ఉంటుంది.

పిచ్ రిపోర్ట్: ఉప్పల్ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుంది. లైన్ అండ్ లెంగ్త్‌కు కట్టుబడి బౌలింగ్ చేయగలిగితే బౌలర్లకు అడ్వాంటేజ్ ఉంటుంది. ఈసీజన్‌లో నాలుగు మ్యాచ్‌లు జరగ్గా సగటు మొదటి ఇన్నింగ్స్ స్కోరు 202. మూడు మ్యాచ్‌ల్లో మొదట బ్యాటింగ్ చేసిన జట్టు గెలుపొందింది.

సన్‌రైజర్స్ హైదరాబాద్(అంచనా): అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, ఇషాన్ కిషన్, హెన్రిచ్ క్లాసెన్, సలీల్ అరోరా, అనికేత్ వర్మ, నితీష్ కుమార్ రెడ్డి, పాట్ కమిన్స్ (కెప్టెన్), హర్ష్ దూబే, ప్రఫుల్ హింగే, ఎషాన్ మలింగ. **ఇంపాక్ట్ ప్లేయర్:** సాకిబ్ హుస్సేన్

కోల్‌కతా నైట్ రైడర్స్(అంచనా): అజింక్య రహానే (కెప్టెన్), సునీల్ నరైన్, రఘువంశీ, కెమెరూన్ గ్రీన్, రోవ్‌మన్ పావెల్, రింకూ సింగ్, అనుకుల్ రాయ్, రమణదీప్ సింగ్, వైభవ్ అరోరా, కార్తీక్ త్యాగి, వరుణ్ చక్రవర్తి; **ఇంపాక్ట్ ప్లేయర్:** పతిరన

ముంబై ఇండియన్స్ ప్లే ఆఫ్ ఆశలు గల్లంతు

చెన్నై ఖాతాలో నాలుగో విక్టరీ

మూడు వికెట్లు తీసి ముంబైను కుప్పకూల్చిన కంబోజ్‌ను అభినందిస్తున్న సహచరులు

చెన్నై: టాప్ ఫేవరేట్‌గా బరిలోకి దిగిన ముంబై ఇండియన్స్ ఈ ఐపీఎల్ సీజన్‌లో తేలిపోతోంది. తాజాగా మరో ఓటమి ఖాతాలో వేసుకుంది. దీంతో ప్లే ఆఫ్ అవకాశాలు దాదాపు గల్లంతయ్యాయి. మరోవైపు సొంతగడ్డపై చెన్నై సూపర్ కింగ్స్...ముంబై ఇండియన్స్‌పై 8 వికెట్ల తేడాతో గెలుపొందింది. 160 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని మరో 11 బంతులు మిగిలి ఉండగానే రెండు వికెట్లు కోల్పోయి అందుకుంది. సంజూ శాంమ్సన్(11)ను ఆరంభంలోనే బుమ్రా బోల్తాకొట్టించాడు. క్రీజ్‌లోకి వచ్చిన ఉర్విల్ పటేల్(12 బంతుల్లో 24) అండగా ముంబై బౌలర్లపై రుతురాజ్ ధాటిగా ఆడాడు. రెండో వికెట్‌కు 49 రన్స్ జోడించాడు. ఉర్విల్ ఔటైన తర్వాత వచ్చిన కార్తీక్ శర్మ(40 బంతుల్లో 54 నాటౌట్) కలిసి విజయాన్ని అందించాడు. ఈ క్రమంలో అర్ధసెంచరీ సాధించిన రుతురాజ్ గైక్వాడ్ 48 బంతుల్లో అయిదు ఫోర్లు, రెండు సిక్స్‌లతో 67 పరుగులతో కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు.

అంతకుముదు టాస్ నెగ్గి మొదట బ్యాటింగ్‌కు చేసిన ముంబై ఇండియన్స్‌ను కంబోజ్ ఆరంభంలోనే దెబ్బతీశాడు. విల్ జాక్స్(10)ను పెవలియన్‌కు చేర్చాడు. ర్యాన్ రికల్టన్(37), సూర్యకుమార్(21) అండగా నమన్ ధిర్(37 బంతుల్లో 57) ఆదుకునే ప్రయత్నం చేశారు. అయితే మిడిల్ ఓవర్లలో ముంబై వేగంగా వికెట్లు కోల్పోయింది. 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 159 పరుగులే చేయగలిగింది. చెన్నై బౌలర్లలో కంబోజ్ మూడు, నూర్ ఆహ్మద్ రెండు వికెట్లు పడగొట్టారు.

టీ20 ప్రపంచకప్‌కు భారత్ మహిళా జట్టు ఎంపిక

విమెన్ ఇన్ బ్లూలో శ్రీచరణి, అరుంధతికి చోటు

ముంబై: ఇంగ్లాండ్ వేదికగా జరగనున్న ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్‌కు భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. అమితా శర్మ నేతృత్వంలోని సెలెక్షన్ కమిటీ.. శనివారం బీసీసీఐ కార్యదర్శి దేవ్‌జిత్ సైకియా, మహిళల జట్టు ప్రధాన కోచ్ అమోల్ మజుందార్, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌లతో సుదీర్ఘ చర్చ అనంతరం 15 మంది జట్టును ప్రకటించారు. హర్మన్‌ప్రీత్ కౌర్ రికార్డు స్థాయిలో ఐదోసారి కెప్టెన్‌గా జట్టును నడిపించనుంది. తెలుగు క్రికెటర్లు శ్రీచరణి, అరుంధతిలకు జట్టులో చోటు దక్కింది. గాయంతో దూరమైన అమన్‌జ్యోత్ కౌర్ స్థానంలో భారతి ఫుల్మాలిని ఎంపిక చేసినట్లు సెలెక్షన్ కమిటీ ప్రకటిం చింది. బ్యాటర్ హర్లీన్ డియోల్, స్పిన్నర్ స్నేహ్ రాణాలకు జట్టులో చోటు దక్కలేదు.

జూన్ 12 నుంచి ఇంగ్లండ్ వేదికగా టీ20 ప్రపంచకప్ జరగనుంది. గ్రూప్‌ఏలో భారత్‌తో పాటు పాకిస్తాన్, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, నెదర్లాండ్స్, దక్షిణాఫ్రికా ఉన్నాయి. డిఫెండిగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగనున్న టీమిండియా...తొలి మ్యాచ్‌ను జూన్ 14న పాకిస్తాన్‌తో ఆడనుంది.ఆ తర్వాత 17న నెదర్లాండ్స్, 21న సౌతాఫ్రికా, 25న బంగ్లాదేశ్, 28న ఆస్ట్రేలియాతో ఆడనుంది. ఇక గతేడాది స్వదేశంలో జరిగిన టీ20 ప్రపంచకప్ ఫైనల్లో దక్షిణాఫ్రికాను ఓడించి తొలి సారి కప్ అందుకుంది.

భారత జట్టు: హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన, షఫాలీ వర్మ, జెమిమా రోడ్రిగ్స్, భారతీ ఫుల్మాలి, దీప్తి శర్మ, రిచా ఘోష్, శ్రీచరణి, యాస్తికా భాటియా, నందనీ శర్మ, అరుంధతీ రెడ్డి, రేణుకా సింగ్, క్రాంతి గౌడ్, శ్రేయాంక పాటిల్, రాధా యాదవ్.

మాడ్రిడ్ ఓపెన్ ఫైనల్లో సిన్నర్, జ్వెరెవ్

మాడ్రిడ్: టాప్ సీడ్లు జానిక్ సిన్నర్, అలెగ్జాండర్ జ్వెరెవ్... మాడ్రిడ్ ఓపెన్ పురుషుల సింగిల్స్ ఫైనల్ చేరారు. తొలి సెమీస్‌లో ప్రపంచ నంబర్ వన్ జానిక్ సిన్నర్ 6-2, 6-4తో వరుస సెట్లలో అలవోకగా ఆర్థర్ ఫిల్స్‌ను ఓడించాడు. కార్లోస్ అల్కరాజ్‌ను వెనక్కి నెట్టి ఇండియన్ వెల్స్, మయామి, మాంటె కార్లో టైటిల్స్ గెలిచి జైత్రయాత్ర కొనసాగిస్తున్న సిన్నర్‌కు ఫిల్స్ నుంచి ఎలాంటి ప్రతిఘటన ఎదురుకాలేదు. తొలి సెట్‌ను 6-2తో అలవోకగా నెగ్గిన సిన్నర్‌కు.. పిల్స్ రెండో సెట్‌లో కాస్త పోటీ ఇచ్చాడు. అయితే సిన్నర్ ఏస్‌లతో విరుచుకుపడుతూ పిల్స్ సర్వీస్‌ను బ్రేక్ చేసి సెట్‌ను మ్యాచ్‌ను ముగించాడు. ఇది సిన్నర్‌కు వరుసగా 22వ గెలుపు. వరుసగా రికార్డు స్థాయిలో ఐదో మాస్టర్స్ 1000 టైటిల్ గెలవడంపై దృష్టి పెట్టాడు. ఇక రెండో సీడ్ అలెగ్జాండర్ జ్వెరెవ్... 6-2, 7-6తో బ్లాక్స్‌ను ఓడించి ఫైనల్ పోరుకు సిద్ధమయ్యాడు. బ్లాక్స్‌పై మొదటి సెట్‌ను జ్వెరెవ్ సునాయాసంగా గెలుచుకున్నాడు, కానీ రెండో సెట్‌లో బెల్జియన్ ఆటగాడి సర్వ్‌ను బ్రేక్ చేయడానికి చాలా కష్టపడ్డాడు. ఇరువురు పోటాపోటీగా సర్వీసులు నిలబెట్టుకోవడంతో రెండో సెట్ టైబ్రేకర్‌కు సాగింది.

గాయంతో ఫ్రాన్స్‌తో పోరుకు లక్ష్యసేన్ ఔట్

డెన్మార్క్: ఫ్రాన్స్‌తో జరిగే థామస్ కప్ సెమీ ఫైనల్‌కు ముందే భారత్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. స్టార్ ఆటగాడు లక్ష్యసేన్ గాయంతో జట్టుకు దూరమయ్యాడు. చైనీస్ తైపీతో జరిగిన క్వార్టర్ ఫైనల్ పోరులో రెండుమ్యాచ్ పాయింట్లు కాచుకుని మరీ ప్రపంచ నెంబర్ సిక్స్ చౌ టియెన్ చెన్‌పై నెగ్గిన లక్ష్యసేన్... సుదీర్ఘ మ్యాచ్ ఆడాడు. ఆ మ్యాచ్‌లో స్మాష్ కోసం డైవ్ చేస్తున్నపుడు మోచేతికి గాయమైంది. అది తగ్గకపోవడంతో ఫ్రాన్స్‌తో జరిగే సెమీస్ పోరుకు అందుబాటులో ఉండడం లేదని జట్టు కోచ్ వెల్లడించాడు.పాదాలకు బొబ్బలతోకూడా లక్ష్యసేన్ ఇబ్బంది పడుతున్నాడని విమల్ కుమార్ తెలిపారు.లక్ష్యసేన్ అందుబాటులో లేకపోవడంతో.. యువ ఆటగాడు ఆయుష్ శెట్టి ఆరంభ సింగిల్స్‌లో ప్రపంచ నంబర్ 4 క్రిస్టో పోపోవ్‌తో, కిదాంబి శ్రీకాంత్.. రెండో సింగిల్స్‌లో ప్రపంచ నంబర్ 10 అలెక్స్ లానియర్‌తో తలపడతారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14